సంపుటము – I
నెం· 5

18 జనవరి, 1995,
బుధవారము,
(శక సం· 1916,
పుష్యం – 28)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | పేజీ·నెం· |
|---|---|---|
| 1· | సంతాప ప్రతిపాదనలు: | 191 |
| | 1· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోమటి భాస్కరరావుగారి మృతిపట్ల సంతాపము· | |
| | 2· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మద్దు తులసీదాస్‌గారి మృతిపట్ల సంతాపము· | 191 |
| | 3· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అల్లూరి నరసింగరావుగారి మృతిపట్ల సంతాపము· | 192 |
| | 4· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ భూపతిరాజు విజయకుమార రాజుగారి మృతిపట్ల సంతాపము· | 192 |
| | 5· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గండి మల్లిఖార్జునరావుగారి మృతిపట్ల సంతాపము· | 193 |

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది·
1995·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## — ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. సైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానరద్‌సింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి బి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకవ్ |
| | | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | | శ్రీ [illegible] మొయినుద్దీన్ |
| | | [illegible] |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(మొదటి సమావేశము : ఐదవ రోజు)

బుధవారము, 18 జనవరి, 1995.

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

<u>సంతాప ప్రతిపాదనలు</u>

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోమటి భాస్కరరావుగారి మృతిపట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కోమటి భాస్కరరావుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేస్తున్నారు"

శ్రీ కోమటి భాస్కరరావుగారు 1989 సంవత్సరములో మైలవరం శాసన సభ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. వీరు వెల్వడంలో గ్రామ సర్పంచ్‌గాను, 3 సంవత్సరములు మైలవరం పంచాయత్ సమితి అధ్యక్షునిగాను పనిచేశారు మరియు మార్క్‌ఫెడ్ సంస్థకు అధ్యక్షునిగా ఉన్నారు. వీరు గత కొంతకాలంగా మూత్రపిండాలు వ్యాధితో బాధపడుతున్నారు. వీరు డిసెంబరు 26, 1994వతేదీ అర్ధరాత్రి గం. 12.30ని. లకు మద్రాసులోని వెల్లింగ్టన్ ఆసుపత్రిలో మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మజ్జి తులసీదాస్‌గారి మృతిపట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ మజ్జి తులసీదాస్‌గారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకర్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియఛేస్తున్నారు."

శ్రీ మజ్జి తులసీదాస్‌గారు 1972-78 వరకు సోంపేట నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా మరియు 1980-84 వరకు శాసన మండలి సభ్యునిగాను ఉన్నారు.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

వీరు 1942లో క్విట్ ఇండియా ఉద్యమములో పాల్గొన్నారు. వీరు సోంపేట ప్రాంతంలో గ్రామాభ్యుదయ సంఘాలు స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగిడి 1959లో మామిడిపల్లి సర్పంచిగా ఎన్నికైనారు. వీరు శ్రీ టి. అంజయ్యగారి మంత్రివర్గంలో చిన్న తరహా నీటి పారుదల శాఖను, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖను నిర్వహించారు. వీరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, ఎ.ఐ.సి.సి., క్రమశిక్షణా కమిటీ సభ్యునిగా పనిచేసి 1992, మార్చిలో కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైనారు. 1994, ఏప్రిల్‌లో జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో వీరు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనారు.

వీరికి గుండెపోటు రావడంతో నిమ్స్‌లో సెప్టెంబరు 20, 1994 వతేదీ తెల్లవారుఝామున మరణించారు. వీరి వయస్సు 66 సంవత్సరములు.

### 3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీఅల్లూరి నరసింగరావుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— "ఆంధ్రప్రదేశ్ మాజీశాసనసభ్యులు శ్రీ అల్లూరి నరసింగరావుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ అల్లూరి నరసింగరావుగారు 1967 నుండి 1978 వరకు మదనపల్లి నియోజకవర్గ శాసన సభ్యునిగా ఉన్నారు. వీరు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. వీరు ప్రముఖ కాంగ్రెస్ పార్టీవాది. వీరు మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి సన్నిహితులు.

వీరు నవంబర్ 22, 1994వ తేదీన తీవ్రంగా గుండెపోటు రావడంతో స్థానిక చంద్రమోహన్ ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు 77 సంవత్సరములు.

### 4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ భూపతిరాజు విజయకుమార రాజుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ భూపతిరాజు విజయకుమార రాజుగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

శ్రీ భూపతిరాజు విజయకుమారరాజుగారు 1967లో భీమవరం నియోజకవర్గపు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1963లో భీమవరం భూమి తనఖాబ్యాంకు డైరెక్టరుగా పనిచేశారు. వీరు వేండ్ర గ్రామ సర్పంచిగా ఎన్నికై తన రాజకీయ జీవితమును ప్రారంభించారు. వీరు 1984, 89, 1991లలో వరుసగా మూడు దఫాలుగా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనారు.

శ్రీ ఎస్.వి.కె.ప్రసాద్‌గారి మృతిపట్ల సంతాపము.

వీరు నవంబరు 20, 1994వ తేదీన ఆకస్మికంగా తీవ్రమైన గుండెపోటుతో భీమవరంలో మరణించారు. వీరి వయస్సు 58 సంవత్సరములు.

5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గండి మల్లికార్జునరావుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ గండి మల్లికార్జునరావు గారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేస్తున్నారు."

శ్రీ గండి మల్లికార్జునరావుగారు 1962లో చిల్లంచెర్ల నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైనారు. వీరు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. వీరు 1978 జనవరి నుండి 2 సంవత్సరముల పాటు ఎం.పి.గా ఉంటూ, రైల్వే బోర్డులో సభ్యునిగా పనిచేశారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో డి.ఆర్.ఎమ్. ఆసుపత్రిలో గుండెపోటుతో సెప్టెంబర్ 12, 1994వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరములు.

6. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.వి.కె.ప్రసాద్‌గారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎస్.వి.కె. ప్రసాద్‌గారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు"

శ్రీ ఎస్.వి.కె.ప్రసాద్‌గారు 1957 సంవత్సరములో వరంగల్ జిల్లా చెన్నూరు నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికైనారు. వీరు 1937 సంవత్సరములో విద్యార్థిగా ఉంటూ మద్రాసు విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారు. 1937-40 సంవత్సరముల మధ్య విద్యార్థులను స్వాతంత్ర్య సమరానికి సమీకరించడంలో మద్రాసులో ఉంటూ కృషిచేశారు. 1937-42 వరకు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలను నిర్వహించారు. 1943-47 సంవత్సరములలో ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిష్టు కమిటీ ప్రతినిధిగా,హైదరాబాదు స్టేట్ కమిటీ కార్యదర్శిగా, తెలంగాణా విప్లవ పోరాట ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర వహించారు. నైజాం వ్యతిరేక ఉద్యమం 1947లో ఉన్నత స్థాయినందుకొన్నపుడు ఆంధ్ర సరిహద్దు గ్రామాలలో గెరిల్లా దళాలకు శిక్షణ ఇచ్చారు. పోలీస్‌చర్య అనంతరం 1948 సంవత్సరములో జనగాం తాలూకాలో మిలటరీ వేటలో పట్టుబడి అరెస్టు కాబడ్డారు. 1953 నుండి తెలంగాణా వివిధ ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో పాల్గొన్నారు.

వీరు గత కొద్ది మాసాలుగా పక్షవాతం, రక్తపోటు వ్యాధులతో బాధపడుతూ జూలై 16, 1994వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరములు.

7. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాల రావుగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు 1952లో జరిగిన ఎన్నికలలో గుడివాడ శాసన సభ నియోజకవర్గం నుండి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. వీరు స్వాతంత్ర్య సమర యోధులు. వీరు కమ్యూనిష్టు పార్టీ అధికార పత్రిక విశాలాంధ్ర సంపాదకులుగా వ్యవహరించారు. కమ్యూనిష్టు పార్టీ నిషేధానికి గురైన కాలంలో కడలూరు జైలులో కొంతకాలం పాటు నిర్బంధంలో ఉన్నారు. వీరు 1970లో కమ్యూనిష్టు పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. 1972లో ఆంధ్ర జనతా పత్రికకు సంపాదకులుగా పనిచేశారు. వీరు చనిపోయేనాటికి స్వాతంత్ర్య సమరయోధుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు.

వీరు గత కొద్దికాలంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని స్వగృహంలో సెప్టెంబర్ 24, 1994వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

(గౌరవ సభ్యులు నిలబడి రెండు నిముషముల పాటు మౌనం పాటించారు)

ప్రకటన:
శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నేత నియామకం.

**Mr. Speaker:-** I am to announce to the House that I have received a letter from Sri Kamaluddin Ahmed, President, Andhra Pradesh Congress Committee stating that the Congress Legislature Party at its meeting held on 17th January, 1995 has elected Sri Kotla Vijaya Bhaskara Reddy as its leader.

సభాకార్యక్రమము

**Sri Ch. Vidyasagar Rao (Metpalli):-** Sir, My privilege motion has been rejected.

Mr. Speaker:- Already you must have received communication stating that it has been rejected.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా! మీరు రిజక్టు చేసిన తరువాతనే సర్ ;··

Mr. Speaker:- Once it is rejected, there is no question of going back again.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా! ఇది కాకపోతే మీరు రిజక్టు చేయండి· My submission Sir. Rule 151 provides that "Provided that where the Speaker has refused his consent". You have already refused your consent. "Under Rule 148 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of question of privilege and state that he refuses consent or holds that the notice of question of privilege is not in order". "Provided 8·40
further that the Speaker may, if he is satisfied about the ఉ·
urgency of the matter, allow a question of privilege to be raised at any time during the course of a sitting after the disposal of questions." మీరు రిజెక్టు చేశారు· వాస్తవమే· రిజెక్టు చేసిన తరువాత ఎందుకు రిజెక్టు చేశారో కారణాలు చదవాలని ఈ ప్రొవిజన్స్‌లో వుంది·I am not want to cause any inconvenience, I do not want to take much time of the Hon'ble Speaker. It is the preregative of the Governor to allocate portfolios with the consent of the Hon'ble Chief Minister. But it appeared...

Mr. Speaker:- I have examined every thing. That is why, I have rejected the motion. Reasons are not to be given. Earlier also reasons were never given.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అన్ని పరిశీలన చేసినా కూడా Sir, Proviso provides me an opportunity. There are many precedents.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావు గారూ మీకు తెలుసు· ప్రివిలేజి మోషన్ రిజెక్టు చేసిన తరువాత కూడా కారణాలు ఎప్పుడూ చెప్పలేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీరు ఎన్నో సందర్భాలలో – నేను డిప్యూటీ స్పీకర్ గారు వున్నప్పుడు కూడా అడిగితే స్పీకరుగారు పర్మిషన్ ఇవ్వారని అన్నారు· కారణాలు ఏమి

వున్నాయో చదవండి సార్. Sir, I request you to kindly permit me to mention or atleast my privilege notice must be read out. Had the Chief Minister given the clarification, probably this would not have arisen. చీఫ్ సెక్రటరీ దగ్గర నుండి గ్రామ అసిస్టెంట్ వరకు మొత్తం అడ్మినిస్ట్రేషన్ పెరల్సైజ్ అయ్యే అవకాశముంది. How can the portfolios be allocated together?

Mr. Speaker:- I have examined the privilege notice in detail and I have rejected the motion. So, once it has been rejected you are not supposed to raise it again.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ రూలింగును నేను ధిక్కరించడం లేదు సార్. కారణాలు అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మన హౌస్‌లో రీజన్స్ అడిగేది ఎప్పుడూ లేదు. Since, it has been rejected there is no question of raising it again.

Sri Ch. Vidyasagar Rao:- After rejection only this arises.

Mr. Speaker:- I need not give any reasons. I have given my direction please obey the same. మన హౌస్‌లో ప్రివిలేజి మోషన్ రిజెక్టు చేసిన తరువాత రీజన్స్ ఇచ్చేది ఎప్పుడూ లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- రీజన్స్ చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్:- రీజన్స్ చెప్పే సాంప్రదాయము ఈ హౌస్‌లో లేదు. I have rejected your Privilege Notice and that comminication has reached you.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రూలు 148 క్రింద మీరు రిజెక్టు చేశారు. I am having an opportunity as per the Rule 151.

Mr. Speaker:- I am not allowing this one also. Please take your seat.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- 151 ప్రొవిజన్ క్రింద నేను మరల మెన్షన్ చేసే అవకాశముంది. నేనిచ్చిన నోటీసు చదవండి. మీరు 148 క్రింద రిజెక్టు చేశారు. అయితే

151 క్రింద ఎందుకు రిజెక్ట్ చేశారనే కారణాలు అడిగే అవకాశం నాకుంది. కాబట్టి రీజన్స్ చెప్పండి సార్.

**Mr. Speaker:-** Rule 148 is the primary one and under that it has been rejected. Then, where is the question of subsidiary one?

**Sri Ch. Vidyasagar Rao:-** Rule 151 is to facilitate the Members to raise the question again. If Hon'ble Speaker assures that there is no privilege, I do not have any objection.

**Mr. Speaker:-** Let me go to the next busines.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** నేనిచ్చిన ప్రివిలేజ్ మోషన్ చదివి రిజెక్ట్ చేయండి సార్. ఎందుకు రిజెక్ట్ చేసింది అడగడానికి నాకు వాక్ స్వాతంత్ర్యముంది. సి.ఎం. గారిని ఇబ్బంది పెట్టేది ఏమీ లేదు. వారికి నేను వ్యతిరేకం కాదు. It is in the interest of the effective functioning of the Government I am suggesting. Let him clarify that the portfolios were not allocated with due deliberation and with unconstitutional authority అది వాస్తవము. సరిపోతుంది.

**Mr. Speaker:-** Already my ruling is there yesterday. That issue should not come up again. I have rejected your Notice. So there is no question of going back and there is no question of raising the same one. Please allow me to go to the next subject.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** Though, I am not convinced... మీరు అంటున్నారు కాబట్టి గౌరవపూర్వకంగా నేను కూర్చుంటున్నాను. మీ మీద గౌరవముతో కూర్చుంటున్నాను. హృదయపూర్వకంగా నేను కన్విన్స్ కాలేదు. మీరు అంటున్నారు కాబట్టి కూర్చుంటున్నాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

**Mr. Speaker:-** All Papers and Reports are deemed to have been laid on the Table of the House.

1. Award passed by the Industrial Tribunal

"A copy in each of G.O.Ms.No. 196, I&CAD (Estt.2) Dept., dt. 13-7-1994 read with G.O.Ms.No. 270, I&CAD (Estt.2) Dept., dt. 21-9-1994, G.O.Ms.No. 176, I&CAD (PW-Estt.2) Dept., Dt. 22-6-1994 and G.O.Rt.No.1065, W.D.C.W&L (Lab-I) Dept., dt. 13-5-1994 and the Award in I.D.No.11/93, dt. 31-3-1994 passed by the Industrial Tribunal, Hyderabad-II, Hyderabad, as required under sub-section (2) of Section 17-A of the Industrial Disputes Act, 1947".

2. Annual Reports of Municipal Corporation of Hyderabad

"A copy in each of the Annual Reports on the Administration of Municipal Corporation of Hyderabad for the years 1986-87, 1987-88, 1989-90 and 1990-91, as required under Section 181 of Hyderabad Municiapl Corporations Act, 1955."

## సమితుం నివేదికలు

1. Committee on Public Accounts

" A copy in each of the following 25th and 26th Reports of the Committee on Public Accounts which were presented to the then Speaker, under Direction No. 1 issued by the Speaker dated 2nd February, 1972.

(i) Report of the Comptroller and Auditor General of India (Civil) Appropriation Accounts and Finance Accounts for the year 1987-88 pertaining to Education Department (25th Report).

(ii) Report of the Comptroller and Auditor General of India (Civil) Appropriation Accounts and Finance Accounts for the year 1989-90 pertaining to Industries and Commerce Department (26th Report)."

2. Committee on Estimates

"A copy of the 16th Report of the Committee on Estimates (1993-94) on Commercial Taxes Department which was presented to the then Speaker under Direction No. 1 issued by the Speaker dated 2nd February, 1972."

3. House Committee

"A Copy of the Report of the House Committee on Merit Promotion Scheme in Andhra Pradesh Agricultural University which was presented to the then Speaker under Direction No. 1 issued by the Speaker dated 2nd February, 1972."

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- ఇదివరకు తమరికి కూడా తెలుసు. 1985-86 1986-87 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రిపోర్టు ఇప్పుడు పెడుతున్నారు. ఇట్లా పెట్టకూడదని లోగడ స్పీకరుగారు రూలింగ్ ఇచ్చారు. ఇప్పుడు అదే పద్ధతిలో వచ్చింది. పది ఏండ్ల తరువాత రిపోర్టు...

Mr. Speaker:- You are correct and I will once again request the Government to see that as early as possible reports have to be placed on the Floor of the House.

Sri P. Ashok Gajapathi Raju (Minister for Legislative Affairs) (Vizianagaram):- Speaker Sir, We make a note of it and we Will try to be up-to-date in future.

## సభా కార్యక్రమము:
## శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి పోలీసు సెక్యూరిటీ గురించి

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు):- మా నియోజకవర్గములో కొంత మంది రాజకీయ శక్తులవల్ల మాకు ప్రాణభయముందని 15 రోజుల క్రిందట ముఖ్య మంత్రి గారికి పుత్తరం వ్రాయడం, మీకు కూడా ఉత్తరం ఇవ్వడం జరిగింది. ఇంతవరకు మాకు పోలీసు సెక్యూరిటీ ఇవ్వలేదు. ప్రొద్దుటూరు నుండి హైదరాబాదు రావాలంటే, అక్కడ నుండి అసెంబ్లీకి రావాలంటే ప్రాణభయం, పరిస్థితులుదారుణంగావున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందో మాకు తెలియడం లేదు. ఇంతవరకు తమరు ఎలాటి నిర్ణయం తీసుకోలేదు. వెంటనే పోలీసు సెక్యూరిటీని ప్రొవైడ్ వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరిచ్చిన లెటరును ప్రభుత్వానికి పంపిస్తాను, కూర్చోండి.

Sri N.T. Rama Rao (Hon'ble Chief Minister) (Hindupur):- Sir, with your permission I want to answer it. The Honourable Members if they fear for their lives... ఒక పోలీసు గార్డ్‌ను అవసరమని కోరినప్పుడు ఒకరిని ఉంచడానికి నాకు ఏమి అభ్యంతరం లేదు. అయితే కొందరు పోలీసు కానిస్టేబుల్స్ దాటీదులుగా వ్యవహరించడం నేను సహించను. అది అవసరము అయినప్పుడు తప్పకుండా ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ముఖ్య మంత్రిగారు చెప్పారు. ప్రతి ఎం.ఎల్.ఏ.కు ఒక గన్‌మాన్‌ని ఇవ్వడానికి ప్రభుత్వము ఒప్పుకున్నదని అనౌన్స్ చేశారు. కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:- ఒక గన్‌మాన్‌ను లాభము లేదు. ఒకరిని ఇచ్చినట్లయితే, అతను తుపాకి ప్రక్కన పెట్టి కాలకృత్యాలకు వెళ్ళితే ఆ సమయంలో మేము ఇబ్బందిపడవలసి వస్తుంది. పరిస్థితులు దారుణంగా వున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఇద్దరు గన్‌మెన్‌లను ఇవ్వాలి. గతములో తెలుగు దేశం ప్రభుత్వము ఇద్దరు గన్‌మెన్‌లను ఇచ్చింది. 1983 నుండి ఇచ్చారు కనుక ఇద్దరు గన్‌మెన్‌లను ఈరోజు వచ్చే ఏర్పాటు చేయాలి సార్.

శ్రీ ఎన్.టి. రామారావు:- మెంబర్సు ప్రజా ప్రతినిధులు. ప్రజలప్పై విశ్వాసముతో బ్రతకాలి గానీ ప్రతి నిమిషములో చస్తామని అనుకోకూడదు. సభ్యులు రక్షణ కావాలని అన్నప్పుడు ప్రభుత్వము ఆలోచించి ఒక గన్‌మాన్‌ని అవసరమని భావించినప్పుడు ఇస్తుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:- ఒకరిని ఇస్తే లాభము లేదు. ఇద్దరు గన్‌మెన్‌లను ఇవ్వండి. గతములో ఇదే అసెంబ్లీలో శివారెడ్డి గారికి ఇద్దరు గన్‌మెన్‌లను ఇవ్వలేదని మీరు గొడవ చేశారు. అప్పటి నుండి వారు అసెంబ్లీకి రాకపోవడం జరిగింది. మీకు నా వ్యక్తిగత పరిస్థితులను తెలియజేశాను. అక్కడ పరిస్థితులు ధారుణంగా వున్నాయి. ఒకరిని ఇస్తామంటే మేము ఒప్పుకోము. వెంటనే ఈ రోజు సాయంత్రములోగా లోగా ఇద్దరు గన్‌మెన్‌లను ఇచ్చేట్లు ప్రభుత్వాన్ని ఆదేశించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ శాసన సభలో పది సంవత్సరాలుగా చూస్తున్నాము. ఒక శాసన సభ్యుడు సభలో, తన ప్రాణానికి రక్షణ కావలెనని కోరుతున్న విషయం ఇది చాలా సీరియస్ ఇష్యూ...

(ఇంటరప్షన్స్)

ఈ శాసన సభలో శాసన సభ్యులు గన్‌మాన్‌లు కావలెనని కోరిన సందర్భాలున్నాయి. ఇది సీరియస్‌గా ఆలోచన చేసి, సభ్యుడు కోరినట్లుగా ఇద్దరు గన్‌మెన్‌లను వారికి ఇవ్వవలసిన అవసరముంది.

(ఇంటరప్షన్స్)

కానీ ఒక విషయం ముఖ్యంగా చెప్పదలచుకున్నాను. ఇది రాష్ట్రవ్యాప్తంగా వుంది. కొంత మందికి అవసరముంటుంది. అవసరం లేనివారు కూడా గన్‌మెన్‌లను పొంది, వారిచే వెట్టిచాకిరి చేయిస్తున్న సందర్భాలు ఎన్నో వున్నాయి. ముఖ్యమంత్రిగారు దీన్ని రెవ్యూ చేసి అవసరమున్న వారికే ఇవ్వండి. కాని వారిచే ఈ విధంగా పని చేయిస్తే, దానివల్ల పోలీసు వ్యవస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదముందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— ప్రతి పౌరునికి గన్‌మాన్‌ని ఇచ్చి వారిని రక్షించడానికి ప్రభుత్వము వాళ్ళతొత్తు కాదు. ప్రజల విశ్వాసముతో బ్రతకాలి. కానీ వారిని రక్షించడం మా ధ్యేయం కాదు. కాబట్టి ప్రయివేటు ఇండివిడ్యువల్స్ ఎవరయినా కోరినాసరే వారికి గన్‌మాన్‌ని ఇవ్వడం గానీ, వారికి గన్‌ని ఇవ్వడం గానీ ప్రభుత్వము పూర్తిగా తీసివేయడానికి ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా, ప్రత్యేకంగా శాసన సభ్యులు గనుక వారికి ఇవ్వాలని అంటే, వారికి అవసరమని భావించినప్పుడు ఒక గన్‌మాన్‌ని ఇస్తామని మనవి చేస్తున్నాను. వారి దగ్గర ఎప్పుడూ వుండటానికి అవసరమున్నపుడు ఒక మనిషిని ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. కోదండరెడ్డి (ముషీరాబాద్):— అధ్యక్షా...

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:— ఇద్దరు గన్‌మేన్‌లను ప్రొవైడ్ చేయాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— నేను చెపుతాను వినండి.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:— మాకు ప్రాణాపాయం ఉంది, ఇద్దరు గన్‌మేన్‌లను ప్రొవైడ్ చేయమనండి...

మిస్టర్ స్పీకర్:— నేను చెప్పేది వినండి. ఇప్పుడు ప్రభుత్వం వారు ఎమ్.ఎల్.ఏస్‌కి ఒక్కొక్క గన్‌మేన్‌ని ఇస్తామని చెప్పారు. మీకు ఎవరికైనా ఇబ్బంది ఉంటే నాకు మీరు

లెటర్స్ పెట్టండి. మిగతా, అడిషనల్ బందోబస్తు అంటే I will look into the matter.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగిన దానికి రియాక్టు అయ్యారు. ఒక గన్‌మేన్‌ని ఇస్తామని అన్నారు. మీకు ఫర్‌దర్‌గా కావాలనేట్లయితే లెటర్ పెట్టండి. I will look into the matter.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- కొన్ని జిల్లాలలో ప్రత్యేకమైన పరిస్థితి ఉంది కాబట్టి మీరు దయచేసి దీని గురించి ఒక కమిటీ అయినా వేసి పరిశీలన చేసి అయా జిల్లాలలో ఉన్న సందర్భాన్ని బట్టి ఉచితానుచితాలు ఆలోచన చేసి తప్పకుండా సభ్యులు కోరినట్లుగా ఒకటికి బదులు ఇద్దరు గన్‌మెన్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గతములో మనకు అనుభవం తెలుసు. అందువల్ల మీరు దీనిని ఆ విధంగా కాకుండా మీరు పరిశీలన చేసి తప్పకుండా అవసరం ఉన్న చోట్ల ఇద్దరు గన్‌మేన్‌లను పెట్టాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:- As far as my knowledge goes, there is an official Committee.

(Interruption by Sri N. Varadarajulu Reddu.)

Mr. Speaker:- Hear me first. As far as my knowledge goes, there is an Official Committee to discuss about these things and to decide also. ఇప్పుడు మీరు చెప్పిన దానికి గవర్నమెంటు రియాక్టయి ఒక గన్‌మేన్‌ని ఇస్తామని అన్నారు. ఒకవేళ మీ సర్కమస్టెన్స్‌ని బట్టి ఇవ్వండి. I will look into the matter. I will forward it to the Government for necessary action.

(ఇంటరప్షన్స్)

ఒకర్ని ఇమ్మీడియెట్‌గా ప్రొవైడ్ చేస్తారు. ఏమైనా ఉంటే లెటర్ ఇవ్వండి. I will look into it.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:- ఇమ్మీడియెట్‌గా మీరు ప్రొవైడ్ చేయాలి ఇద్దరిని.

Mr. Speaker:- Please sit down. Now, Bills to be introduced.

ప్రభుత్వ బిల్లులు

GOVERNMENT BILLS

A.P. ELECTRICITY DUTY (SECOND AMENDMENT) BILL, 1995.

Sri M. Narasimhulu (Deputising the Chief Minister):- I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Second Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Second Amendment) Bill, 1995."

The Motion was adopted and the Bill was introduced.

A.P. PRIVATE EDUCATIONAL INSTITUTIONS MAINTENANCE GRANT (REGULATION) BILL, 1995.

Sri Ch. Ramachandra Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Bill, 1995."

The motion was adopted and the Bill was introduced.

## ANDHRA PRADESH GRAM PANCHAYATS (TRANSITIONAL ARRANGEMENTS) BILL, 1995

Sri K. Ramachandra Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Bill, 1995."

The motion was adopted and the Bill was introduced.

## ANDHRA PRADESH SUGARCANE (REGULATION OF SUPPLY AND PURCHASE) (AMENDMENT) BILL, 1995.

Sri N. Prasanna Kumar Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995."

The motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము
శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి పోలీసు సెక్యూరిటీ గురించి

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- గతములో శివారెడ్డిగారికి సెక్యూరిటీ ఇవ్వడములో కాలయాపన చేశారని అన్నారు. ఇప్పుడు దాటవేస్తే ఎట్లాగ సార్? మేము అడుగుతూ ఉంటే వేరే సబ్జక్టుకి పోవడం...

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. Now, discussion on Motion of Thanks to Govenor's Address.

(At this juncture, Sri N. Varadarajula Reddy and Sri Y.S. Vivekananda Reddy came upto the seat of the Congress-I Floor Leader)

Mr. Speaker:- Please go to your seats first. Please take your seats first. Please sit down. I am allowing Sri Kodanda Reddy garu.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా...

(Interruptions)

Mr. Speaker:- I am allowing Kodandareddy Garu.

శ్రీ గాదె వెంకటరెడ్డి:— వారు అడుగుతున్నారు. సమాధానం చెప్పి మీరు గవర్నమెంటుకి డైరక్షన్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- One of you may speak.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:— పరిస్థితి అట్లా ఉంది. ఒక గన్‌మాన్ ఉంటే అతను కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఏదయినా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉండేటప్పుడు అసలు తుపాకికి ఎవరు కావలి ఉంటారు, తుపాకి ఎక్కడ పెట్టి కాలకృత్యాలు తీర్చుకోవాలి? స్నానానికి, మరుగుదొడ్డికి పోయినప్పుడు ఆ తుపాకికి ఎవరు కావలి ఉంటారు? ఏదైనా సందర్భములో తుపాకి పోయే పరిస్థితులు ఉంటాయి. అతను పోయిన సందర్భాలలో మాకు సెక్యూరిటీ ఎవరు? భోజనానికి, ఒంటికి, ఇంకా ఇతర సంధర్భాలలో పోయినప్పుడు ఎలాగ? ఎప్పుడూ కూడా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఎక్కడికీ ఒక్కరిని పంపించరు, ఇద్దరిని పంపిస్తారు. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ఇద్దరు గన్‌మెన్‌లను ఇవ్వాలి. అలా ఇవ్వని పరిస్థితులలో మేము ఈరోజు ఈ సభను జరగనివ్వము. ఇటువంటి పరిస్థితులలో ఇద్దరు గన్‌మెన్‌లను మాకు ప్రొవైడ్ చేయండి. మరి ముఖ్యమంత్రిగారు ప్రజలలోకి పోయి ప్రజాభిమానం చూరగొనాలని మరి ఎక్కువ సెక్యూరిటీ — నాలుగైదు కారులు, జీపులు, వెహికిల్స్‌తో రావడం జరుగుతూ ఉంది. మాకు కూడా అటువంటి పరిస్థితి ఉంది అని గ్రహించి, ముఖ్యమంత్రిగారు తెలుసుకొని ఇవ్వడం ఎంతయినా మంచిది.

Mr. Speaker:- You have expressed your opinion. Please sit down.

Sri P. Ashok Gajapathi Raju:- Through you Sir, I would bring to the notice of the Hon'ble House that the Government is serious in providing security, but at the same time we realise that security is to be meaningful and not ornamental. Sir, we are willing to consider threat to certain sections and you have given the individual members to understand that if they feel anything about it, they would bring it to your notice and you will forward it to the Government for necessary action. I think this matter should lie here. And, that we should continue the important business of the House. I assure you that Hon'ble Members need not have to be agitated on this course Sir.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పరూచ్చూర్):— శ్రీ వరదరాజులు రెడ్డిగారు కోరారు. అయ్యా, 9-00 నాకు సెక్యూరిటీ ప్రాబ్లమ్ వున్నది, ఇద్దరు గన్‌మెన్‌లు ఇవ్వాలని అడిగారు; యివ్వడం ఉ. జరుగుతుందా లేదా అనే సమాధానం చెప్పవలసింది పోయి, ప్రజాబలం, ప్రజా సెక్యూరిటీ కావాలనే మాటలు భావ్యంగా లేదు. పొస్కిటీ మారిపోతున్నది; పరిస్థితులు మారిపోతున్నాయి, సెక్యూరిటీ ప్రాబ్లమ్ ఎక్కువ అయింది. అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటె, ఎక్కడ అయితే త్రెట్ వుందో, ప్రోబ్లమ్ వుందో ఆ శాసన సభ్యునికి, ఎవరు అయితే రెక్వెస్టు చేశారో దానికి ఆలోచించి ప్రభుత్వానికి డైరెక్షన్ యివ్వండి? మాకు అప్లికేషన్ యివ్వండి కన్‌సిడరేషన్ చేస్తాము; ఎగ్జామిన్ చేస్తామనే మాట బాగా లేదు. ఒక శాసన సభ్యుడు సెక్యూరిటీ కావాలని అడగడం, ప్రాబ్లమ్‌గా వుందని అడగడం తప్పు అనుకుంటె, నో అబ్జెక్షన్. కాదు అంటె, కాదనండి; ప్రొవైడ్‌చేయండి తప్పు ఏమీ లేదు. ఇట్ యీజ్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఎ సెక్యూరిటీ టు ఎ మెంబర్.

శ్రీ ఎన్.టి. రామారావు (ముఖ్యమంత్రి):— గౌరవనీయులైన శాసన సభ్యుడికి రక్షణ కల్పిస్తామని తమకు మనవి చేశాను. పూర్తిగా అతనికి రక్షణ కల్పించడానికి ఆలోచిస్తామని, యోచిస్తామని, నిర్ణయిస్తామని కూడా తెలియచేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

## గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ:

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):— అధ్యక్షా, కొత్త సంవత్సరం సందర్భంగా ఆంధ్ర దేశ ప్రజలు యిచ్చిన తీర్పు మేరకు శ్రీ రామారావుగారి నాయకత్వాన ఏర్పడినటు వంటి కొత్త ప్రభుత్వానికి నా ద్వారా, నా పార్టీ ద్వారా శుభాకాంక్షలు అందచేస్తున్నాను. అచంచలమైన విశ్వాసంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు 1989–94 వరకు వున్న ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ మార్పు కావాలని ప్రజాస్వామ్య బద్ధంగా యీ తీర్పు ఇచ్చారు. ప్రజలు ఎటువంటి నిర్ణయాన్ని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని వుంచారో, రామారావుగారి నాయకత్వాన ఏర్పడిన నూతన ప్రభుత్వం రాబోయే 5 సంవత్సరాలలో వమ్ముచేయకుండా అభిమానాన్ని చూరగొనడానికి ఆంధ్రదేశం యొక్క సర్వతోముఖాభివృద్ధి కోసం ఆ ప్రభుత్వం కృషిచేయాలని, కృషిచేస్తుందని ఆశతో, అధ్యక్షా, నేను కొన్ని విషయాలు గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనలు జరుగుతున్నా చర్చ ద్వారా మనవి చేయాలనుకుంటున్నాను. ఎందుకంటె, ప్రభుత్వం యొక్క పాలసీ స్టేట్‌మెంటు వచ్చింది కాబట్టి. అధ్యక్షా, మొన్నటిదాకా, 9వ శాసనసభలో మా ప్రక్కన కూర్చున్నటువంటి తెలుగుదేశం పార్టీ ఇవాళ, అధికారపక్షంగా కూర్చుంది. మొన్నటిదాకా ప్రభుత్వ పక్షంగా వున్నటువంటి కాంగ్రెసు పార్టీ 10వ శాసనసభ వచ్చేసరికే ప్రజాతీర్పు వల్ల ఇక్కడ,మా ప్రక్కకు వచ్చి ప్రతిపక్షపార్టీలో ఒక పార్టీగా కూర్చుంది. రోల్స్ ఛేంజ్ అయ్యాయి. ఈ పాత్రలను పోషించడం – దివాత, టిడిపి పార్టీ అధికారంలో ఇప్పుడు వుంది; ప్రతిపక్షంలో వుండి, అధికార పక్షంలో వుండడం వల్ల ప్రజల తరుఫున చేసే నిర్మాణాత్మకమైన సలహాలు అర్థం చేసుకుంటారనే అభిప్రాయంతో నేను యీ మాటలు

ప్రస్తావిస్తున్నాను. అట్లాగే, ప్రజా తీర్పు పొందిన తరువాత ప్రజలచేత తిరస్కరించబడిన వారు దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని తిరిగి ప్రజా విశ్వాసాన్ని పొందడానికి గాని, ప్రజలు యిచ్చిన తీర్పుకు అనుగుణంగా మసలుకోవడానికిగాని తప్పకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను మార్చడం—తమకు యిష్టమైన ప్రభుత్వాలను ఎన్నుకోవడమనేది ప్రజలు చేస్తూ వున్నటువంటి చర్య. ఆంధ్ర దేశంలో, భారతదేశంలో అనేక ఒడుదుడుకులకు తట్టుకుని మన ప్రజాస్వామ్య వ్యవస్థ మనగలుగుతుంది. యీ తీర్పుద్వారా, అట్లాగే, ఎన్నికలలో కొన్ని వాగ్దానాలు చేయడం ద్వారా రామారావుగారి నాయకత్వాన ఇవాళ ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి రావడంతోనే ప్రజలకు యిచ్చిన వాగ్దానంమేరకు నూతన సంవత్సరం నుంచి కిలో రెండు రూపాయల బియ్యం అమలు చేయడానికి; అట్లాగే, ఆంధ్రదేశ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు స్వచ్ఛందసంస్థలకు ఎన్నికలలో యిచ్చిన హామీ మేరకు అధికారంలోకి రావడంతోనే సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు జరపడంకోసం కూడా చర్యలు తీసుకున్నారు. అదేరకంగా, రైతాంగానికి 50 రూపాయలకు కరెంటు స్లాబ్‌రేటు యివ్వడానికి చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటిది, వాయిదా పడుతున్నటువంటిది, అనేక సందర్భాలలో కోర్టు తీర్పులు యిచ్చినటువంటిది—అటువంటి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ సభాముఖంగా మీద్వారా ఎన్నికల్లో యిచ్చిన వాగ్దానాలను అమలు జరపడంకోసం చిత్తశుద్ధితో యీ ప్రభుత్వం ఏది అయితే ప్రయత్నాలు చేస్తుందో వాటికి నిండుమనసుతో మా సహకారాన్ని యివ్వడం జరుగుతుంది. అధ్యక్షా, నిజంగా యీ ప్రభుత్వం ఎత్తు కున్నటువంటి భారం సామాన్యమైన భారంకాదు. కిలో రెండు రూపాయల బియ్యం పథకంవల్ల సుమారు 1100—1200 కోట్ల రూపాయలు—పేద ప్రజానీకానికి పట్టెడు అన్నం పెట్టడానికి రామారావుగారు యీ బరువు బాధ్యతలు మోయడానికి నిర్ణయం తీసుకోవడం, అమలుజరపడం అనేది సాహసమే కాదు అధ్యక్షా, రాష్ట్రం మీద అదనపు భారం పడుతున్న మాటకూడా వాస్తవం. దానికి సంబంధించిన సూచనలు కూడా చేస్తాను. అట్లాగే, సంపూర్ణ మద్య నిషేధంద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి తగ్గిపోయి ఇంకా ఏదైనా ఖర్చు అదనంగా పెట్టి, ఎన్‌ఫోర్సుమెంటు చేసి విదేశీ మద్యంతో సహా లేక స్వదేశంలో తయారు అయ్యే విదేశీ మద్యంతో సహా ఆదాయం వచ్చేటటువంటి, వనరులను కూడా తగ్గించుకుంటూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా యీ ప్రభుత్వం చర్య తీసుకుంటూ వుంది. శ్రీ దేవేందర్ గౌడ్‌గారు, ఎక్సైజుశాఖమంత్రిగా, దీన్ని అమలు జరపడంకోసంకూడా ఆయనకు బాధ్యతలు అప్పచెప్పారు. అందులో జయప్రదం కావాలని కోరుకుంటున్నాను. ఇవన్నీ జయప్రదం కావడానికి, సుమారు రెండువేల కోట్ల రూపాయలకు పైగా రాష్ట్రంలో ఏర్పడిన అదనపు భారాన్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పుమేరకు రామారావుగారు ఒక్కరేకాదు, ప్రతిపక్షంలోవున్నా, అధికార పక్షంలో వున్నా ఎక్కడవున్నా అందరం బాధ్యత వహించి ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగడానికి, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కుంటుపడకుండా చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేయాల్సి వున్నది. అందుకనే ఇవి అమలు జరిగే సందర్భంగా ఏర్పడే కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకుని నేను కొన్ని విషయాలను ప్రస్తావించదలచుకున్నాను. రెండు రూపాయలకు కిలో

బియ్యం పథకం జయప్రదం కావాలంటే రాష్ట్ర ఖజానామీద ప్రధానమైన భారం పడుతుంది. అది ఖర్చు పెట్టడమేకాదు, దానిలో రాయితీలు పొందడానికి అవకాశంవుంటే ఆ రాయితీలను సంపాదించడానికి ప్రయత్నం చేయాలి. కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో సర్కారియా కమీషన్ ద్వారా కేంద్రాన్ని సహాయం అర్థించడమే కాదు-రామారావుగారు-వారి బాధ్యత కాబట్టి ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ఆ ప్రయత్నంచేసి వచ్చారు. మానవ వనరుల సంపదను వృద్ధిగు చేయడంలో ప్రజలయొక్క శక్తిని పెంచడంకూడా ఇందులో ఇమిడి వున్నది కాబట్టి ఎన్నికల సందర్భంగా ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ ఇవాళ కేంద్రంలోకూడా అధికారం చెలాయిస్తున్నది, కాబట్టి పి.వి. నరసింహారావుగారు ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానం వారు అధికారంలోకి వస్తే ఇంటిలో చదువుకొన్న పిల్లలు వుంటే వారి డ్రాపౌట్సను దృష్టిలో పెట్టుకుని, బడికి పంపిస్తూ వుంటే అలాంటి వారికి ఇంటికి 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని చెప్పారు. నాకు తెలిసినంతవరకు ఇది ఒక కమిట్‌మెంట్. పవర్‌లోకి రావడం, రాకపోవడం అనేది వేరే విషయం. రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, కేంద్ర ప్రభుత్వానికి కానీ ఇది ఒక కమిట్‌మెంట్. ఇవాళ దీని నుండి వెనక్కు పోవడానికి వారికి నైతికమైన హక్కు లేదు. ఇవాళ కేంద్రంలో వున్న పాలక వర్గానికి, ఇక్కడ మా ప్రక్కన కూర్చున్న కాంగ్రెస్ పార్టీకి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంమేరకు సుమారు 5 లక్షల టన్నుల బియ్యం కావలసి వస్తుంది. వారు ఒప్పుకున్న దానికి నిలబడాలి. స్వయంగా ప్రధానమంత్రిగారు హామీ ఇచ్చారు. దాని ఖర్చు మూడు వందల ఇరువది అయిదు కోట్ల రూపాయలు. ఇవాళ ఆంధ్ర దేశం ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు జరుపుతూవుంటే కేంద్రప్రభుత్వం నైతిక బాధ్యత వహించి వారు ఇచ్చిన హామీ మేరకు మూడు వందల ఇరువది అయిదు కోట్ల రూపాయలతో అయిదు లక్షల టన్నుల బియ్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి యివ్వడం అత్యంత న్యాయమైన అంతంగా మేము భావిస్తున్నాము. దాని నుండి వారు తప్పుకోవడం అంటే పలాయనం కావడమే. ఇచ్చిన మాట నుండి తప్పుకునే మనుషులను ప్రజలు భవిష్యత్తులో గుర్తు వుంచుకుంటారు. ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి అయినా సరే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని, ఆ పది కిలోల బియ్యం చదువుకుంటున్న కుటుంబాల వారికి అమలుజరపడంలో సహాయం చేయమని అడగడంలో తప్పులేదు. ఏదయినా మంచి మనస్సుతో ఆలోచించడానికి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మరొక కోరిక కోరాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు పర్మిషన్ ఇచ్చి మన రాష్ట్రానికి సంబంధించిన ఈ కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి కావలసిన 25 లక్షలు లేక 30 లక్షల టన్నుల బియ్యాన్ని మన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారానే సేకరిస్తే మంచిది. సివిల్ సప్లయిస్ మంత్రిగారు ఈస్ట్ గోదావరి జిల్లాలో పుట్టి పెరిగారు. రామారావుగారు కూడా రైతు కుటుంబంనుంచి వచ్చారు. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినే. ఆంధ్రదేశంలో ధాన్యం చాలా జిల్లాల్లో పండుతున్నది. మన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ.వారు సేకరిస్తున్నారు. ఎక్కడికో గోడౌన్లకు తరలిస్తున్నారు. మనకు బియ్యం కావలసినప్పుడు పంజాబు బియ్యమో లేకపోతే ఇంకో దగ్గరనుంచో బియ్యం పంపిస్తున్నారు. నేను

గత కాలంలో లెక్కలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు కూడా చెప్పాను. సుమారు 170 కోట్ల రూపాయలు రెవిన్యూ ఖర్చు క్రింద అనవసరంగా ఖర్చు అయిపోతూ వున్నది. ఈ బియ్యం పథకం అమలు జరపడానికి ఏ మండలానికి అవసరం వస్తే ఆ మండలంలో ఒకవేళ ఆ మండలంలో వడ్లు పండవనుకుంటే ప్రక్క మండలంలో ప్రొక్యూర్‌చేసి అక్కడే స్టాక్ పెట్టి అక్కడే మిల్లు ఆడిస్తే వాళ్ళ మిల్లులకు పని కలుగుతుంది. మనకు తౌడు మిగులుతుంది. రైస్ బ్రాన్ ఆయిల్ తీస్తారు? చిట్టు మిగులుతుంది. అది ఫ్యూయల్ వుడ్‌గా ఉపయోగిస్తారు. నూకలు మిగులుతాయి. ఈ విషయం చంద్రబాబునాయుడుగారితో కూడా చెప్పాము. అధికారులతో మాట్లాడే సందర్భంలో కూడా చెబుతున్నాము. దాదాపు 100, 160 కోట్ల రూపాయలవరకు, ప్రతి కిలోమీద 43 పైసలు అదా అవడానికి అవకాశం వుంది. అనవసరంగా ఈ ప్రొక్యూర్ చేసిన ధాన్యాన్ని వారు ఇష్టం వచ్చిన చోటికి పంపించి, మరల ఆ బియ్యాన్ని ఇక్కడకు పంపించడంవలన పందికొక్కులు తిన్నాయని ఉరుగులు వుంటాయి. ఏ కొక్కులు తిన్నాయో మనందరికి తెలుసు. కష్టనష్టాలు ఎక్కువ భాగం గోడౌన్సే భరిస్తున్నాయి. ఈ రెవిన్యూ ఛార్జీలు కలిసి రావడానికి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారానే మనకు కావలసిన బియ్యం—ఎఫ్.సి.ఐ.ద్వారా తీసుకోనియ్యండి, ఏ విధంగా అయినా యివ్వడానికి ప్రయత్నం చేస్తే 110 కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తుంది. అది కూడా అడిగి ఒకవేళ లేదనిపించుకుంటే భవిష్యత్తులో ఆంధ్ర దేశ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు తరువాత రేపు ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగబోయే ఎన్నికల ఫలితాల తరువాత కేంద్రంలో అనేక పార్టీలు సమ్మిళితమై, లేకపోతే బలపరిచే ప్రభుత్వాలు వస్తాయని అంచనా కడుతున్నారు. సర్కారియా కమీషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సంబంధాలను మనం చాలాసార్లు చర్చించాము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వుండే సంబంధ బాంధవ్యాలను మార్చడానికి అవకాశాలు వస్తాయి. భవిష్యత్తులో అయినా రెండు, మూడు నెలల్లో మంచి మార్పులు రావడానికి అవకాశాలు వున్నాయనే అభిప్రాయంతోనే కేంద్ర ప్రభుత్వానికి ఈ విజ్ఞప్తి చేస్తే మంచిదని, వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఈ పథకం అమలుజరపాలని కోరుతూ ఒక బాధ్యతాయుతమైన ప్రజా
9—20 ప్రతినిధిగా ఈ సలహా ఇస్తున్నాను. అమలు చెయ్యడానికి చర్యలు తీసుకునే ప్రయత్నం
ఉ. చెయ్యాలని కోరుతున్నాను. దీనిలో మా సహకారాన్ని అందిస్తాము.

సంపూర్ణ మద్యపాన నిషేధము ఇది ప్రభుత్వం చట్టం చేస్తే అగుతుందని భావించే వ్యక్తిని కాదు. ప్రభుత్వ చట్టాలతోపాటు, ప్రజలలో మార్పు తేవడానికి, చైతన్యం తేవడానికి నిరంతర కృషిని కొనసాగించాలి. ఆ కృషి కొనసాగించడానికి, ఈ ప్రభుత్వం జయప్రదం కావడానికి అన్ని రకాలైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మై పరేస్వాయేషన్, ఎడ్యుకేషన్ – చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డిటరెంట్ పనిష్మెంట్ ఇస్తామంటున్నారు. నాకు కొన్ని అనుభవాలున్నాయి. గతంలో ఆంధ్ర ప్రాంతంలో ప్రొహిబిషన్ ఉండేది. మద్రాసు స్టేట్‌లో ఆంధ్ర ప్రాంతం ఉన్నప్పుడు – నేను కూడా భద్రాచల వాసినే కనుక తూర్పు గోదావరి జిల్లా ప్రాంతవాసిగా మా ప్రాంతం ఉండేది. ఖమ్మం జిల్లాలో కలిసి 35 సంవత్సరాలయింది. ఇది పేదవారి మీద, ఉన్నత వర్గాలవారి మీద ప్రయోగం చాలా తక్కువగా ఉండేది. అల్టిమేట్‌గా అట్టడుగునగల పేదలు,

దుర్వ్యసనానికి దురదృష్టవశాత్తు అలవాటు అయినవారి మీద ఎక్కుపెట్టి ఈ చట్టాలను గతంలో అమలు చేశారు. నేను రామారావుగారికి మనవి చేస్తున్నాను. ఒకనాడు ప్రొహిబిషన్ ఉండే ఆంధ్ర ప్రాంతంలో, దానిని ఎత్తివెయ్యాలని వచ్చింది. ఎందుకంటే పేదవారి మీదే కేసులు పెట్టి, హింస పెడుతున్నారు కనుక తీసివేయాలని వచ్చింది. నష్టాలు, కష్టాలు పేదలకే వస్తున్నాయి కనుక ఆ విధంగా వచ్చింది. కూలీ చేసుకునే పేదవాడు పొరపాటు చేస్తే ఒకసారో, రెండు సార్లో దండన చెయ్యాలి. ఖచ్చితంగా అమలు చేసే ప్రయత్నం మన వైపు నుంచి చెయ్యాలి. కానీ ఆ పేదవాడు పోయి ఆరు నెలలు జైలులో ఉంటే, వాడి భార్యా పిల్లలను రామారావుగారు ఆదుకునే బదులు వాళ్ళ మరింత కష్టాలలో పడే పరిస్థితి వస్తుంది. చట్టాలు ఉండవద్దనడం లేదు, ఉండాలి. వాటిని అమలు చెయ్యాలి. కానీ అదే సందర్భంలో ఒక విషయం. నిన్న కొంత చర్చ జరిగింది. మద్యపాన నిషేధం పర్మిట్స్‌గల వారిమీద, పలుకుబడిగల వారిమీద, ఎవరి దగ్గరకు పోలీసులు పోలేరో వారిమీద కాదు చర్చించేది. పేదలు – పరువు ప్రతిష్టలు ఈ సమాజంలో మామూలుగా దొరకని వారికి దీనివల్ల కష్టనష్టాలు వచ్చే పరిస్థితి ఉంది. చట్టాన్ని అమలు చెయ్యండి. దేవేందర్‌గౌడ్ గారికి ప్రత్యేకంగా బాధ్యత ఇచ్చారు రామారావుగారు ఎంతో నమ్మకంతో. వారు జయప్రదం కావాలని కోరుతున్నాను. దీనికి కూడా మహిళా సంఘాలను, స్వచ్ఛంద కమిటీలను వేస్తామని అంటున్నారు. 'పెర్‌స్యూయేషన్, ఎడ్యుకేషన్' చైతన్యవంతమైన మార్పు తేవడానికి ప్రయత్నం జరగాలని కోరుతున్నాను. ఇదొక నాలుగయిదు సంవత్సరాలలో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌లో ఫెయిల్ కారాదని కోరుకుంటున్నాను. ప్రపంచ చరిత్ర చాలా చెబుతోంది. అమెరికాలో రూజ్‌వెల్ట్, ట్రూమేన్స్, సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకముందు గోర్బచేవ్ ఇది పెట్టి ఫెయిల్ అయిన సంఘటనలున్నాయి. ఫెయిల్ కావాలని కాదు. నిండు మనసుతో సామాజిక పరివర్తన రావాలని కోరుకుంటున్నాను. కుటుంబానికి తిండి, చదువు వంటి సదుపాయాలు, సామాజిక పరివర్తవంటి వాటిలో మనం జయప్రదం కావాలంటే దీనికి చాలా ఎడ్యుకేషన్ కావాలి. చాలా చూస్తున్నాము. ఎందుకంటే అధికార పక్షంవారు కానీ, ప్రతిపక్షంవారు కానీ – ఎక్కడ కాస్తున్నా ధైర్యంగా పట్టుకునే పరిస్థితి, ధైర్యంగా కుండలు పగలగొడదాము, బట్టీలమీద చర్య తీసుకుందామనే ఆలోచన ఇంకా రాలేదు. ఫలానా చోట దొంగ సారా కాస్తున్నారు అని తెలిసినా కూడా ధైర్యంగా పగలగొట్టడంలేదు. ధైర్యంగా పగలగొట్టడానికిపోతే, ఓట్లు వేస్తారో లేదోననే భావన ఉంటుంది. పగలగొట్టడానికి వెడితే దాడి చేస్తారేమో, చేస్తే ఎవరు రక్షించాలి అనే సమస్యలు ఉన్నాయి. అందరూ చిత్తశుద్ధితో అమలు చెయ్యడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పెర్‌స్యుయేషన్, ఎడ్యుకేషన్ మరియు చట్ట ప్రకారంగా చర్య తీసుకోవాలి. వీటిని సమ్మిళితంచేసి అమలు చెయ్యడానికి సాహసోపేతమైన చర్యలు తీసుకుని, రామారావుగారి ప్రభుత్వం జయప్రదం కావాలని నిండు మనసుతో కోరుకుంటున్నాను.

ఇండస్ట్రీస్‌లో వేల వేల కోట్ల రూపాయలు ఎగవేసుర్తున్నారు. ఎన్ని వేలలో బకాయిలున్నా వారి ఇండస్ట్రీలకు సంబంధించి కరెంట్ ఫ్యూజ్‌లను ఎవరూ తీసికెళ్ళరు,

డిస్‌కనెక్టు చెయ్యరు. రైతు ఒక నెల కరెంట్ టారిఫ్ కట్టకపోతే, బిల్లు ఒక్క నెల కట్టకపోతే మాత్రం వారి మోటారు వద్దగల ఫ్యూజ్‌ను లాక్కెళ్ళే పరిస్థితి ఉంది. రైతు బిడ్డగా రామారావుగారు స్పందించి, వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి. నీరు తోడుకునే రైతుకు మోటారు ఖర్చు అవుతుంది. రూ. 50 స్లాబ్ రేటు అని నిర్ణయించారు. ఇది మంచి చర్య. రైతాంగం ఆనందిస్తున్నది. మంచిదే. పంటలు పండడానికి ఉపయోగపడే చర్య. దీనిని కూడా అమలు చెయ్యాలని కోరుతున్నాను.

దీర్ఘకాలికంగా వాయిదా పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి 3 సంవత్సరాల నుంచి రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టులు తీర్పులు ఇస్తున్నా, ఈ రోజున మా ప్రక్కన కూర్చున్న కాంగ్రెస్ పార్టీవారు ఏదో సాకుతో వాయిదా వేస్తూ వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలు కూడా మార్చి నెలాఖరులోగా జరిపి, స్థానిక స్వపరిపాలన మహాత్మాగాంధీగారు కోరినట్లుగా ఏర్పాటు చెయ్యడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు బిల్లును మూవ్ చేశారు. కన్సిడరేషన్ ఇచ్చాం. లీవ్ శాంక్షన్ చేశారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగి, ప్రజలు తమంత తాముగా పరిపాలించుకునే అధికారం, ఇందులో మరింత మంది ఎక్కువగా ఇన్‌వాల్వ్ కావడానికి కావలసిన చట్టం వచ్చింది. 5 సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా ఎన్నికలు జరిపే పరిస్థితి వచ్చింది కనుక రామారావుగారు త్వరగా, మార్చి నెలాఖరుకల్లా ఎన్నికలు జరపడానికి చర్యలు తీసుకోవడం హర్షదాయకంగా భావించి వారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం. గవర్నరుగారి ప్రసంగంలో ప్రభుత్వంయొక్క పాలసీని నిండుగా పెట్టారు. ఈ పాలసీలో నేను ఇప్పటికే చెప్పిన విషయాలను, మరీ స్పష్టంగా చెప్పి, అమలు చేస్తున్నందుకు అభినందిస్తూనే, ఆనందిస్తూనే, ఇందులో కొన్ని విషయాలు ప్రజల ఆమోదంలేకుండా, మ్యాన్‌డేట్ లేకుండా వచ్చిన అంశాలు చోటు చేసుకున్నాయి. దానికి పోయేన ముందు, ఒక విషయాన్ని మీ దృష్టికి తేవాలి. "కర్ణుని చావుకు కారణాలు చాలా, అన్నట్లుగా కాంగ్రెస్ ఓటమికి కూడా చాలా కారణాలున్నాయి". వారు అనుకుంటున్నారు — రామారావుగారు కిలో రెండు రూపాయల కిలో బియ్యం ఇస్తామన్నారు, మేము 10 కిలోలు ఫ్రీగా ఇస్తామన్నా ప్రజలు నమ్మలేదు, రామారావుగారిని ప్రజలు నమ్మారు. గతంలో 7 సంవత్సరాలలో కష్టపడి, చివరి సంవత్సరాలలో రూ. 300 కోట్లు, రూ. 400 కోట్లు ఖర్చయినా పెట్టి, పేదలకు బియ్యం ఇవ్వాలనే దృఢ సంకల్పంతో చేసినది నమ్మారు" అని భావించారు. నేను కూడా ఒప్పుకుంటున్నాను. ఇది కూడా ఒక కంట్రిబ్యూటింగ్ మేటర్ అయింది. కానీ ఇదే కారణంతో రామారావుగారు గెలిచారనీ, తెలుగుదేశం పార్టీ గెలిచిందనీ, మిత్రపక్షాలుగా మేము గెలిచామని నేను భావించడంలేదు. మన పొరుగున ఉన్న కర్ణాటకలో ఎన్నికలు జరిగాయి. ఆ రాష్ట్రంలో ఆనాడు జనతాదళ్ చీలిపోయింది, ముక్కలయింది, ఏమీ చేతకాదు అని అవహేళన చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ మిత్రులు, జనతాదళ్ మళ్ళీ ముందుకు వచ్చి, ఆల్టర్‌నేటివ్ చూపుతామంటే కర్నాటక ప్రజలు నమ్మి, ఒకసారి ఎక్స్‌పరిమెంట్ ఫెయిల్ అయినా మళ్ళీ కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టేశారు. 3వ స్థానంలోకి నెట్టారు. ఎక్కడయితే

రెండు రూపాయల కిలో బియ్యం పథకం, ప్రొహిబిషన్ అన్నవి లేవో ఆ కర్నాటకలోనే కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టేశారు. అందుకని అది కూడా కారణం అయి 26 స్థానాలకే 9·3
దిగిపోయింది. It is surprise to everybody. రామారావుగారు చెప్పినట్లు, ఉ·
గవర్నరు ప్రసంగంద్వారా నిర్ణయించినట్లు It is a silent revolution-without using any gun -నాకు కూడా ఈ మాట చాలా నచ్చింది. ఎందుకంటే ఎవిరిబడీ ఫెల్ట్ – మేము అనుకున్నాము. కాంగ్రెసు ప్రభుత్వం పోతుంది అని రామారావుగారి ప్రభుత్వం వస్తుందనే చెప్పాము. ఉపన్యాసాలు ఇచ్చాము. ప్రజల దగ్గర చెప్పాము. నమ్మాము. కానీ ఇంతటి నిర్మాణాత్మకమైన తీర్పు, తిరుగులేని తీర్పు ఇస్తారని నేను కాని నా పార్టీ కాని అంచనా కట్టలేదు. బహుశా వారు కట్టారేమో. ఏదయినా ప్రజల నాడి రామారావుగారు అన్నారు – నాకు గుర్తు ఉంది. 207 సీట్లు గెలుస్తాము, 227 కూడా గెలుస్తామన్నారు. ఎవరు ఏమి చెప్పినా వారు అప్రజాస్వామికమైనటువంటి పరిపాలన, అవినీతికరమైన పరిపాలన, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంతో కూడిన పరిపాలన ప్రజా వ్యతిరేకమైన పరిపాలన చేసిన దానికి ప్రజల తీర్పు ఇచ్చారు. అదే కర్నాటక. దానిని కూడా ఆలోచన చేయాలి. కర్నాటక, ఆంధ్రదేశంలో ఒకేసారి జరిగిన ఎన్నికలలో ప్రజలు – నిజమే అక్కడ అంత నిర్మాణాత్మకమైన తీర్పు ఇవ్వలేదు. ఇక్కడ రామారావుగారు–కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్యపాన నిషేధం, రైతులకు ఇచ్చే స్లాబ్ రేటు ఇస్తాము, మేము వస్తే కరప్షన్ లేని పరిపాలన ఇస్తామని చెప్పిన దానికి స్పందించి ప్రజలు వోటు వేశారన్న మాట నిజమే. కానీ అసలు కారణం గత 5 సంవత్సరాలలో వాళ్ల స్వయం కృతాపరాధం, వాళ్ళు దానిని గుర్తించకుండా ఇది ఏదో రామారావుగారు నినాదాలు ఇచ్చేశారు, అమలు జరపాలి, మోయలేని బరువును కావాలని ఎత్తుకున్నారని వ్యంగ్య వ్యాఖ్యలు చేయక్కరలేదు. రామారావుగారు ఇచ్చిన మాటకు నిలబడి తన కర్తవ్యం నెరవేరుస్తారు. కాని ప్రజలకు ఇచ్చిన మాటకు కూడా కట్టుబడాలి. తన కర్తవ్యాన్ని కూడా బాధ్యతతో నిర్వహించాలి. ఇందులో ముస్లిం మైనారిటీ సోదరులను మన అంచనాలో ఉంచు కోవాలి. వారు కూడా చాలా నిర్మాణాత్మకమైన తీర్పు ఇవ్వడంలో భాగస్వామ్యం ఇచ్చారు. బాబ్రి మసీదు కూలగొడుతుంటే చూస్తూ కూర్చున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్కసారయినా శిక్షించాలని భావించారు. కర్నూలు ఎన్నికలలో మిత్రపక్ష పార్టీగా సుబ్బారెడ్డిగారు విజయభాస్కర రెడ్డిగారి తనయుడుమీద పోటీ చేస్తున్న సందర్భంగా మేము ఎన్నికల ప్రచారానికి వెళ్ళాము. ఆనాడు కర్నూలులో మైనారిటీ ప్రజల స్పందన చూశాము. నాతోపాటు పని చేసిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీవారు చూశారు. కాంగ్రెసు వారు కూడా చూశారు. మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో చాలా నిర్మాణాత్మకమైన తీర్పు కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇచ్చారు. మత సామరస్యానికి విచ్ఛిన్నపెడుతుంటే, మత సమైక్యతను విస్మరిస్తుంటే, కాపాడవలసిన బాధ్యతను విస్మరిస్తుంటే, కాంగ్రెసును శిక్షించాలన్న కోరికతో మైనారిటీ సోదరులు ఒక ప్రక్కకు మొగ్గు చూపారు. దానిని కూడా దృష్టిలో పెట్టుకుని చేయాలి. మొన్న తీర్పులో వాళ్ల భాగస్వామ్యం, వాళ్ల పాత్ర ఉంది. ఇవ్వాళ వారు ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్ కావాలంటున్నారు. ఉర్దూ మీడియం స్కూల్సులో టీచర్లు కావాలని అంటున్నారు. లేకపోతే ఇంకా ఏమేమో కావాలంటున్నారు.

అధ్యక్షా, మన భారతదేశంలో అంతర్భాగంగా ఉన్నారు. ఎందుకంటే భిన్న మతాలున్న భారతదేశంలో మత సామరస్యం మనం కాపాడడానికి ప్రజలు తీర్పు ఇచ్చారు కాబట్టి ఆ కాపాడేదానికి కృషి చెయ్యాలి. రామారావుగారికి కొన్ని గతంలో అనుభవాలున్నాయి. దానిని మరింత విశ్వాసంతో మత సామరస్యాన్ని కాపాడే దానికి భాగస్వాములైన మైనారిటీ సోదరుల యెడల మన బాధ్యత చేయాలి. ఆడవాళ్ళు కూడా భాగస్వాములే. ఇందాక చెప్పినట్లు, పెరిగే ధరలు నిత్యము మనం చూస్తున్నాము. మంచినూనె రూ. 40లు. బియ్యం ఓపెన్ మార్కెట్లో రూ. 9, రూ. 10లు, ఉప్పు, పప్పు ధరలు పెరుగుతుంటే నిత్యం బజారి కొట్టుకు వెళ్ళి కొనుక్కునే వారి గురించి మనం ఆలోచించాలి. ముఖ్యంగా మహిళలు ఒక పక్క స్పష్టమైన మొగ్గు చూపి రామారావుగారికి అనుకూలమైన తీర్పులో భాగస్వామ్యం వహించారు. అది కూడా దృష్టిలో పెట్టుకుని చేయాలి. అలాగే రైతుకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి. కరువు కాటకాలు వస్తే రాయలసీమ ప్రజలను ఆదుకోవడానికి ఆలోచన చేయాలి. రాయలసీమలో ఎవరూ అనుకోలేదు — చాలామంది అన్నారు — రాయలసీమలో పార్టీకి బాగా వేస్తున్నాయి. బలమైన నాయకులున్నారు అని. రెండు జిల్లాల్లో రెండు నాల్గు ఆ సీట్లు గెలిచారు. కాని రాయలసీమ ప్రజలు కూడా దౌర్జన్యం ఎదుర్కొని ఓట్లు వేశారు. అక్కడున్న సంస్కృతికి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పు. రాయలసీమ ప్రజలు కూడా తమ బాధ్యత నిర్వహించారు. కరువు కాటకాలతో ఉన్న రాయలసీమ ప్రజలను ఆదుకోవడానికి ఆలోచన చేయాలి. రైతు కోపానికి రాకూడదు. గతంలో కూడా సి.ఎల్.పి. నాయకులుగా ఎన్నికైన విజయభాస్కరరెడ్డిగారు ఆనాడు ప్రభుత్వ అధినేతగా ఉన్నప్పుడు కైకలూరులో, కోవూరులో బై ఎలక్షన్సు జరిగినప్పుడు రైతులు మా మీద కోపంతో ఓట్లు వేశారని ఈ సభలో ఆ రోజు చెప్పారు. రైతాంగం కోపంతో ఉన్నారు. కోపతాపాలతో ఉన్న రైతాంగం స్పష్టంగా ఒకవైపుకు మొగ్గు రావడంవల్ల ఈ తీర్పు వచ్చిందని భావిస్తున్నాను. ఇంత ప్రజా అనుకూలమైన తీర్పు వచ్చిందని భావిస్తున్నాను. వాళ్ళకు మేలు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. దానితో కూడా మన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చి రైతుకు గిట్టుబాటు ధరలు, మార్కెటు వ్యవస్థ బాగు చేయడానికి పండించిన పంటను అందుబాటులో ఉంచుకోవడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి.

(బెల్)

నేను ఎక్కువ టైం తీసుకోవడం లేదు. చాలా నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలి. 4 గంటలున్నాయి. నా గంట నేను ఖర్చు పెడతాను. ఇంకా అరగంట మాట్లాడతాను. వాల్యుబుల్ టైం ఐ నో ఇట్. మీ పెద్దని ధిక్కరించను. చాలామంది అడుగుతున్నారు. ఏమండీ మీరు మిత్రపక్ష పార్టీ, ఇప్పుడు మీరు ప్రతిపక్షంలో కూర్చున్నారు, మీరు మిత్ర పక్షమా, ప్రతి పక్షమా అని అడుగుతున్నారు. నేను ప్రజలతో కూడా చెప్పాను. మీ ద్వారా ఇక్కడ కూడా సభా ముఖంగా చెబుతున్నాను. మేము ప్రజల పక్షం. మొదట మేము ప్రజల పక్షం ప్రజల పక్షంనుండే దెబ్బలాడే పార్టీ, చరిత్ర ఉన్న పార్టీ. మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీతో ఎన్నికలలో సర్దుబాట్లు చేసుకున్నాము. దేశంలో సమైక్యతకోసం.

రాష్ట్ర పురోభివృద్ధికోసం కొన్ని అంశాలలో మాకు ఏకీభావం ఉండడంవల్ల ఆ నిర్ణయానికి వచ్చాము. మా మిత్రపక్షం పార్టీయొక్క పాత్రని నిర్వహిస్తాము. ప్రజల పక్షాన నిలబడి చరిత్ర గలిగిన పార్టీగా ప్రజల మాటలను ఇక్కడ వినిపిస్తాము. అందులో ప్రియమైనవి ఉంటాయి. అప్రియమైనవి ఉన్నా నేను మొదటే చెప్పినట్లు ప్రజల పక్షంగా రామారావుగారు కూడా ప్రజల పక్షం వహిస్తున్నంత కాలం, ఆయన స్పందన ప్రజలకోసం ఉన్నంతకాలం మేము ఇచ్చేది మిత్ర పక్ష సలహాగా ఉంటుంది. ఒకవేళ కొన్ని సందర్భాలలో మేము ప్రజల ప్రతినిధిగా మాకున్న అనుభవాలు చెప్పేటప్పుడు ప్రతిపక్ష పార్టీగా మా పార్టీ ఉంటుంది. అందుకని నిర్మాణాత్మకమైన ప్రతిపక్షపార్టీ పాత్ర వహించడానికి నిర్ణయం చేసుకుని చెబుతున్నాము. ఒక విషయం గుర్తు చేయాలి. ఎందుకంటే అపార్థాలకు తావు ఇవ్వడానికి లేదు. ఒక నిజమైన మిత్రుడు, నిజమైన స్నేహితుడు నిజమైన సలహా ఇస్తాడు. తప్పుడు సలహా ఇవ్వడు. లేకపోతే ఏదో ద్రోహం చేసే ఆలోచన చేయరు. వారికి నిజమైన స్నేహితులుగా, నిజమైన మిత్రులుగా మా బాధ్యతను వహిస్తాము. ప్రజా పరంగా ఉన్న అనుభవాలు చెబుతాము. మాకు వచ్చిన అనుభవాలు చెప్పేటప్పుడు – నిన్నటి దాకా మా ప్రక్కన కూర్చుని ప్రతిపక్ష పార్టీ బాధ్యతలను వహిస్తూ ఇక్కడున్న బరువు బాధ్యతలను మోసినటువంటి నా స్నేహితులు ఇవ్వాళ కొత్త పాత్రను నిర్వహిస్తున్నారు. మీ చేతులలోకి అధికారం వచ్చింది. ఈ అధికారాన్ని సద్వినియోగం చేయాలని మేము ఇచ్చే సలహాలతో ఎప్పుడైనా మీ మనసుకు బాధ కలిగినా–మేము మొదటే చెబుతున్నాము–నిజమైన స్నేహితులు ఇచ్చే సలహాగా, స్నేహ భావంతో మా విమర్శ ఉంటుంది తప్ప మొన్నటిదాకా 9వ శాసనసభలో ఏం జరిగిందో తెలిసిందే. 10వ శాసనసభలో ఏమి జరుగుతుందో. మేమంతా కోరుతున్నాము, మీరు కూడా కోరారు. నిన్న కోరారు. ఇది ప్రజా సమస్యలను చర్చించే వేదికగా మారాలని విజ్ఞప్తులు వస్తున్నాయి. గతంలో ఇదే స్థానంలో ఉండి ఆ విజ్ఞప్తులు చేశాము. కొన్ని సందర్భాలలో సర్దుబాట్లు చేశాము. మీ అందరికీ తెలుసు. అందుకని ఆ పాత్రను నిర్వహిస్తాము. అందులో వైఫల్యం చెందితే ఆ సమస్యలను మీకు మనవి చేస్తాను. నిజమైన మిత్రుడుగా, నిజమైన మిత్రపక్షంగా నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చేదానిలో అరమరికలు, మొహమాటాలు లేవు. మేము చెప్పే సందర్భంలో పొలైట్‌గా సున్నితంగా చాణక్య నీతి అంటారు – సామ, దాన, భేద, దండోపాయాలు చాణక్య నీతి ఉంది. మేము కూడా అన్ని మార్గాలను నిర్వహిస్తాము. ఒకవేళ ఏమయినా విబేధాలు ఉంటే తప్పకుండా మీ ద్వారా ప్రభుత్వ అధినేతకు తెలియజేస్తాము. నిన్నటిదాకా నా స్నేహితులుగా ఉండి కలసిమెలసి 5 సంవత్సరాలు సహచర్యంచేసి అనేక ఆందోళనలు చేసి గేటు బయట దగ్గర నుంచే ప్రజలకోసం ఆందోళనలు చేసిన మిత్రులుగా మేము ఎవరి కోసం అయితే తపిస్తున్నామో వారికి తెలుసు. ఆ ప్రజలకోసం మేము ఇచ్చే సలహాలు అమలు జరపడంలో, అందులో ఏమయినా మంచి ఉంటే సహృదయంతో తీసుకుంటారన్న అభిప్రాయంతో నేను కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, గవర్నరు 9.40 ప్రసంగంలో కొద్దిపాటి మార్పులు వుంటే మంచిదేమో అని భావించే వాళ్లలో నేను ఒకడిని. ఉ. మొదటి పేజీలో ఈ క్రొత్త ప్రభుత్వం యొక్క లక్ష్యం "To create a just, equitable and humane society" దీనికోసం నిలబడాలని నేను కోరుతున్నాను. కానీ

ప్రజలు ఇచ్చిన తీర్పులో సంఖ్యా పరంగా మనకు చాలా నిర్మాణాత్మకమైన తీర్పు ఇచ్చారు. వారితో బాటు మిత్ర పక్ష పార్టీ అయిన మాకు కూడా నిర్మాణాత్మకమైన తీర్పు ఇచ్చారు. కానీ **let us not forget that 31.76% vote is still with the Congress.**

**(Some Hon'ble Member shouted .. 33%)**

**I may be corrected. I am not challenging any body but as far as my knowledge goes it is 31.76% ...** సంఖ్యా పరంగా కరెక్టే. ఈ రోజుకు కూడా కాంగ్రెస్ పార్టీకి వున్న వోటింగ్ శాతం దృష్ట్యా మరిన్ని నిర్మాణాత్మకమైన విజయాలు సాధించాలంటే 21వ శతాబ్దంలో కూడా ఒక మంచి ప్రభుత్వాన్ని ఆంధ్ర దేశంలో చూడాలంటే, మంచి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో వుండాలంటే ఈ మార్పు తిరుగులేని మార్పుగా భావించాలి. ఎందుకంటే ఈ ప్రభుత్వం రెండు వేల సంవత్సరం వరకు అధికారంలో వుంటుంది గనుక. ఈ మార్పు తిరుగులేని మార్పుగా భావించడానికి ఈ ప్రభుత్వం ప్రజలకు మరింతగా చేరువ కావాలంటే ప్రజా కంటకులకు లేకపోతే ప్రజా హితం కోరని వారికి దూరం కావాలి. దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని నేను కోరుతున్నాను. అందుకని నేను యునానిమస్ మ్యాండేట్ అనే దానికి కొద్దిగా నా మనస్సు ఒప్పడం లేదు. కాస్త ఇది కాంప్రహెన్సన్‌కి దారి తీస్తుందేమో. అలా దారి తీయకూడదని నేను భావిస్తూ సలహా ఇస్తున్నాను. ఇంకో విషయం కూడా ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పదలచుకున్నాను. రామారావుగారు అనేక అంశాల మీద ప్రజల ఆమోదం పొందారు. కానీ ఒక విషయం మీద వారు, మేము అందరం కలసి ఆంధ్ర దేశ సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పెండింగ్ ప్రాజెక్టుల గురించి, మూత పడ్డ మిల్లుల గురించి, లేకపోతే ఆంధ్ర దేశంలో ఉత్పత్తిని పెంచడం గురించి అనేక సూచనలు చేశాము. నాకు గుర్తు వున్నది. ఇంద్రారెడ్డిగారు, నేను, ఇంకా ఇతర మిత్రులు అనేక సందర్భాలలో రూలు 304 క్రింద ప్రభుత్వ రంగ సంస్థల గురించి మాట్లాడుతూ వచ్చాము. నేను ఇచ్చే ఈ సలహా అపార్థానికి దారి తీయకూడదు. నేను చాలా బాధ్యతాయుతమైన ప్రతినిధిగా గత శాసన సభలో కూడా చెప్పాను. ప్రయివేటు పెట్టుబడులకు నేను వ్యతిరేకిని కాను. ఉత్పత్తిలో ప్రయివేట్ మన్ పనికి రాదని నేను చెప్పలేదు. మరో వైపు గతంలో మా పార్టీ అనుకున్న వాటికి భిన్నంగా మాలో వచ్చిన మార్పుకు, ప్రపంచంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని **I have gone on record in the 9th Assembly and I am again going on record in the 10th Assembly before you in this August House Sir. I am not against private investment.** కానీ ఇక్కడ వ్రాసిన పద్ధతి నాకు ఎందుకో బాధ కలిగిస్తున్నది. ఏది ఏమి అయినా భవిష్యత్‌లో వారి చర్యలు ప్రజలకు ఉపయోగ పడాలి. అలా ఉపయోగ పడని నాడు ప్రజలకు దూరం అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. మనందరం కలసి ఏ ప్రజల కోసం అయితే ఆలోచన చేస్తామో అవన్నీ ఫలించాలి. రామారావుగారు కాని ప్యాంట్, కాకీ షర్టు వేసుకుని ఒక ఫ్యాక్టరీ వర్కర్‌గా ఎన్నికల సందర్భంలో ఫ్యాక్టరీ వర్కర్స్

దగ్గరికి వెడితే వారు నిర్మాణాత్మకంగా వోట్లు వేశారు. గత ప్రభుత్వ నూతన ఆర్థిక విధానాలు పి.వి. నరసింహారావుగారి వరల్డ్ బ్యాంక్, ఇతర వాటికి లొంగి పోయి చెప్పిన ఆర్థిక విధానాలు, ఫ్యాక్టరీలు మూత వేస్తూ, కార్మికులను బయటకు గెంటి వేస్తూ వున్నప్పుడు అవి ఉపయోగపడలేదు. మా అభ్యర్థి కూడా పెందుర్తి నియోజక వర్గం నుంచి గెలిచారు It is a near unanimous mandate.... కార్మిక వాడలలో కార్మికులు వోట్లు వేశారు. They thought we will open the Mills. ఇక్కడ ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు ఇది పబ్లిక్ మనీనా, లేక ప్రయివేట్ మనీనా, బ్లాక్ మనీనా, వైట్ మనీనా అని ఇప్పుడు కొలత కొలిచే పరిస్థితిలో మనం లేము. లక్షల కోట్ల రూపాయల బ్లాక్ మనీ దేశంలో వున్నదని చెబుతున్నారు. Money is money, which can be invested for reproduction. It can be invested for regeneration and re-employment. I am not against it. గవర్నరు ప్రసంగం ద్వారా "My Government believes in encouraging private investment and sharply redefining the role of the State - Role of the state redefine. చేస్తామని చాలా పెద్ద మాట వాడారు. ఈ మాటల వలన నాకు ఎందుకో చాలా భయం వేస్తున్నది. స్టేట్ యొక్క రోల్ ఎప్పుడు డిఫైన్ చేస్తూవున్నది. మనం ప్రజల కోసం పరిపాలన చేయాలి. రామారావుగారు ప్రజల కోసం పరిపాలన చేయాలి. మనిడిగా, ప్రజా ప్రతినిధి ఒక మిత్ర పక్ష పార్టీకి దీనిని రీడిఫైన్ చేస్తామని చెప్పి క్రింద "Government must pay atmost attention to the vital tasks of governance including maintenance of Law & Order, లా అండ్ ఆర్డర్ పోలీసుల మీద ఆధార పడి వుంటుంది. వారు శాంతి భద్రతలను కాపాడాలి. Natural resources development - primary education - health care welfare of the poor - just like Rs. 2 Kg. rice and other things. These activities, once again I want to remind the Government - please listen to us. Those activities that can be taken up with the individual initiative and investment must be left largely to the private sector. The licence permit quota raj erected over the past four decades must be dismantled in public interest. అది వేరే భావం వస్తుంది. నాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ దీనిలో ఒక పాలసీ స్టేట్‌మెంట్ ప్రజల యొక్క క్లియర్ మ్యాండేట్ లేకుండా కంప్లీట్ ప్రవేటైజేషన్ ఇన్ అదర్ సెక్టార్స్ ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఇండస్ట్రీస్, ఇరిగేషన్ అని అంటూ వున్నారు. నేను దానికి వ్యతిరేకిని కాదు. నేను చెప్పేది ఏమిటంటే ఏ మేరకు ప్రయివేట్ మనీ దేనిలో ఇన్వెస్ట్ చేద్దాము అనేది చూపిస్తే మంచిది. వయబుల్ యూనిట్స్, ప్రభుత్వ రంగ యూనిట్స్ వున్నాయి. మనం కొద్దిగా ఎఫర్ట్స్ పెంచితే ప్రాఫిట్స్‌లో నడవడానికి అవకాశం వున్న ఫ్యాక్టరీలు వున్నాయి. ఇంకో చోట కూడా వారి బోల్డ్ స్టేట్‌మెంట్ నేను చూసాను. We welcome private investment in industry and infrastructure in the State. We will do everything possible to support the

entrepreneurs who come forward to invest. Our dealings with entrepreneurs and industrialists will be fair, open, consistent and totally in public interest." రీడిఫైనింగ్ ఆఫ్ ది స్టేట్ అనే భాగంలో పేద వాళ్ళకు బియ్యం ఇవ్వడం లేకపోతే లా అండ్ ఆర్డర్‌ను కాపాడే దాంట్లో లేదా ఇతర రకాలుగా చేసేవి చేస్తూ ఉండి, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలను పూర్తిగా ప్రయివేటీకరణవైపు పయనింప చేసే పరిస్థితి ఉంటే అధ్యక్షా, We may land in some trouble. దీనివల్ల అప్పుడే ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఆర్.టి.సి. ప్రయివేటీకరణ గురించి అడుగుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ చంద్రశేఖర్‌గారు ఇక్కడే ఉన్నారు. I think he might have received some memoranda. People are coming to me day in and day out. అధ్యక్షా, వారు మమ్మల్ని నిద్ర పోనియడం లేదు. ఆర్.టి.సి. ఒక ప్రెస్టీజియస్ ఆర్గనైజేషన్. లాభాల్లో నడుస్తున్న సంస్థ. రామారావుగారి హయాంలో రామ్మోహనరావు ఎం.డి.గా. ఉన్న కాలంలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కాలంలోనూ లాభాల్లో నడిచింది. అటువంటప్పుడు ప్రభుత్వ రంగ సంస్థల మీద మాకు బాధ్యత లేదని చెప్పితే, When you say everything lock, stock and barrel, we will land elsewhere. In the core sector where we have to be there, we must be there. Where private investment can be there we must allow it అందుకని నేను ఇందాకే చెప్పినట్లు, రీ–జనరేషన్ కోసం, రీ–ప్రొడక్షన్ కోసం, ఎంప్లాయిమెంట్ కోసం ప్రయివేట్ మనీని ఆహ్వానించండి ఏ మేరకు అయినా, అదీ కూడ "కాన్‌సెన్‌సెస్" తో ఎందుకంటే ఈ ఇష్యూని మనం ప్రజల ముందు పెట్టి, ఈ పాలసీ స్టేట్‌మెంట్‌ను పెట్టి, ప్రజల "మాన్‌డేట్" మనం పొందలేదు కాబట్టి. అందుకని నేను రామారావుగారికి, ప్రభుత్వ వర్గాల వారికి సవినయంగా మనవి చేసేది ఏమిటంటే Let us sit together. In the over all interest of the State, ప్రొడక్షన్‌ను పెంచడంలో, అట్లాగే పౌర సరఫరాల పంపిణీలో, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో మనం ఎక్కడ ఉండాలి, ఎక్కడ ఉండవద్దు అనే విషయాలను చర్చించి, "కాన్‌సెన్‌సెస్"కు రావడం మంచిదని నేను భావిస్తున్నాను. నా సలహాను సరైన దృక్పథంలో తీసుకొంటారనే ఆలోచనతో చెబుతున్నాను.

ఇంకొక అంశాన్ని కూడా నేను ఈ సందర్భంగా, మనవి చేస్తాను అధ్యక్షా. రామారావుగారు, మేము ఇక్కడ ఉన్నప్పుడు రామారావుగారిని సస్పెండ్ చేసిన నాడు ఆయన ఖాళీగా కూర్చొన్నారు. వి హావ్ గాన్ ఆన్ రికార్డ్. వారు ఏ రకమైన అప్రజాస్వామిక చర్యలకు పాల్పడకపోయినా, వారిని సస్పెండ్ చేసిన నాడు మా గొంతు వినిపించాం. ఆంధ్ర దేశ ప్రజలు తమ తీర్పు ఇచ్చారు. రామారావుగారు భీష్మ ప్రతిజ్ఞలాంటి ప్రతిజ్ఞచేసి ఈ సభ నుండి వెళ్ళిపోయారండీ. అధ్యక్షా, ఈవేళ ఆ ప్రతిజ్ఞను నెరవేర్చుకొని తిరిగి అధికారంలోకి వచ్చారు. సంతోషమే. కాని అధ్యక్షా, ఆనాడు అనేక అంశాల మీద మనం చర్చించాం. విద్య మీద కూడ చర్చించాం. ఛేంజింగ్ రోల్ ఆఫ్ ది స్టేట్ అనే దాంట్లో భాగంగా ... ఐ వేల్ రీడ్ అవుట్ ... ఎందుకంటే అపార్థం రాకుండా ఉండాలి. At page 9, it is

mentioned: "The Government would gradually withdraw from being a major player in the field of higher education."సార్, ఈ "విత్‌డ్రా" అనే మాట చాల పెద్ద మాట. రామారావుగారు, ముద్దుకృష్ణమా నాయుడు, రామచంద్రరావుగారు ఇతర మిత్రులంతా ఆలోచించండి. ఎందుకంటే We may not invest for higher education, I can understand. కాని ఈ "విత్‌డ్రా" అనే మాట ఎక్కడికి దారి తీస్తుందో తెలియకుండా ఉందండీ. Sri Muddu Krishnama Naidu was a Lecturer and I came to know yesterday that Sri K. Srihari was also a Lecturer. డే అండ్ డే కపుట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ వాళ్ళు మా దగ్గరకి, మీ దగ్గరికి వస్తున్నారు, మాది ఏదో నోగా విత్‌డ్రా చేస్తారేమోనని, ప్రయివేట్ యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వస్తుందేమోనని వాళ్ళు భయపడుతున్నారండీ. ఐ డూ రియలైజ్; తరువాత పేరాలలో చదువును వ్యాపారంగా గాని లేకపోతే డబ్బు సంపాదనకు అవకాశం లేకుండా చేస్తామని చెప్పరు. కాని ఈ "విత్‌డ్రా" అనే మాట చాల పెద్ద మాటండీ. ఇప్పుడు ప్రభుత్వానికి ఉన్న రెస్పాన్సిబిలిటీ బట్టి ఎడ్యుకేషన్ ఇస్తామన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కూడ ఇస్తామన్నారు. ఒకవేళ ఇవ్వలేకపోతే ఏ యే రంగాల్లో ఇవ్వలేమో ఆలోచన చేసి ... గతంలో కూడ కొంత ఆలోచన చేశాం. లక్, స్టాక్, బ్యారల్ ఎత్తివేస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఎదుర్కొన్న అనుభవాలను చూశాం. అధ్యక్షా, Let us be free and frank. Let us think over it. ఈ "విత్‌డ్రా" అనే మాటలో ప్రభుత్వ కాలేజీలు అనే అర్థం కూడ వస్తుంది. యూనివర్సిటీలనే అర్థం కూడ వస్తుంది. ఎడ్యుకేషన్‌ను ప్రయివేట్‌పరం చేసే పరిస్థితి ఉండకూడదు. తన చారిత్రక బాధ్యతలను నెరవేర్చే విషయంలో రామారావుగారి మనస్సు నాకు తెలుసు. ఇంత పెద్ద మాటను (విత్‌డ్రా) ఒకేసారి గవర్నర్ ప్రసంగంలో వాడి, అపార్థాలకు, ఆందోళనలకు లేకపోతే అలజడులకు దారితీసే పరిస్థితులు ఏర్పడ్డాయి. కాబట్టి అటువంటి భయాలను మా మనస్సుల నుండి దూరం చేయడానికి మీరు ప్రయత్నం చేయాలి. వీలయితే, దానిని సవరించాలని నేను నిర్మాణాత్మకంగా సలహా ఇస్తున్నాను.

రామారావుగారు అధికారంలోకి వచ్చి 45 రోజులు కావస్తోంది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రజలయొక్క కష్టసుఖాలను గురించి ఆలోచన ప్రారంభించారు. బరువు, బాధ్యతలు మోయడం ప్రారంభించారు. రైతులకు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడానికి ఉపక్రమించారు. అట్లాగే ఈ రాష్ట్ర అభివృద్ధి ఆగిపోకుండా చూడవలసిన బాధ్యత మన మీద ఉంది. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, గతంలో బడ్జెట్ పాస్ అయిన తరువాత, డాక్స్‌లో కూర్చొన్న అధికారులు సెక్రటేరియట్‌లో కూర్చొన్న అధికారులు ఆ డబ్బునంతా రియలైజ్ చేసేసరికి జూన్ నెల వచ్చేసింది. ఈ సంవత్సరం అక్టోబరు నెలాఖరు వరకు కొద్దిగా ఎక్కువగానే వర్షాలు కురిసాయి. కాబట్టి అప్పుడు పనిపాటలు జరగలేదు. జీతాలు తీసుకొన్నారు నిజమే. కాని వర్షా కాలంలో జరగవలసిన ప్రాక్టికల్ వర్క్స్ జరగలేదు. ఆ తరువాత శేషన్‌గారు అడ్డు వచ్చారు. పార్లమెంట్ సభ్యులకు కేటాయించిన కోటి రూపాయాలు ఖర్చు పెట్టే ధాంట్లో కూడ అభ్యంతరాలు వచ్చాయి. పని జరకుండా ఆపు చేశారు. ఇప్పుడు మీరు వచ్చారు. మీ పాలనా బరువు నాకు అర్థమయింది. కాని అధ్యక్షా, జనవరి నుండి జూన్ నెల వరకు అంటే

వర్కింగ్ సీజన్‌లో వర్క్ జరగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేయలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం పొందినటువంటి ఇండ్లు కట్టాలి. ఇండ్ల కట్టుబడి ఆగిపోయింది. మీరు ప్రియాతి ప్రియంగా భావించే బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలు ఆగిపోయి ఉన్నాయి. దయచేసి ఆలోచించండి. మీరు మళ్లీ బడ్జెట్ పెట్టి, ఆ బడ్జెట్ పై అధికారుల నుండి క్రిందకు వచ్చి, కార్యక్రమం చేపడితే అన్యాయానికి గురువుతాం. ఇప్పటికే రాష్ట్రంలో అనేక చోట్ల ప్రజలు బేస్‌మెంట్ వరకు వేసుకొని ఉన్నారు. ఈ మధ్య నేను నా ఓటర్లకు కృతజ్ఞతలు చెప్పడానికి ఖమ్మం రూరల్ మండలంలోని పోలిశెట్టిగూడెం, మన్నెవారిగూడెం, ఎం.వెంకటాయపాళెం ఊర్లకు వెళ్లితే, కలెక్టరుగారు పర్మిషన్ ఇస్తారనే ఉద్దేశ్యంతో బేస్‌మెంట్ వేసుకొన్నట్లు నా దృష్టికి వచ్చింది. బేస్‌మెంట్ వరకు నిర్మిస్తేనే పరిగణనలోకి తీసుకొని, శాంక్షన్ చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ విధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన లక్షా, అరవై రెండు వేల ఇండ్ల విషయంలో, ఐ రిక్వెస్ట్ త్రూ యు సార్, అధికారులు అట్లాగే గృహ నిర్మాణ మంత్రిగారు, ప్రభుత్వం చర్చించి తగు చర్య తీసుకోవాలండీ. పేద వాళ్లకు ఇండ్లు దక్కాలనే విషయంలో ఇక్కడ ఉన్నప్పుడు, మీరు మేము అంతా గృహ నిర్మాణ విషయంలో కానీ, ఏ.పి.డి.పి. ప్రోగ్రాం విషయంలో గానీ, ఎం.ఎల్.ఏ.లకు ఇచ్చిన దాంట్లో కాని చివరిదాకా పోరాడమండీ. ఈ సంవత్సరం పొడుగునా, వర్షా కాలం అని, శేషన్‌గారి ఆజ్ఞలని ఏదో ఒక కారణంతో ఇండ్ల నిర్మాణం ఆగిపోయింది. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడ రే-అడ్జస్ట్‌మెంట్ వితే ఫైనాన్సియర్స్ అనే పేరుతో ట్రెజరీలకు కొన్ని ఆర్డర్సును ఇచ్చింది. పేమెంట్స్ ఏవీ చేయవద్దని, కొత్త పథకాలు ఏవీ చేపట్టవద్దని ఖజానాలకు ఆర్డర్సు వచ్చాయి. ఇవి కొత్త పథకాలు కావు సార్. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది, యివి పాత పథకాలేనని. అందులోనూ ఎన్.టి. రామరావు గారికి నచ్చిన గృహ నిర్మాణ పథకాలు. వీటిల్లో ఇమ్మీడియెట్‌గా చర్యలు తీసుకుని అమలు జరపమని, ఈ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో కొత్త బడ్జెటు వచ్చే లోపున మీరు ప్రజలకు మరింత అందుబాటులో వుండాలని కోరుతున్నాం. అట్లాగే నేను ఒక రోడ్డు వేస్తున్నాను. ఆ రోడ్డుకు డబ్బు ఆగిపోయిందన్నారు. ఇప్పుడు రోడ్డు వేయడానికి వీలులేదు. డబ్బు లేదు. Don't Proceed. No payment of bills. అని అన్నారు. సార్, ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడం కోసం, కొనసాగించడం కోసం. మధ్యలో ఏ నిర్మాణ కార్యక్రమాలు ఆపువెయ్యవద్దండి. నేను కోరేది, The Government is a continuous body, though the Party has changed. ఏ అభివృద్ధి కార్యక్రమాలూ అన్యాక్రాంతం అయ్యే దానికి పర్మిషను అడగడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు, బలహీనవర్గాలకు, రూరల్ రోడ్సుకు, ఎక్కడైనా మహిళలకు టాయిలెట్లు కట్టేదుంటే వాటికి కావలసినటువంటి అభివృద్ధి పథకాలు ఆపుచేయువద్దు. Freezing of funds in the name of Rs. 2 Kg. rice scheme ఏమి చెప్పినా కింద ప్రచారం చేస్తున్నారు కిలో రెండు రూపాయల పథకం కోసమే అన్నీ ఆపుతున్నారని which is not correct according to me. ఏదైనా రాంగ్ సిగ్నల్సు వెళ్లాయేమో ముఖ్యంగా అధికారులకు జిల్లాకలెక్టర్లకు. On going developmental schemes should continue. Let us pay them

even after Budget. వాటికి కావలసిన చర్యలు తీసుకోమని కోరుతున్నాను. అధ్యక్షా, ఎన్.టి. రామారావు గారు, టి.డి.పి. పార్టీ వారు, మేము చాలా నిండు మనసుతో పెండింగు ప్రాజెక్టుల అమలు కోసం చాలాసార్లు ఆందోళన చేశాం. చాలాసార్లు ధర్నాలు చేశాం. వారితోబాటు రాయలసీమ ప్రాంతాలు చాలాసార్లు ప్రయాణించాం. ఈ మధ్యనే ఎన్.టి. రామారావుగారు ఒరిస్సా వెళ్లి మంచి పని చేసుకొచ్చారు. దీర్ఘకాలికంగా దశాబ్దంగా పెండింగులో వున్న వంశధార రెండవ ఫేజు అడ్డంకి తొలగించడానికి బిజూపట్నాయక్ గారితో సంతకాలు చేసుకొచ్చారు. ఉత్తరాంధ్రలో పులిచింతల, వెలుగోడు రిజర్వాయరు, హంద్రీనీవా, గాలేరు నగరి, ఎస్.ఎల్.బి.సి., హైదరాబాదు నగరానికి మంచినీరు చాలా చాలా ఆలోచనలు చేస్తున్నారు. టీసీలో బరువు బాధ్యతలు ఎత్తుకోడానికి చాలా ఫండ్సు కావాలి. అశోక్ గజపతి రాజుగారు ఎక్కడ వున్నారు? ఇందాక నేను చెప్పాను. మేము టాక్సేషనుకు వ్యతిరేకం కాదు. టాక్సులు అసలే వేయకుండా పరిపాలన చేయాలని అటువైపు నుంచి యిటువైపు వచ్చిన మా సోదరులు, మిత్రులు అడిగారు. అసలే టాక్సులు లేకుండా పరిపాలన కొనసాగించగలరా? మీరే కాదు ఎవరైనా. మా లెఫ్ట్ ఫ్రంటు ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో ఉంది. టాక్సులు వేయకుండా అక్కడ కూడా పరిపాలన చేయలేము. కాని, సైంటిఫిక్ అప్రోచ్‌తో మోయగలిగిన వారి మీద వేస్తాం అవసరమైతే. As Rama Rao garu has rightly said - కలవాడు లేనివాడికోసం కొన్ని త్యాగాలు చేయాలి. ఇట్ మస్ట్ బి డన్ త్రూ పర్సువేషన్ సార్. మల్టిపుల్ టాక్సు వేసిన నాడు, టర్నోవరు టాక్సు వేసిననాడు మనమంతా ముక్త కంఠంతో ఎదుర్కొన్నాం. మొన్న వాల్యూ యాడెడ్ టాక్సు విషయంలో ఎన్.టి. రామారావుగారు రైట్ టైములో దానిని ఆపుచేశారు. అయితే, You have to discuss with all parties concerned. It is better. At every stage, value is added. హైదరాబాదులో వున్నది ఖమ్మం వచ్చేసరికి, లేకపోతే ఏ రాజమండ్రియో, కాకినాడో వచ్చేసరికి వాల్యూ యాడ్ అవుతుంది మళ్లీ. Tax will not be born by the traders; It will be passed on to the consumers ultimately. అందుకని ఈ 'వ్యాట్' లో కూడ ప్రమాదం వుంది. అందుకని సింగిల్ పాయింట్ టాక్సుకు ఒప్పించాలి. ట్రేడ్ సెక్టారులో యిప్పటికే చర్చలు చేశారు బాధ్యతాయుతంగా. సింగిల్‌పాయింటు టాక్సు గతంలో 4 శాతం వరకూ వుంది. మధ్యలో తగ్గించారు. అవసరమైన మేరకు కొద్దిగా పెంచి అయినా, ఏ రంగంలో టాక్సులకు అవకాశం వుందో పరిశీలన చేసి మోయగలిగిన వాడి మీద కాస్త, ధనవంతుల మీద, సంపన్న వర్గాల మీద వేయాలి గాని, బడుగు వర్గాల మీద, పేద వర్గాలు, అడుక్కుతినే రాయలసీమ, అనంతపురం జిల్లాల వాళ్ల మీద టాక్సులు వేస్తే భరించలేరు. అందుకని టాక్సేషను విషయంలో ఆలోచించండి. ఎవరో చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకోకుండా మరింత విశాల భావంతో, ట్రేడ్ ప్రతినిధులతో, ఎక్రాస్ ద టేబిల్, ప్రతిపక్ష పార్టీతో, వారికి ప్రతిపక్ష పార్టీగా గుర్తింపు లేకపోయినప్పటికీ, బాధ్యతగా ప్రజల పక్షాన నిలబడి చెప్పాల్సి వస్తుంది కాబట్టి వారితో కూడ చర్చించాలి. They are also rulling in some States and at the Centre. They have got some responsi-bility. They have to open their mouth and give some suggestins. అసలు పన్నులు వేయకుండా ఉద్యోగులకు జీతాలు యివ్వవద్దని

అంటారా? ఉద్యోగుల తరపున మాట్లాడుతూ వారికి జీతాలు యివ్వవద్దని అంటారని నేననుకోను. I don't think they can say it. If they say ఇంకా బాగా బాగా ఆలోచిస్తారు. అందుకని ఈ టాక్సేషను-లేని వాడి మీద వద్దు. కొత్త పవర్ కనెక్షనుకు పెంచుతామంటున్నారు. ఇంకా ఏమేమో పెంచుతామంటున్నారు. ఇప్పటికే సర్‌ఛార్జి ద్వారా సబ్బు ముక్క మీద 50 పైసలు పెరిగిందంటున్నారు. We are not against taxation, but let us tax not the poor, but the richest class, who are enjoying the benefits for the last 47 years of Independence. అట్లాగే నిన్న హోమ్ మినిస్టరు గారికి చెప్పాం. తదుపరి, ఎన్.టి.ఆర్.గారు జైళ్ళలో వుండే కన్‌విక్ట్స్ మీద పాలసీ నిర్ణయం తీసుకున్నదానికి కూడా అభినందన తెలియజేశాను. ఎక్స్‌ట్రీమిస్ట్స్ మీద నిర్ణయం చేస్తున్నారు. కొండపల్లి సీతారామయ్య గారిని వదలి వేయాలని ఆలోచన చేస్తున్నారు. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయనను తొందరగా విడిపించండి. ముసలాయన. నడవలేకపోతున్నాడు. మంచి ఆలోచన వస్తుంది. కరెక్టు సిగ్నల్సు వెళ్ళాల్సిన చోటికి వెడతాయి. జనజీవన స్రవంతిలోకి రావాలని ఎన్.టి. రామారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు. మేమూ చేస్తున్నాం. Not through barrel. సైలెంట్ రెవల్యూషన్ వచ్చింది. ఏదో క్లాసు, క్యారెక్టర్ అంటూ చర్చలు చేసినా ప్రజలు తమ ఇష్టం వచ్చిన ప్రభుత్వాలనే ఎన్నుకునే పరిస్థితులున్నాయి. నక్సలైట్ మిత్రులు కూడ ఆలోచించి చేస్తున్నారు. టాడా చట్టాన్ని కర్నాటక రాష్ట్రంలో దేవగౌడ అధికారంలోకి రాగానే అమలు జరపనని హామీ యిచ్చారు. మానవ హక్కుల కోసం హ్యూమన్ రైట్సు కమీషన్ అభిప్రాయాలు యిస్తూ వుంది. పౌర హక్కుల సంఘాలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. రామారావుగారు ప్రజాస్వామ్య వాదిగా యిక్కడ వుండి మాతో గొంతు కలిపి మానవ హక్కుల కోసం పోరాడిన మనిషిగా వారిని మేము కోరేది, ఈ టాడా లాంటి చట్టాలను ఉపయోగించడానికి వీలు లేదని. ఎవరో దేశద్రోహానికి పాల్పడిన వారిమీద తప్ప యితరులపై యిది ఉపయోగించడంకాదు. కొంతమంది ముస్లిం సోదరులు కూడ జైళ్ళలో వున్నారని చెబుతున్నారు. దయచేసి ఆలోచించండి. అనవసరమైన వాళ్ళు టాడా చట్టం కింద జైళ్ళలో వున్నారు. వీలయినంత వరకూ టాడా చట్టానికి అవకాశం లేకుండా చూడండి. సద్వినియోగం చేయండి. రేపేదైనా విషయం మీద విభేదించవచ్చునేమో గాని యిప్పుడు మేము ప్రభుత్వాన్ని బలపరిచేవాళ్ళం. మీరు విశ్వాసంతో ఆలోచించమని అర్థిస్తున్నాం. హోం మినిస్టరు గారితో చర్చించాను. అరమరికలు లేకుండా సలహా యిచ్చే మిత్రుడిగా, ఎవరివద్దకైనా పోయి చెబుతాను. నాకు అగౌరవం ఏమీ లేదు. గతంలో
10.10 చూశాము. ఎప్పుడూ అలాగే వుంటానని హామీ యిస్తున్నాను. ఏదన్నా గవర్నమెంట్ ల్యాండ్
ఉ. గవర్నమెంట్ ల్యాండ్ వున్నప్పుడు ప్రభుత్వం దానిని పేదవారికి పంచాలి. ప్రొడక్షన్‌లోని దానిని తిండి, నీళ్ళు ఇవ్వండి. పెట్టుబడి పెట్టండి. ఫారెస్టు భూములను ఆక్రమించే వేయుమని నేను చెప్పడంలేదు. ఇంటర్ కల్టివేషన్‌కు అవకాశం ఇవ్వాలి. సోషల్ ఫారెస్టరీ క్రింద పేదవాళ్ళు చెట్లు పెంచుకొనే అవకాశం ఇవ్వండి. There is a G.O. issued previously. Let us utilise it. సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ కూడా వస్తాయి. బీడు భూములలో సాగు చేయడానికి, మొక్కలు పెంచడానికి, ప్రభుత్వ భూములను ప్రజలకు పంచడానికి ప్రయత్నించండి. ఏదో వున్నవాడి భూములు తీసుకోమని,

ర్మితుల భూములు తీసుకోమని అనడంలేదు. There is a Ceiling Act which all of us are accepting. సీలింగ్‌ను మించి ఉంటే చట్టవ్యతిరేకంగా ఉంటే తీసుకోవాలి. గతంలో బయటపడింది. వంగరలో పి.వి. నరసింహా రావుగారు సరెండర్ చేసిన తరువాత పంచారు. పంచడంలో తప్పు లేదు. కాబట్టి ల్యాండ్ రిఫార్మ్స్‌ను పరిశీలన చేయాలని, ప్రభుత్వపరమయిన భూమిని...

మిస్టర్ స్పీకర్:- దయచేసి త్వరగా ముగింపండి.

శ్రీ పి.నాగేశ్వర రావు:- నాకు అవకాశం ఇవ్వండి. కొత్త ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వడానికి ప్రయత్నం చెస్తున్నాను. సమయం దుర్వినియోగం చేయడం లేదు. భూ సమారాధన పేరుమీద ల్యాండ్ రిఫార్మ్స్‌ను దృష్టిలో పెట్టుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

రామారావుగారు ఇక్కడ 5 ఏండ్లు ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి, మారిన మనిషిగా అక్కడకు వెళ్ళారని గుర్తు చేస్తున్నాను. ఏదన్నా చెబితే వినడానికి ఆలోచన చేస్తున్నారు; అని భావిస్తున్నాను. గతంలో ఎవరికి ఎటువంటి భావాలున్నా ప్రజల తీర్పును అనుసరించాలనే విషయం పాలక, ప్రతిపక్షాలలో వున్న రామారావుగారికి, ఆ పార్టీవారికి తెలుసు. తిరిగి ప్రజలు ఇచ్చిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన చేయాలని కోరుతున్నాను. ఇక్కడ ప్రజల పక్షం వహించి మాట్లాడె ప్రతిపక్షం బాధ్యతలు అర్థం చేసుకుంటారనే ఆశిస్తున్నాను. కామన్‌గా మనకు వచ్చిన మెజారిటీ శాశ్వతం అని భావించ వద్దు. శాశ్వతం కావాలంటే చాలా కృషి చేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభుత్వాలను మార్చడానికి అలవాటు పడుతున్నారు. 89 లో తీర్పు ఇచ్చిన ప్రజలే 91లో మరొక తీర్పు ఇవ్వడానికి సిద్ధపడ్డారు. Unfortunately, within the country.. రాజీవ్ గాంధీ హత్యవలన చాలా ఫలితాలు స్పష్టంగా రాలేదు. ప్రజలు ఎంతో ఆశతో వున్నారు. త్వరితగతిన ఫలితాలు కావాలని ఆశిస్తున్నారు. కాబట్టి మరింత ఓపికగా, మరిత వినమ్రంగా, మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలే తప్ప మరింత మెజారిటీ ఇచ్చారనే అభిప్రాయంతో ఇష్టం వచ్చిన పోకడలు వేయరని ఆశిస్తున్నాను. రామారావుగారు మొదటిరోజు స్పీకర్‌గారికి ఏకగ్రీవంగా కృతజ్ఞతలు చెప్పె సందర్భంగా మాట్లాడుతూ, మేము ఎక్కువ మాట్లాడము, మీరు ఎక్కువ మాట్లాడండి, నిర్మాణాత్మక సలహాలు ప్రతిపక్షం నుండి వస్తే వినడానికి సిద్ధంగా వున్నామని వారు నిండుమనసుతో అప్పీల్ చేసినదానికి వామపక్ష పార్టీగా మీ స్నేహపార్టీగా మేము ఇక్కడ నుండి మాట్లాడేమాటలు అర్థం చేసుకోమని కోరుతున్నాను.

కరువు కాటకాలను దృష్టిలో పెట్టుకొని గవర్నర్ ప్రసంగంపై ఇక్కడ మాట్లాడే ప్రయత్నం చేస్తాను. దీని గురించి ఇఖరుకు సత్యసాయి బాబా దగ్గరకు ఒక ప్రభుత్వ డెలిగేషన్ వెళ్ళి మాట్లాడడానికి సిద్ధంగా ఉందని తెలిసి అడుగుతున్నాను. Though they may release or may not release. That is not the point. డబ్బు

ఉంది ఇస్తున్నారు. ఒక మంచికార్యక్రమం నిమిత్తం దానం అడగడంలో తప్పు లేదు. కాని వారి ప్రసంగంలో దాని గురించి చెప్పలేదు. It is a continuous process. We are in drought. 13 జిల్లాల్లో డ్రౌట్ ఉందని, సరైన సమయంలో వర్షాలు లేకపోవడం వలననే ఇటువంటి పరిస్థితి ఉందని అంటున్నారు. That also should be taken into consideration.

ఇక రేషన్ కార్డుల విషయానికి వస్తే 99 వేల కార్డులు అంటున్నారు. 1 లక్ష పదివేల కార్డులు అంటున్నారు. 75 వేలు అంటున్నారు. దీనిని గురించి అన్నిపార్టీల వారితో మాట్లాడండి. అనర్హత కలిగిన కార్డులు ఎక్కడా వుండడానికి వీలులేదు. అర్హులైనా వాళ్ళకు కార్డులు ఇవ్వాలి. వోటర్ల లిస్టులో చేర్చడానికి ఇష్టపడని వాళ్ళు వున్నారు. పేవ్‌మెంట్ల మీద వుండేవాళ్ళు వున్నారు. రైల్వే ప్లాటఫారమ్స్ మీద పడుకొనే వాళ్ళు వున్నారు. పదేళ్ల క్రితంగా వున్న పరిస్థితి ఇప్పుడు లేదు. పెద్దవాళ్ళు అయ్యారు. కుటుంబాలు పెట్టుకొని కార్డులు కావాలని అడుగుతున్నారు. మావాళ్ళను అడుగుతున్నారు. మమ్ములను అడుగుతున్నారు. డీలర్స్ వద్ద బోగస్ కార్డులు వున్నాయని అంటున్నారు. It is an open fact. Corruption is there. నేను రహస్యంగా ఉంచదలచ లేదు. ఆనాటి ప్రభుత్వానికి చెప్పాను. ఎక్కడయినా రెవిన్యూ ఆఫీషియల్స్. డీలర్స్ కల్సి వందల కొద్దీ కార్డులు తీశారని అంటే వాటిని పట్టుకోడానికి ప్రయత్నించండి. చెన్నారెడ్డిగారు చేతులు కాల్చుకున్న విధంగా చేయవద్దని కోరుతున్నాను. అర్హత వున్నవాళ్ళకు కార్డులు ఇవ్వండి. కొత్తవాళ్ళకు కూడా కార్డులు ఇవ్వండి. ఇంకా ఇందులో ఏమన్నా లోపాలు ఉంటే పునరాలోచన చేయండి. Let us have some consensus. After all, it is a common responsibility. దీనిని అమలు జరిపే దాంట్లో మీ బాధ్యత గుర్తించమని మనవిచెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వర రావుగారు, క్లోజ్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఇంకా అనేక సందర్భాలలో, సలహాలు ఇవ్వడానికి, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడానికి వామపక్షంగా, రామారావుగారికి మా అభిప్రాయాలు చాలా బాగా తెలిసిన పార్టీగా - మేము ప్రజలపక్షాన స్పందిస్తాము. మిత్రపక్షంగా మా బాధ్యతలు విస్మరించము. నిజమయిన స్నేహితునిగా, నిజమయిన సలహాలు ఇచ్చేదాంట్లో బాధ్యత వహిస్తాము. ఎంత ప్రియమయినా, అప్రియమయినా మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని తెలియ జేస్తున్నాను. We are very happy because you are on the side of the people. We want you to be on the side of the people. ఈ 21వ శతాబ్దంలో ఒక మంచి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉండడానికి ఈ ఎక్స్‌పరిమెంట్ ప్రజలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పరిపాలన మీద విధించిన శిక్ష కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నుండి వచ్చే సూచనలతో మరింత బాధ్యతయుతంగా ప్రభుత్వపక్షంగా మసలమని కోరుతున్నాను, మీరు 83 నుండి 89 వరకూ అంతా చాలా బాగాచేశారని ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భావించవద్దు. I think

**Government is a continuous process. Parties may come and parties may go. But, Government is a continuity.** ఈ నూతన గవర్నమెంట్‌కు, రామారావుగారి నాయకత్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి, 10వ శాసనసభ ద్వారా ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి మరిన్ని మంచి ప్రయోజనాలు జరగాలని నిండుమనసుతో ప్రజల సేవ చేయాలని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో కృతకృత్యులు కావాలని, నిర్మాణాత్మక సలహాలు ఇస్తూ, ప్రజలపక్షాన మాట్లాడే మాకు మరింత అవకాశం కల్పించిన దానికి ప్రభుత్వ పక్షాన మీకు, నా తోటి సోదరులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉంటే బాగుండేది. ఎందుకంటే, ఆయన అనేక విషయాలలో అందరి అభిప్రాయాలు వినడం ద్వారా సరియైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. వారు ఇక్కడ లేకుండా తన రూమ్ లోనే ఉన్నా కూడా మా అభిప్రాయాలు వింటారని భావిస్తున్నాను. అయితే, ప్రధానంగా మా సహచరుడు సి.పి.ఐ. పక్ష నాయకుడు కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వర రావుగారు చాలా విషయాలు చెప్పారు. గవర్నరుగారి ప్రసంగం సందర్భంగా ప్రభుత్వం చెప్పిన కొన్ని మాటలు, దానిపైన నేను మా పార్టీ అభిప్రాయాలు చెబుతాను.

ప్రతిపక్షంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సరంలో అధికారంలోకి రావడం చాలా మంచి పరిణామమని, ఆ పార్టీ 1985-89 మధ్య కాలంలో చేసిన అనేక మంచి కార్యక్రమాలు సరియైనవని రుజువు అయినందునే ఆ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం జరిగిందని నేను భావిస్తున్నాను. 1989-94 మధ్య కాలంలో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన విధానాలు సరియైనవి కావని, పై విధానాలే సరియైనవని రుజువు అయినందున, గవర్నరు గారి ప్రసంగంలో పేర్కొన్నట్లు మా పార్టీ కూడా భావిస్తోంది. మీరు చేసిన వాగ్దానాలను నిలుపుకోవడం ద్వారా మీరు ప్రభుత్వంలో కొనసాగాలని మా పార్టీభావిస్తోంది.

అధ్యక్షా, రామారావుగారు తాను అధికారంలోకి వచ్చిన అర్ధ గంట లోనే సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తానని, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందిస్తానని, దానితోపాటు వ్యవసాయానికి ఉపయోగపడే విద్యుత్ ఛార్జీ తగ్గిస్తానని చెప్పారు, ఆ చెప్పిన మాట ప్రకారంగానే ఈ మూడు విషయాలలో వారు చేసిన వాగ్దానాలను నిలుపుకున్నందుకు రామారావుగారి ప్రభుత్వాన్ని మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. ఇది ఒక్కటే కాదు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి గల కారణాలు ఇంకా అనేకం ఉన్నాయి.

రామారావుగారు ఇంతకు మునుపు అధికారంలో ఉన్నపుడు వారి విధానాలను మనం కొన్ని చూసినట్లయితే, విద్యవిషయంలో క్యాపిటేషను ఫీజు రద్దు, అదేవిధంగా గ్రామీణ క్రాంతి పథం పథకాం అనాడు ప్రవేశపెట్టిన సమయంలో, ఆ పథకాంలో కనీసం ఒక్కొక్క గ్రామానికి కొన్ని పనులైనా అమలు జరిగాయని, అవి ఉపయోగకరమైనవిగా రుజువు అయ్యాయని నేను భావిస్తున్నాను. అదే విధంగా రైతుల యొక్క సాధక బాధకాలను

గురించి బాగా ఆలోచించి కర్షక పరిషత్తులు ఏర్పాటు చేయడం, దానితో పాటు ఆల్విన్, ఆర్.టి.సి. సంస్థలలో వచ్చిన నష్టాన్ని అరికట్టి వాటిని తిరిగి లాభాల బాట వైపు పయనింపచేయడం వగైరా తిరిగి రామారావుగారు అధికారంలోకి రావడానికి తోడ్పడ్డాయని మా పార్టీ భావిస్తోంది. ప్రధానంగా కేవలం బియ్యం పథకమే కాకుండా నేను చెప్పిన అన్ని కారణాలు కూడా రామారావుగారి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తోడ్పడ్డాయని మా పార్టీ భావిస్తోంది.

దీనితోపాటు ఈవాళ మీరు ఏ వాగ్దానాలన్నీతే చేసి అధికారంలోకి వచ్చారో, ఆ వాగ్దానాలను నిలుపుకోవాలని, ఆ ప్రకారంగా నడుచుకోవాలని మా పార్టీ తరపున భావిస్తున్నాను. కొన్ని కీలకమైన విషయాలలో గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొన్నటు వంటి విషయాలను పరిశీలిస్తే, మాకు కొన్ని సందేహాలు కలుగుతున్నాయి. అది ప్రధానంగా 1983-89 మధ్య కాలంలో వారి విధానాలు సరియైనవని, తరువాత కాలంలోనివి సరియైనవి కావని రుజువు కావడంవల్లనే అధికారంలోకి వచ్చామని చెప్పిన దానికి, గవర్నరుగారి ప్రసంగ పాఠంలో పేర్కొన్న దానికి పరస్పర వైరుధ్యమున్నదని చెప్పక తప్పదు. అవి విద్య, ట్రాన్స్‌పోర్టు వగైరా కొన్ని విషయాలలో మీరు ప్రకటించిన విధానానికి భిన్నంగా ఉందని చెప్పిన ఒక సరియైన మిత్రుడిగా నా అభిప్రాయం చెప్పక తప్పదు. నిజం ఎంత నిష్ఠూరంగా ఉన్నా, నిజమైన మిత్రుడు ఇచ్చే సలహా ఎంత కఠినంగా ఉన్నా, అది పాటించడం సరియైనటువంటిది నా అభిప్రాయం. కారణం ఏమిటంటే, మిత్రుడిగా నటిస్తూ, సరియైన సలహాలు ఇవ్వకుండా తప్పుడు మార్గాలలోకి పోయే సలహా ఇవ్వడం, అది ఏ రకంగా కూడా మిత్రత్వానికి సరిపడదని మా పార్టీ భావిస్తోంది.

ఇప్పుడు విద్య విషయంలో రామారావుగారు చేసిన వాగ్దానాలు, 1983లో వారు అధికారంలో ఉండగానూ, అటు తరువాత ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ కూడా విద్యను అమ్ముకుంటామా అని చెప్పి, గవర్నరుగారి ప్రసంగంలో మాత్రం ఉన్నత విద్య నుంచి ప్రభుత్వం వెనుకకు తప్పుకోవాలని అనుకోవడం సరియైనది కాదని, దానిని పునరాలోచించమని చెప్పి మా పార్టీ రామారావుగారిని కోరుతోంది. ఇంక సంక్షేమ పథకాల విషయానికి వస్తే, ఈ సంక్షేమ పథకాలు దండగ, దండగ మారి పథకాలు అని చెప్పి ఒక ప్రచారం జరుగుతోంది. అందులో ముఖ్యంగా బియ్యాన్ని గురించి. సంక్షేమ కార్యక్రమాలు కూడా అభివృద్ధి కార్యక్రమాలలో ఒక భాగమే తప్ప అందుకు భిన్నమైనవి కావు. పొట్టనిండా తిండి ఉంటేనే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. అందుచేత బియ్యం కార్యక్రమం దండగ కార్యక్రమం, సంక్షేమ కార్యక్రమం కాదని చెప్పడం ఏమాత్రం సబబు కాదని మా పార్టీ భావిస్తోంది. ఇక్కడ ఉన్న కాంగ్రెసు పార్టీ అటు వైపు ఉన్నపుడు దానిని దండగ మారి పథకం అని దండకం చదివి చదివి, తిరిగి అధికారం కోల్పోతామేమోననుకున్న చివరి దశలో, భయంతో మొదట తాము చెప్పిన మాటలకు భిన్నంగా 10 కె.జి. బియ్యం ఉచితంగా ఇస్తామని చెప్పడం అనేది తిరిగి అధికారంలోకి వద్దామనే ఆశతో చెప్పడమే. అయితే ప్రజలు దానిని విశ్వసించక వారికి సరియైన గుణపాఠమే చెప్పారు. కాబట్టి సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు ఇవ్వడం అనేది సామాజికమైన న్యాయమని,

పరోక్షంగా ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని మా పార్టీ భావిస్తోంది. సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి ఏమి చేయాలి, ఏ పద్ధతులు అవలంభించాలి అనే విషయంలో మా పార్టీ కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకుంది.

కాంగ్రెసు-ఐ ప్రభుత్వం పోతూ, ఖాళీ ఖజానా అప్పచెప్పింది. 9వ శాసన సభలో రోశయ్యగారు తెలుగు దేశం ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని అప్పుల పాలు చేసిందని, రు.500 కోట్ల లోటుతో మాకు అప్పచెప్పారని చెప్పారు. కాని ఈవాళ వారు చేసింది ఏమిటంటే, రు. 1,500 కోట్ల లోటు బడ్జెటులో ఏ రకంగా నూ చర్చించకుండానే, బడ్జెట్ యొక్క ఆమోదం పొందకుండానే, రు. 650 కోట్లు ఖర్చు పెట్టారు. రు. 650 కోట్లు, అంతకుపూర్వం ఉన్న రు. 250 కోట్లు, మొత్తం రు. 900 కోట్ల ఖజానాలోటుతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వారు అప్పచెప్పారు. ఈ వనరులు ఎలా సమకూర్చుకోవాలి. అప్పుడు ఆ రోజున రోశయ్యగారు చాలా పెద్ద మాటలు ఫైనాన్స్ మినిస్టర్‌గా చెప్పారు. రు. 500 కోట్లు మాకు అప్పజెబితే అది పూడ్చుకుంటూ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నారు. కానీ వారు చేసిందేమిటి? రు. 1500 కోట్లు ఏ బడ్జెట్‌లో చేర్చకుండా రు. 650 కోట్లు ఖర్చుపెట్టి అంతకుపూర్వం ఉన్న లోటు బడ్జెట్ రు. 900 కోట్లతో అప్పజెప్పారు. దానితో సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలుపరచాలి, ప్రభుత్వం అంతకుముందు ప్రకటించిన విధానాలకు భిన్నంగా పోకుండా ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ఎలా పాల్గొనాలి అనే విషయాలకుగాను స్పష్టంగా మేము సూచనలు చేయదలచుకున్నాము. సామాన్య ప్రజలపైన పన్నుల భారం పడకుండా ఈ లోటును పూడ్చగలగడానికి ప్రధానమయిన సూచనలు చేస్తాము. ముఖ్యంగా భూసంస్కరణలు చాలా కీలకమయినవి. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో చాలా కీలకమయినది. అంతకుపూర్వం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సీలింగ్ చట్టంలో ఉన్న లోటుపాట్లు, దానికి హైకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా అది సరయినది కాదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం, సీలింగ్ చట్టానికి సవరణలు తీసుకురావడంద్వారా ఏడు లక్షల ఎకరాల మిగులు భూమి ఇక్కడ దొరుకుతుందని ఒక లెక్క. గత సంవత్సరం 9వ శాసనసభలోనేను మిగులు భూముల గురించి మాట్లాడిన సందర్భంలో ఒక లెక్క ఇచ్చాను. ఈ దేశంలో ఉన్న అనేక మంది మేధావులతో ఐ.ఏ.ఎస్. అధికారులతోసహా కూర్చుంటే వారి లెక్కల ప్రకారం పదహారు లక్షల ఎకరాల పొలం ఉందని అన్నారు. ఈ విషయాన్ని గురించి ఒక్కమాట కూడా తడవ లేదు కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించాలని నా విజ్ఞప్తి. హోమ్ శాఖా మాత్యులు నక్సలైట్ల విషయం గురించి మాట్లాడుతూ అది అరికట్టాలంటే సామాజిక పరమయిన న్యాయం సామాన్య మానవునికి కలిగినప్పుడే సాధ్యమవుతుంది, అది ప్రభుత్వ భూములుకానీ లేదా భూస్వాముల భూములు పంచడం ద్వారా సామాన్యులు ఆత్మగౌరవంతో బ్రతకడానికి ఉపయోగపడే ఈ రకమయిన హింసాపూరితమయిన ఉద్యమం అగిపోవడానికి తోడ్పడుతుందని వారు అన్న మాట నూటికి నూరుపాళ్ళు కరెక్టు. ఏడు లక్షల ఎకరాల సైపేలుకు భూమి ఉంటుందని మా అభిప్రాయం. ఈ 7 లక్షల ఎకరాలను బయటకు లాగి పంచితే ఒక కుటుంబానికి

రెండున్నర ఎకరాల చొప్పున ౩ లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ఉపయోగపడ్తుంది. అధిక ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఆ విధంగా బియ్యం సంక్షేమ పథకానికి తోడ్పడుతుంది. ఈ విషయంలో మేము ఇచ్చే సలహాలను ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇదివరకు సీలింగ్ చట్టానికిలోబడి భూస్వాముల నుండి స్వాధీనం చేసిన భూమినికూడా ప్రభుత్వం పంచలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆనాడు చిత్తశుద్ధి లేదు. ఈ విషయంలో మేము బినామీ ట్రాన్సాక్షన్స్ ఎలా జరిగాయని చెప్పడం జరిగింది. ఒక మంత్రి ఎలా తప్పించుకున్నారు అనేది అప్పుడు ముఖ్యమంత్రి జానార్ధనరెడ్డిగారు ఉన్నప్పుడు చెప్పాము. ఆయన ౨౦ రోజులలో పరిష్కరిస్తామని పరిష్కరించలేదు. కాబట్టి అలాంటి భూమిని పేద ప్రజలకు పంచిపెట్టాలని మా పార్టీ చెబుతోంది. సరెండర్ చేసిన భూములు కాకుండా ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాలు భూస్వాముల స్వాధీనంలో ఉన్నాయి. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో మాతోపాటు ఇప్పుడు మంత్రిగా ఉన్న దేవేందర్‌గౌడ్ ఒక సదస్సుకు హాజరు అయ్యారు. ఆనాడు మాపార్టీ సర్వే నంబర్లతోసహా అన్ని లెక్కలతో ఇచ్చింది. అలాంటి లక్షలాది ఎకరాలను పంచడంద్వారా భూమిలేని నిరుపేదలకు, హరిజనులకు, గిరిజనులకు, వెనకబడిన వర్గాలకు ఉపయోగపడి ఆత్మగౌరవంతో జీవించడానికి, అధిక ఉత్పత్తికి తోడ్పడడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి ఉపయోగపడ్తుందని మాపార్టీ అభిప్రాయం. ఇక పెండింగ్ ప్రాజెక్ట్‌ల విషయంలో మేము ఒక మాట ౯వ శాసనసభలో చెప్పాము. నిజంగా నదీ జలాల విషయంలో రామారావు ప్రభుత్వం ఏర్పడిన తువాతనే దీనికి సరయిన కొన్ని నిర్వచనాలు చెప్పడమేకాకుండా దానికి అవసరమయిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఉదాహరణకి తెలుగుగంగ పథకం కాంగ్రెస్ వారు మాదేఅని అన్నారు, కానీ వారు దానికి ఏమీ చేయలేదు. రామారావు ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలుగుగంగ పథకానికి ఒక స్వరూపం ఇచ్చి ఆనాడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని తీసుకువచ్చి శంకుస్థాపన చేయించారు. ఈ తెలుగుగంగ పథకం ద్వారా ఇక్కడ రాయలసీమలో ఉన్నవారికి నీరు అందించడమేకాకుండా మద్రాసు పట్టణానికి మంచినీరు అందించే కీలకమయిన పథకం. కానీ ఈ రోజు నాకెదుర్గా ఉన్న (కాంగ్రెస్‌వారు) నా మిత్రులు 'అష్యూర్డ్ వాటర్, అష్యూర్డ్ వాటర్అని' పేరుపెట్టి ఆ పథకం ముందుపడకుండా, కేంద్ర ప్రభుత్వంలో వారిపార్టీనే అధికారంలో ఉన్నాకూడా కనీసం పర్మిషన్ ఇవ్వకుండాచేసి ఈనాడు ౨,౦౦౦ సంవత్సరం వస్తున్నా ఇప్పటికీ దాని గురించి పట్టించుకోకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అంటున్నాను. ఏమయినా, సరయిన పరిస్థితిలో రాయలసీమకు నీరు కావాలనే పథకాన్ని రూపొందించిన ఘనత రామారావుగారిదే. పోయిన శాసనసభలో పెండింగ్ ప్రాజెక్ట్‌ల విషయంలో చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంగా నేనుకూడా మాట్లాడాను. రాయలసీమ గురించి 'రాయలు ఏలిన సీమ, రతనాల సీమఅని' కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ఒక మాట చెబితే, అయ్యా, రాయలు ఏలిన సీమ రతనాల సీమ కావచ్చు. దానికి మీరు ఈ రోజు రాళ్ళు తప్ప ఏమీ మిగల్చలేదని నేను ఆ రోజు అన్నాను. ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. ఆనాడు రాయలసీమకి నీరు ఇస్తే వద్దన్నారు. రాయలసీమకు చెందినవారు ఉన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు కోస్తా జిల్లాలకు సంబంధించిన వారు ఉన్నారు. నలుగురు ముఖ్యమంత్రులు తెలంగాణా జిల్లాలకు సంబంధించిన వారు ఉన్నారు. ఈ వెనకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని అభివృద్ధి చేయడంలో మాటలు చెప్పడమేతప్ప ఏనాడూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదు. శ్రీశైలం

లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, హంద్రీ-నీవ, సుజల-స్రవంతి,
గాలేరు, నగరి వగైరా ప్రాజెక్టులను బయటకులాగిన ఘనత తెలుగుదేశ ప్రభుత్వానిదని
ఆనాడు నేను చెప్పాను. కాంగ్రెస్ సభ్యులు ఆనాడు ప్రశాంతంగా విన్నారు. ఈనాడు
మనందరం కలిసి రాష్ట్ర ప్రగతి గురించి ఆలోచించాలి. కాంగ్రెస్ సభ్యులు నా
అభిప్రాయంతో ఏకీభవిస్తారని అనుకుంటున్నాను. కీలకమయిన పెండింగ్ ప్రాజెక్టుల పట్ల
ప్రభుత్వం ఒక నిర్దిష్టమయిన వైఖరి అవలంభించాలనే, అందుకు రాయలసీమ ప్రజలు
ముందుగా కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వడంఅనేది కాదు, ఇలాంటి సమస్యలను
వెలికిలాగి బయటకు తీసుకువచ్చింది రామారావుగారేఅని రాయలసీమవారు ఎక్కువ ఓట్లు
వేసి గెలిపించారు అని నా అభిప్రాయం. అవసరమయిన నిధులు ఎలా సమాకూర్చుకోవాలి
అనేది సహజం. ఈ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంలో మేము సూచనలు
చేయదలచుకున్నాము. రైతాంగం దగ్గర బాండ్లరూపంలో డబ్బులు వసూలు చేయవచ్చు.
తప్పనిసరిగా ప్రజలు సహకరిస్తారని నా నమ్మకం. తెలుగుదేశం పార్టీ చొరవ తీసుకొని
రామారావుగారు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు క్రింద పులిచింతల ప్రాజెక్టుకి ఏదయితే
శంఖుస్థాపన చేశారో, దానికి వారే పూనుకుంటే మేము బాండ్ల ద్వారా డబ్బులు ఇస్తామని
చెప్పి తెలుగుదేశంపార్టీ, కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు), భారతీయ కమ్యూనిస్టు
అన్నిపార్టీలు ఆ రకమయిన స్పష్టమయిన హామీలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఆ
విధంగా విశ్వాసం కల్పించారు. కానీ కాంగ్రెస్‌వారు కలిగించలేకపోయారు. అందుకే 10
కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని కాంగ్రెస్‌వారు అంటే ఎలా నమ్మలేదో వారిమీద
ప్రజలకు ఉన్న విశ్వాసం తెలుస్తుంది. కాబట్టి ప్రజల విశ్వాసాన్ని బయటకు లాగినవారు
వీరుకావున రైతుల నుండి బాండ్ల రూపంలో డబ్బులు వసూలు చేసి ఇలాంటి ప్రాజెక్టులు
పూర్తి చేయాలని సూచిస్తున్నాము. అంతే కాదు, యింకా కొన్ని విషయాలు వెలుగులోనికి 10·40
రావటువంటివి గవర్నర్‌గారి ప్రసంగంలో చోటు చేసుకొంటాయి అనుకొన్నాము, అవి రాలేదు.
ఈ రోజు రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్య పెండింగ్ ప్రాజెక్టులు. శ్రీరామ సాగర్ ప్రాజెక్టు
రెండవ దశకి కూడా రామారావుగారి ప్రభుత్వం గట్టిగా పోట్లాడింది. తరువాత, శ్రీ కోట్ల
విజయభాస్కర రెడ్డిగారు తాము పర్మిషన్ సంపాదించామని అన్నారు. రెండవ దశలో కేవలం
70 కి.మీ. కాలువ త్రవ్వినట్లయితే నల్గొండ జిల్లాలో ఒక లక్షన్నర ఎకరాలు, ఖమ్మం
జిల్లాలో 70 వేల ఎకరాలు, వరంగల్ జిల్లాలో 20 వేల ఎకరాలు సుమారు రెండున్నర
లక్షల ఎకరాలకు ఉపయోగ పడి కరువుకి గురి కాకుండా రాష్ట్రాన్ని కాపాడుతుంది. ఈ
పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో శ్రీ రామారావుగారు వంశధార పై ఒక ఒడంబడిక
కుదుర్చుకొని వచ్చారు. గత అయిదేండ్లలో కాంగ్రెస్ వారు చేయ లేని దానిని
రామారావుగారు చేశారు. అదే విధంగా ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి అధికోత్పత్తిని
సాధించాలి. వ్యవసాయ రంగంలో రైతాంగం బాగుంటేనే పరిశ్రమలు బాగుంటాయి.
అందుకని కీలకమైన ఈ ప్రాజెక్టుల విషయంలో చొరవ తీసుకోవాలని మా పార్టీ తరఫున
సూచిస్తున్నాను. ఆ విషయాలు ఈ ప్రసంగంలో చోటు చేసుకోలేదు. అదే విధంగా అనేక
పరిశ్రమలు మూల పడ్డాయి. భారత దేశం మొత్తంలో రెండు లక్షల అరవై వేల
పరిశ్రమలు మూత పడగా అందులో 30 వేలు మన రాష్ట్రంలోనివే. ఈ పరిశ్రమలను
తెరిచేందుకు, రోడ్డున పడ్డ కార్మికులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు

తీసుకోవాలని కోరుతున్నాను. నేను మొదటే చెప్పాను. ఈ తెలుగు దేశం ప్రభుత్వం కేవలం కిలో బియ్యం రెండు రూపాయల పథకం పేరుతోనే కాకుండా అనేక ముఖ్యమైన కార్యక్రమాలు గతంలో చేసిందన్న విశ్వాసం ప్రజలలో ఉన్నందుకే తిరిగి అధికారంలోకి వచ్చింది. గతంలో ఆల్విన్ పరిశ్రమ నష్టాలలో నడుస్తున్న సందర్భంలో తిరిగి లాభాల వైపు పయనించేటట్లు తీర్చి దిద్దిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని చెపుతున్నాను. అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో వచ్చిన నష్టాలనుంచి బయటకు పడవేసేందుకు తీసుకొన్న చర్యల ఘనత కూడా రామారావు గారికే దక్కుతుందని చెపుతున్నాను. తెలుగు దేశం హయాంలో కేవలం ఒక్క పైసా చార్జీ పెంచితే కాంగ్రెస్ ముఖ్య మంత్రులతో సహా ఆ రోజు అందరు ధర్నాలు చేశారు. కానీ కాంగ్రెస్ వారు వచ్చిన తరువాత ఒకటికి మూడు రేట్లు పెంచినా నష్టాలలోనుంచి బయటకు రాలేదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఇలాంటి కీలకమైన విషయాలలోను కీలకమైన పరిశ్రమల విషయాలలోను ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమలను ప్రయివేటు పరంగా అప్పజెప్పకూడదని మా పార్టీ అభిప్రాయంగా చెప్తున్నాను.

అలాగే ఆంధ్ర ప్రదేశ్ స్టీల్స్ పరిశ్రమ ఉంది. ఖమ్మంలో 600 కోట్ల రూపాయల నష్టము వచ్చింది. ఆ రోజులలో రామారావుగారు ప్రయివేటు వారికి ఇస్తామన్నారు, మేము వద్దని చెప్పాము, ఆ సంస్థలాభాల వైపు పయనించే తరుణంలో కాంగ్రెస్ వారు తిరిగి అధికారంలోకి రాగా మరల నష్టాలలోకి పోయింది. ఇలాంటి కీలకమైన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పచెబుతాం అనేది సరైనది కాదు. ప్రభుత్వ రంగం అనేది దేశానికి ప్రగతి. ఉదాహరణకు కీ.శే. పండిత జవహర్ లాల్ నెహ్రూ భారత దేశ తొలి ప్రధానిగా ఆనాడు పబ్లిక్ రంగానికి, ప్రయివేటు రంగానికి రెండింటికి సమాన మైన ప్రాధాన్యత ఇచ్చారు. క్రమ క్రమంగా కాంగ్రెస్ వారు ప్రభుత్వ రంగాన్ని దివాళా తీయించారు. ప్రతి దానిని ప్రయివేటు పరం చేయడానికి పోయారు. పండిత నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ ఉన్న దశలో ప్రభుత్వ రంగం లాభాల వైపు పయనించిన సంస్థలు ఉన్నాయి. అలాంటి వాటిని సరైన మేనేజిమెంటు లేకుండా దివాళా తీయించారు దేశ పారిశ్రామిక ప్రగతికి, ప్రభుత్వ రంగంలో ఉన్న ఏ ఒక్క దానిని ప్రయివేటు పరం చేయవద్దని మా పార్టీ సూచన. క్రొత్తగా వచ్చే పరిశ్రమలను ప్రయివేటు వారికి యివ్వాలంటే అవకాశం ఇవ్వండి. కాబట్టి పబ్లిక్ రంగ పరిశ్రమలు పునరుద్ధరించి లక్షలాది మంది కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను. విద్యా, వైద్య సంస్థలకు సంబంధించినంత వరకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో విధాన పరంగా చేశారు. ఈ రోజు వైద్యం ప్రయివేటు వారి పరం చేస్తే హరిజన, గిరిజన బలహీన వర్గాల వారికి ఇందులో ఏ రకమైన రిజర్వేషన్లు కల్పించ బడవు. అవి పూర్తిగా వ్యాపార సంస్థలై కూర్చుంటాయి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం సరిగా ఆలోచించవలసి ఉంది అని మా పార్టీ ప్రభుత్వానికి విన్నవిస్తోంది. పోతే, ఇటీవల కాలంలో ఎన్నికల సందర్భంలో వెలుగులోకి రాకుండా పోయిన కీలకమైన పరిశ్రమ ఒకటి ఉంది. మన రాష్ట్రంలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో రొయ్యల పెంపకం జరుగుతోంది. ఈ రొయ్యల పరిశ్రమకు బాక్టీరియా అనే వ్యాధి వచ్చి

తెలిపే ప్రతిపాదనపై చర్చ.
ఒక్క గుంటూరు జిల్లాలోనే రెండు వందల కోట్ల రూపాయల నష్టం వచ్చింది. దీని వల్ల సన్నకారు రైతులు వందలు కోట్ల రూపాయలు నష్ట పడ్డారు. వీరిని బయట పడేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ రొయ్యల పెంపకం వల్ల విదేశీ మారక ద్రవ్యం ఎంతో లభించేది. ఈ రైతుల విషయంలో మా పార్టీ కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తుంది. సన్న, చిన్నకారు రైతులకు ఉన్న అప్పులను రీ షెడ్యూల్ చేసి వారికి అవకాశం కల్పించి సహాయం చేయాలి. అన్నిటి కంటే ముఖ్యమైన విషయం ఏమంటే ఈ రొయ్యల పరిశ్రమ భవిష్యత్తులో ఎన్ని రోజుల దాకా వేయకుండా ఉండాల్సి వస్తుంది. దీనిని బాగు చేయడానికి ఏమైనా ఒక సైంటిఫిక్ అవగాహనతో సైంటిస్టులను పంపించి, సరైన సలహాలిచ్చి వారిని ఆదుకోవాలి.

విద్యుత్ రంగానికి వస్తే – ఇది వ్యవసాయ రంగానికి చాలా కీలకమైనది. మన రాష్ట్రములో 18 వేల పంపు సెట్లు ఉన్నాయి. 22 లక్షల ఎకరాలు దీని క్రింద సేద్యం అవుతోంది. అలాంటి విద్యుత్‌ని శ్రీ రామారావుగారి ప్రభుత్వం ఉన్న దశలో చాలా వరకు తన వాగ్దానం నిలుపుకొని 18 గంటల వరకు కరెంటు ఇచ్చారు. గత సంవత్సర పరిస్థితిని చూశాము అది కాల్పుల దాకా వచ్చింది. 13 గంటల కరెంటు ఇస్తామనీ గ్యారెంటీ ఇచ్చి కాంగ్రెస్ వారు కేవలం 6 గంటలు కూడా ఇవ్వలేక పోయారు. రైతులు 18 గంటలు కరెంటు సప్లయి చేయమని కోరుతున్నారు. కనీసం 13 గంటలైనా విద్యుత్ సరఫరా చేయాలని మా పార్టీ తరఫున సవినయంగా కోరుతున్నాను. విద్యుత్‌ని నిర్లక్ష్యం చేయకండి.

ఇక మంచి నీటి విషయానికి వస్తే 1994–95వ సంవత్సరంలో 14 జిల్లాలలో ఆరు వందల మండలాల పై చిలుకు కరువుకి గురైనాయి. ఈ రోజుకి కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో మంచి నీరు లేదు. నల్గొండ జిల్లాలో కూడా అదే పరిస్థితి ఉంది. వర్షాభావము వల్ల మంచి నీరు లేని అనేక గ్రామాలు ఉన్నాయి. కనీసం మంచి నీటి వసతులు కల్పించడం కోసం తీసుకొంటున్న చర్యల గురించి ఈ ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదు. రామారావు గారు గతములో తీసుకొన్న చర్యలు మళ్ళీ తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. ఇంతకు ముందు ప్రస్తావించిన నా మిత్రుడు అభివృద్ధి కార్యక్రమాలపైన చెప్పారు. గత సంవత్సరం 50 లక్షల రూపాయలు ఎం.ఎల్.ఎ.లకు కేటాయించారు. దానితోబాటు జె.ఆర్.వై. ఐ.జె.ఆర్.వై. పథకాల క్రింద కొన్ని రోడ్లు మంజూరు అయినవి. ఇప్పటికి జరుగుతున్నా కార్యక్రమాలపైన ఒక్క నయాపైసా బిల్లు ఇవ్వలేదని అన్నారు. ఒక నిర్మాణ వ్యయం ఎంత పెరుగుతోందో మీకు తెలియనిది కాదు. నిరుడు వంద రూపాయలకు అయ్యే పని ఈ రోజు రెండువందల రూపాయలకు గానీ కాదు. ఇప్పటికైనా జరుగుతున్న పనులను ఆపు చేయడం ఏ రకంగాను సరైనది కాదని కూడా మా పార్టీ తరఫున చెపుతున్నాను. ఇప్పుడు పక్కా విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇండ్ల విషయంలో భారత దేశంలో ఎక్కడా లేనటువంటి పద్ధతిని శ్రీ రామారావుగారు ప్రవేశపెట్టిన ఘనత తెలుగు దేశం పార్టీదేనని చెప్పడం వాస్తవం. బలహీన వర్గాల గృహనిర్మాణ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయించింది. మళ్ళీ తెలుగు దేశం హయాంలో వాటి నిర్మాణాలు ఆపు చేయుమని చెప్పారు. ఇది ఏ విధంగా సమంజసం అవుతుందో ఆలోచించండి.

(గౌరవ కాంగ్రెస్ సభ్యుల నుంచీ అభ్యంతరాలు)

ఒక్కొక్క జిల్లాలో అయిదు వేల ఇండ్లు శాంక్షన్ చేసి అప్పుడు ఎం.ఎల్.ఎ. లకు బాధ్యత లేకుండా, ప్రజా ప్రతినిధులకు బాధ్యత లేకుండా కాంగ్రెస్ వారు చెప్పినట్లు చేయమన్నారు. ఇది ఏ రకమైన న్యాయం అండి. ఆ తరువాత ఎలక్షన్ కమీషన్ అడ్డు పడితే గానీ వీరు ఆపుచేయలేరు. ఇక పోతే డబ్బుల విషయంలో ఎలా దుబారానాపాలన్నది, ఏరకంగా డబ్బులు ఆదాచేయాలన్నదాని గూర్చి చెబుతాను. ప్రభుత్వ రంగంలో అనేక దుబారా వ్యయాలను తగ్గించాలి. ఉదాహరణకు ప్రభుత్వ హయాములో నిరుద్యోగులైన రాజకీయనాయకులకు ఉద్యోగం కల్పించడం కొరకు రాజీవ్ టిక్నాలజీ మిషన్ను ఏర్పాటు చేశారు. దాని ఛైర్మన్కు క్యాబినెట్ హోదాను కల్పించారు. అయితే దాని విధులు నిధులు ఏమిటంటే సమాధానంలేదు. ఇది ఏర్పడి మూడు సంవత్సరాలు అయింది. ఛైర్మన్గారికి క్యాబినెట్ హోదా కల్పించారు తప్ప మరేంలేదు. ఆయనకొక ఆఫీసు, కారు వున్నాయి తప్ప, అది ఒక చిన్న పని కూడా చేయలేదు. అలాంటిదానిని రద్దు చేయవచ్చు. అన్ని శాఖలకు మంత్రులు వున్నారు. మరి ఈ కార్పొరేషన్లను ఎందుకు ఏర్పాటు వేయవలసి వచ్చింది? దానిని ఎందుకు అరికట్టకూడదు? ఆవిధంగా కూడా దుబారా తగ్గించవచ్చు. దానితోబాటు యింకా కొన్ని ప్రత్యామ్నాయాలు చెబుతాను, ఇప్పుడు వ్యవసాయ బోర్డు, అగ్రికల్చర్ డెవలప్మెంటు బోర్డునొకదానిని ఏర్పాటు చేశారు. కర్షకపరిషత్తుకు యిది పోటీ అని నేననుకున్నాను. కానీ అది ఏ రకంగా ఉపయోగ పడుతుంది? దానిని కూడా రద్దు చేసి సరైన డెమోక్రటిక్గా పనిచేసే ఒక సంస్థను ఏర్పాటు చేయాలి అలాగే ఇప్పుడు నేను చేసే సూచన నా సహచరులకు కొంతమందికి బాధ కలిగించవచ్చు కానీ, మంత్రులకు, శాసన సభ్యులకు పెంచిన జీతాలలో కొంత కోత పెట్టవచ్చు. ఇలాంటి పథకాలు కొన్ని చేపట్టాలని మా అభిప్రాయం. అనవసరమైన సంస్థలను కొన్నిటిని రద్దు చేయాలని నా మనవి. రాజీవ్ టిక్నాలజీ బోర్డు, అగ్రికల్చర్ డెవలప్మెంట్ బోర్డును రద్దు చేయాలి. పంటల రూపంలో రైతుల వద్దనుంచీ వసూళ్ళు చేయాలి. కార్పొరేషన్స్కు ప్రత్యేకమైన ఛైర్మన్లు అవసరం లేదని మా అభిప్రాయం ఈ విధానాల ద్వారా అవసరమైన డబ్బును రాబట్టడానికి అవకాశం వుంటుంది. చివరగా సరళీకృత విధానాలు మంచి ఫలితాలిస్తాయి. కానీ ఆచరణ సాధ్యం కాదని మీరు అంటున్నారు. 1983–89 కాలంలో టి.డి.పి. అనుసరించిన విధానాలు సరైనవే, ఆ తరువాత కాలంలో అనుసరించిన ఆర్థిక ప్రక్రియలు సరిగా లేవని, అందువల్లనే యిప్పుడు తమకు విజయం లభించిందని చెప్పుకున్నారు. మరి యిప్పుడు యిలా అనడం పరస్పర వైరుధ్యం కాదా? సరళీకృత ఆర్థిక విధానములు ఉపయోగపడలేదు, అందుకే ప్రజలు తిరస్కరించారు. నూతన పారిశ్రామిక ఆర్థిక విధానాల విషయంలో ఈ శాసన సభలో చర్చ జరిగినప్పుడు ఈ శాసన సభయొక్క అనుమతి లేకుండా మేము చేయమని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు గుడ్డిగా సంతకం ఎందుకు చేసింది పార్లమెంటులో చర్చ జరుగుతోందని. కాబట్టి తిరిగి ఈ సరళీకృత ఆర్థిక విధానాలను అనుసరిస్తే దేశానికి నష్టదాయకమని చెప్పిన వాళ్ళలో నాడు ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ కూడా వుంది. మరి యిప్పుడు ఈ సరళీకృత ఆర్థిక విధానాల మధ్య పోటీ అంటున్నారు. ఒక మాటడుగుతున్నాను. సమానుల మధ్య పోటీ బాగుంటుందిగానీ, కారులో పోయేవాడికీ, నడచి వెళ్ళే వాడికీ మధ్య పోటీ ఏమిటండీ? విమానంలో పోయేవారికీ, కారులో పోయేవారికీ మధ్య పోటీ ఏమిటి? ఎక్కడా

ఈ పోటీ పోసగదు. సరళీకృత ఆర్థిక విధానం అంటే కొత్త పరిశ్రమలు కావాలిగానీ, పోటీకాదు. ఈ విధానం పేరుతో, నూతన పారిశ్రామిక విధానాల పేరుతో ఈ దేశాన్ని అధోగతికి నడిపించింది కేంద్ర ప్రభుత్వం. 9వ ఫైనాన్స్ కమీషను ఈ రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అందుకోసం టి.డి.పి. ఒక దశలో ప్రయత్నం చేసింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు, దానితోబాటు కావలసిన నిధులమీద యిదివరకు ప్రయత్నం చేసింది. మరి యిప్పుడది కొరవడింది. దానిని పునరుద్ధరించాలి. భారతదేశంలో అంతర్భాగము మన రాష్ట్రం. కేంద్రం అనుసరించే మంచి, చెడు ఫలితాలు తప్పనిసరిగా రాష్ట్రాలమీద పడుతుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం అనుసరించిన తప్పుడు రాజకీయ ఆర్థిక విధానాలవల్ల, దేశం సంక్షోభంలో పడిందనీ, దానికి వ్యతిరేకంగా యిక్కడి ప్రజలను సమీకరించి వనరులను రాబట్టుకోవాలనీ అన్నారు. మరిప్పుడు ఆ సరళీకృత ఆర్థిక విధానాలు మంచివి అనడం సమంజసం కాదు. ఈ విషయంలో టి.డి.పి.వారు మళ్ళీ ఆలోచించాలని మనవి చేస్తున్నాను. కీలకమైన విషయాలలో యిదివరలో ఏవిధంగా ప్రజాస్వామిక విధానాలను అనుసరించారో, ఆ విధంగానే యిక ముందుకూడా అనుసరించాలని కోరుతున్నాను. ఒకప్పుడు కీలక విషయాలలో యునానిమస్‌గా తీర్మానము చేద్దామని ప్రతిపక్ష నాయకుడిగా రామారావుగారు చెప్పారు, నిధులు రాబట్టే విషయంలో సహకరిస్తామన్నారు. ఈవేళ కూడా మేమొక సూచన చేస్తున్నాము. ప్రతిపక్షంగా వున్న కాంగ్రెసును కూడా మీరు పరిగణనలోకి తీసుకోండి, కేంద్ర ప్రభుత్వంనుండి అవసరమైన నిధులు రాబట్టడంలో, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా సమీకరించడంలో తోడ్పాటు తీసుకోవాలి, అందుకు మేమంతా మీకు సహకరిస్తామని చెపు తున్నాను. మిత్రపక్షాలంటే మేమేదో అప్రియమైన మాటలు చెబుతామన్నది కాదు. నిజం ఎంత నిష్ఠూరమైనా మీరు వినండి. వాస్తవాలను మేము చెబుతున్నాం. పరోక్షంగా ఒకటి, ఎదురుగా ఒకటీ చెప్పడంకాదు. మద్యపానం అన్నది ఒక కీలకమైన సమస్య. దానిని అమలు పరచడం అంటే ఒక భగీరథ ప్రయత్నం. గంగను తీసుకు వచ్చినట్లే. అందుకని అన్ని పార్టీలవారి సహకారం, ముఖ్యంగా ఆడవాళ్ళ సహాయం తీసుకోవాలి, గ్రామ స్థాయిలోనూ, ఆయా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలి. ప్రచారం బాగా చేయాలి. కమిటీలకు చట్టబద్ధత కల్పించాలి. లేకపోతే దొంగసారా వెలికి తీయలేరు. ఇకపోతే బియ్యానికి సంబంధించినంతవరకు కార్డుల ఏరివేత చేయాలి. అంటే బోగస్‌కార్డుల ఏరివేత. ఈ విషయంలో కొన్ని అన్యాయాలు జరుగుతున్నాయి. అర్హులైన వారికి కార్డులు వుండాలి. కొన్నిసార్లు గేదె వుందనో, బర్రెవుందనో కార్డులను తీసి వేస్తున్నారు. అయితే యిందులో నిజంగా అవసరమైన వారికి కార్డులు లేకుండా పోయే అవకాశాలు వున్నాయి. అలా జరుగకుండా బాధ్యతగా ఈ ఏరివేత కార్యక్రమం జరిపి అర్హులకు కార్డులనివ్వాలి. ఈ విషయంలో అశోకగజపతిరాజుగారు కూడా మా తీర్మానానికి అంగీ కరించారు. 10 సంవత్సరాల క్రితం 600 రూపాయల ఆదాయం ప్రమాణికం, ఇప్పుడదే 1200 రూపాయలు అయింది. కనుక కనీసం 1000 రూపాయల ఆదాయంగా ప్రమాణీ కరిస్తే బాగుంటుంది. దీనివల్ల సన్నకారు రైతులకు సరైన ఉపయోగం ఏర్పడుతుంది.

వారు 35, 40 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. రాష్ట్రంలో 70 వేల పోస్టులు వున్నాయి. మరి ఈ నిరుద్యోగులందరికీ అవకాశం కల్పించాలి. పాఠశాలలలో ఉద్యోగుల నియామకం చేయాలి. ప్రస్తుతం టీచర్స్ లేక చాలా యిబ్బందిగా వుంది. కనుక నియామకాలు చేయవలసిన అవసరం వుంది. నేను అడిగినటువంటి విషయాలు ప్రధానంగా మరొక్కసారి తెలుగుదేశం పార్టీ మిత్రులను, రాష్ట్ర పార్టీ అధినేత, ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి అయినటువంటి శ్రీ రామారావుగారికి మరొక్కసారి సూచన ఏమిటంటే మీరు ఏ విధానం అయితే చెప్పారో, దానికి ఏ ప్రక్కకు కూడ జరగవద్దు అని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, వైద్యం, పరిశ్రమలు ఇలాంటి ప్రభుత్వరంగ సంస్థలలో ప్రైవేటీకరణ వైపు పోవుట సరైనది కాదు అని మరొక్కసారి ఆలోచించమని చెప్పి విజ్ఞప్తి చేస్తూ నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

**Mr. Speaker:- Now the House is adjourned for 10 minutes for Tea Break. (House adjourned at 11-03 a.m.).**

శాసన సభ టీ బ్రేక్ అనంతరం తిరిగి సమావేశమైనది. (సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

శ్రీ కే. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము మీద అభినందనలు తెలియజేయటానికి నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారి ఉపన్యాసము మీద నిన్న సాయంత్రము లోగా ఏమైనా అమెండ్‌మెంట్స్ వుంటే పంపవలసి వుంది. కాని ఇంతవరకు ఎటువంటి అమెండ్‌మెంట్స్ కాంగ్రెసు వారి నుండి గాని, మిత్రపక్షాల వారి నుండి గాని రాలేదు (సబ్జెక్టుటు కరెక్షన్) ఈ గవర్నరుగారి ప్రసంగాన్ని అందరూ ఎటువంటి అమెండ్‌మెంట్స్ లేకుండా, ఈవాళ పాలసీ డిసిషన్స్ అన్నీ సరియైనవేనని అందరు ఏకీభవిస్తారని నాతాలూకు అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. గవర్నరుగారి పాలసీ స్టేట్‌మెంట్ చక్కగా వుంది. మా తాలూకు సభ్యులు చంద్రశేఖర్ రావుగారు మూవ్ చేసారు. అదేవిధంగా సీతాదేవిగారు సెకండ్ చేశారు. 1983-89 సంవత్సరములో తెలుగు దేశం ప్రభుత్వంలో చేసిన అనేక పథకాలు బాగున్నాయి కాబట్టి, మరల ఈవాళ అధికారానికి రావడం జరిగిందని గవర్నరుగారు తెలిపినటువంటి విషయం. అందుకు నేను ఏకీభవిస్తున్నాను. 1983-89లో ఈ రాష్ట్రములో అనేక సంక్షేమ పథకాలు చేపట్టారు. రాజ్యాంగాన్ని పరిశీలించినచో డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ వుంటాయి. మీకు కూడా తెలుసు. డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ సాధారణ పరిస్థితులలో చేపట్టవలసి వుంటుంది. 1983కు ముందు ఎన్‌ఫోర్సిబిలిటీ కోర్టులో లేకపోవడంవల్ల, ప్రభుత్వము ఈ సంక్షేమ పథకాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వకుండా, డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ మీద ప్రయత్నం చేయడం అందరికి తెలుసు. ఆ రోజు చక్కని కార్యక్రమాలు అందించడంవల్ల, మ్యాండేట్ ఆఫ్‌ది పీపుల్ చూస్తే, ఎంతో చక్కగా ఇంత మందిని గెలిపించారంటే, తెలుగు దేశం ప్రభుత్వము మాత్రమే చక్కని కార్యక్రమాలను అందిస్తుందని ఆంధ్ర ప్రజానీకము అభిప్రాయం పడిందనేది మీద్వారా తెలియజేస్తున్నాను. రెండు రూపాయలకు కే.జీ. బియ్యం కాని, పక్కా ఇండ్ల నిర్మాణ కార్యక్రమం కాని, పెన్షన్ విధానములో కానీ, అదేవిధంగా అనేక

సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, – మీకు తెలుసు, ప్రభుత్వపరంగా కూడా మాండలిక విధానాన్ని చేపట్టడం జరిగింది. ప్రజల ముందుకు పరిపాలనా విధానాన్ని తీసుకొని వెళ్లడం ఆ రోజే చేయడం జరిగింది. అదే విధంగా కోపరేటివ్స్‌కి సంబంధించి 11·2:
నంతవరకు సింగిల్ విండో సిస్టమ్‌ను ఆవేళ ఎడాప్ట్ చేయడం జరిగింది. అదే విధంగా ఉ. మనము చూసినప్పుడు విద్య గురించి ఆవేళ ఎన్నో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్.సి., ఎస్.టిల కోసం, బి.సీల కోసమని చెప్పి ఈ రాష్ట్రములో అమలు చేయడం జరిగింది. గురుకుల పాఠశాలల వల్ల చక్కని ప్రయోజనాలు ఎస్.సి., ఎస్.టి., బి.సీలకు కలుగుతాయనేటటువంటి అభిప్రాయాన్ని కలిగించడం మీకు తెలుసు అని చెప్పి ఈ సందర్భముగా తెలియజేసుకుంటున్నాను. ఆవేళ విడో పెన్షన్స్ కానివ్వండి, అగ్రికల్చరల్ పెన్షన్స్ కానివ్వండి, ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ కానివ్వండి టేకప్ చేయడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి తీసుకున్నటువంటి డెసిషన్స్ కానివ్వండి, సంక్షేమ పథకాలు కానివ్వండి, పేదలకు కావలసినటువంటి విధానాలు కానివ్వండి, అదే విధంగా పరిపాలనలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెనెన్స్ కానివ్వండి ఆవేళ ఎంత చక్కగా చేశారో మీకు తెలుసు. హైదరాబాదులో ఎప్పుడూ కూడా మతకలహాలు ఉండేవి. అటువంటి సందర్భములో ఏడు సంవత్సరాలపాటు ఎటువంటి మతకలహం లేకుండా చూడడం జరిగింది. లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ చాలా ఇంపార్టెంట్. దాని కోసమని చెప్పి పొలిటికలైజేషన్, క్రిమినలైజేషన్ అనే విధానాలు లేకుండా చక్కగా పరిపాలనా విధానాన్ని ఇచ్చారు. పోలీసుకు కూడా ఒక కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలనే ఉద్దేశముతో అన్నగారు చర్యలు తీసుకున్నటువంటి సంగతి మీకు తెలుసు. ఆనాడు 1983 ముందు ఈ రాష్ట్రములో కేవలం 45 వేల పక్కా ఇళ్లే కట్టారు. ఎందుకంటే నేను సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా చేసినాను. ఆవేళ ప్రభుత్వం ఇచ్చినటువంటి అంకెలను మనము దృష్టిలో పెట్టుకుంటే కేవలం 45 వేల పక్కా ఇళ్ళు కట్టడం జరిగింది తెలుగు దేశం వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం లక్షన్నర ఇళ్ళు మేము కడతాము అనే విధానం తీసుకొని ఆవేళ ఇళ్ళు కట్టే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఆ విషయం పార్లమెంటులో తెలియచెప్పారు. పక్కా ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రథమంగా ఉంది, చాలా బాగా చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. మన రాష్ట్రం ప్రథమ స్థానం సంపాదించడం జరిగిందని నేను ఈ సందర్భముగా మీకు మనవిచేస్తున్నాను. అదే విధంగా రైతాంగానికి సంబంధించినంతవరకు మీకు తెలుసు. కేవలం యాభై రూపాయలకే హార్స్ పవర్ ఇవ్వడం జరిగింది. కోఆపరేటివ్ లోన్స్‌కి సంబంధించినటువంటి విధానం చూసినప్పుడు ఆవేళ కొంతవరకు పెర్సంటేజీలో మనము వేవ్ చేయడం జరిగింది. అదేకాకుండా వారు టైములో కట్టినప్పుడు 5 శాతం రిబేట్ కూడా ఇవ్వడం జరిగింది. ఇటువంటివి అనేక పథకాలు చేపట్టాము అనేటటువంటిది తెలుసు. ఆ ప్రజానీకం మొన్నటి ఎలక్షన్స్‌లో అన్నగారు రావాలని, అన్నగారు వచ్చినప్పుడే ఈ రాష్ట్రములో ఏదయినా సంక్షేమ పథకం జరుగుతుందన్న ఉద్దేశముతో ప్రజలు మనకు ఎంతో క్లియర్‌గా మేండేట్ ఇవ్వడం జరిగిందని మీ ద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా ఈవేళ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం ఇస్యూస్ మీద ఓట్లు వేయడం జరిగింది. ఈవేళ మనము గమనించినప్పుడు పేద ప్రజానీకానికి రెండు రూపాయలకు కిలో బియ్యం కార్యక్రమం కావాలని తెలియచెప్పే విధానం మొన్ననే ఆంధ్ర

యూనివర్శిటీ వారు ఒక సోషియో ఎకనామిక్ లాంటి కండక్ట్ చేయడం జరిగింది. కండక్ట్ చేసేటప్పుడు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు ఏమన్నారు అంటే 2500.కేలరీస్ ప్రతి ఒక్కరికి అవసరం ఉంటుందని తెలియచెప్పడం జరిగింది. మన తాలూకు విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదవరి, కృష్ణా జిల్లాలలో ఈ సర్వే కండక్ట్ చేసేటప్పుడు ఈ పేర్ళికి కూడా సుమారు 35 శాతం వరకు 2500 కేలరీస్ బలాన్ని చేకూర్చేటటువంటి పౌష్టిక ఆహారం కూడా చాలా మందికి రావడం లేదని అవగాహనకు వచ్చారు అన్న విషయం ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అటువంటి సందర్భములో కిలో రెండు రూపాయల బియ్యం కార్యక్రమం అనేది చాలా అవసరం అనేటటువంటిది అన్నగారు ఆనాడు నిర్ణయించి ఒక పార్టీ కార్యక్రమంగా చేయడమే కాకుండా, ఈవేళ అధికారంలోకి వచ్చిన తరువాత సబ్సిడీ అనేది సూమరు మూడున్నర రూపాయల ప్రైవేటుకు ఇవ్వవలసి వచ్చినప్పుడు ఆ కార్యక్రమాన్ని అమలుచేయడములో ఇది అందరూ కోరిన విధానమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం అన్నది సంతోషదాయకమైన విషయం. ఎందుకంటే 47 సంవత్సరాలు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కూడా పౌష్టిక ఆహారం, 2500 కేలరీస్ కూడా అనేక గ్రామాల ప్రజానీకానికి, పట్టణాలలో కొన్ని వర్గాలకు ఇవ్వలేకపోతున్నాము. అటువంటి సందర్భములో ఈవేళ ఖచ్చితముగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలుచేయవలసిన అవసరం ఉందని చేస్తున్నాను. ఇదే సందర్భముగా మీ ద్వారా ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరుకునేది ఏమిటంటే ఈవేళ ముఖ్యంగా ఆలోచించి పావర్టీ లైన్‌లో ఎవరు ఉన్నారు, అటువంటి సందర్భములో పావర్టీ లైన్‌లో ఉన్న వారికి ఈ రెండు రూపాయల బియ్యం ఏ విధంగా మనము ఇవ్వాలి అనే విధానములో మనము చక్కగా అవగాహన చేసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఎందుకంటే మొన్న ఎలక్షన్స్‌లో మేము వెళ్ళినప్పుడు ఏ గ్రామానికి వెళ్ళినా అన్నగారు రెండు రూపాయల బియ్యం కార్యక్రమం ఇచ్చారు, అటువంటి పరిస్థితులలో కొత్త కార్డులు మాకు ఇవ్వాలి అని తెలియచెప్పడం జరిగింది. అటువంటి సందర్భములో ఈవేళ మన సర్వేలో 35 శాతం 2500 కేలరీస్ లేనటువంటి ఆహారం ఉంది అనేటటువంటి విధానం తేలింది. అటువంటి సందర్భములో ఎవరికి రెండు రూపాయల బియ్యం ఇవ్వాలి అనే విషయం మనము చూసి అర్హులైన వారికి, ఫోకస్‌లో ఉన్నటువంటి వారిని మనము తీసి వారికి ఇవ్వవలసిన విధానం మనం అవలంభించవలసిన అవసరం ఎంతయినా ఉందని చెప్పి నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. దీని అంతటికి కారణం మనము కాస్త ఆలోచన చేసేటప్పుడు నాకు అనిపిస్తూ ఉంటుంది – ఈనాడు దేశములో ఆర్గనైజ్, ఆనార్గనైజ్ సెక్టర్స్ ఉన్నాయి. ఏదయినా సరే పంచవర్ష ప్రణాళికలలో కాని లేకపోతే ఇంక ఏదయినా ప్రభుత్వం చేసే కార్యక్రమాల వల్ల కానీ లాభం పొందిన వారు ఎక్కువగా ఆర్గనైజ్ సెక్టర్‌లో ఉన్నారు. అటువంటి పరిస్థితిలో అనార్గనైజ్ సెక్టర్‌లో ఉన్న వారి విషయములో ప్రభుత్వం ఖచ్చితముగా చర్యలు తీసుకోవాలి. అయినప్పటికి కూడా ఏ వర్గాలకు, ఎవరికి ఇవ్వాలి అనే విధానం మనము ఖచ్చితముగా తీసుకొని ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని చెప్పి నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అన్నగారు ఎలక్షన్ టైమ్‌లో మళ్ళీ మా ప్రభుత్వం వస్తే వారికి రెండు రూపాయలకు బియ్యం ఇస్తామని చెప్పే విధానం తెలియచెప్పి ఇప్పుడు ఆ

కార్యక్రమాన్ని ప్రజానీకానికి అందివ్వడానికి ప్రయత్నం చేయడం, ఇవ్వడం చాలా సంతోష దాయకమైన విషయమని నేను ఈ సందర్భముగా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా స్త్రీలు మీ అందరికి తెలుసు, ప్రొహిబిషన్ కావాలనే విషయం తెలియజెప్పిన తరువాత మన అన్నగారు వచ్చి ఖచ్చితముగా ఈ వేళ అమలు చేయుటకు చర్యలు తీసుకున్నారు. స్త్రీలు, అదే విధంగా అనేకమంది మేధావులు ప్రొహిబిషన్ అన్నది మన రాష్ట్రములో ప్రవేశపెట్టాలి అన్న విషయములో ఏకీభవించారు. ఆ విషయములో చర్యలు తీసుకోవడం ముదావహం. అయితే ఈవేళ ఈ రెండు స్కీమ్స్ మనము టేకప్ చేయడం వల్ల సుమారు రు. 2400 కోట్ల వరకు వనరులను సమకూర్చుకోవలసిన అవసరం ఉంది. ఇదే తరుణములో మన మిత్రపక్షాల వారు తెలియచెప్పినట్లు గత ప్రభుత్వం సుమారు రు.1500 కోట్ల వరకు అప్పులు మనకు ఇచ్చింది. అటువంటి సందర్భములో రిసోర్సెస్ మొబిలైజేషన్ అనేది మనము చూసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. దాని విషయం గురించి మనము ఆలోచన చేసేటప్పుడు ఖచ్చితముగా ఈ వేళ సెంట్రల్ గవర్నమెంటు మనకు కొంత సహాయాన్ని అందించవలసి ఉంది. ఎందుకంటే ఈ ఫైనాన్సెస్ అపోర్షన్‌మెంట్ అనేది. ఫైనాన్స్ కమిషన్ ఉండి స్టేట్స్‌కి ఇచ్చేటటువంటి వనరులు, సెంటర్‌కు ఇచ్చేటటువంటి వనరుల విషయములో చర్యలు తీసుకోవడం అనేది తెలిసినటువంటి విషయమే. అటువంటి సందర్భములో ఖచ్చితముగా ఈ వేళ స్టేట్ తాలూకు బాధ్యతలు బాగా పెరిగిపోతున్నాయి. అటువంటి సందర్భములో ఖచ్చితముగా స్టేట్స్‌కి సెంటర్ లిబరల్‌గా గ్రాంట్స్ ఇవ్వడం, ఆ ఫైనాన్షియల్ రిసోర్సెస్ మొబిలైజేషన్, సెంటర్ నుంచి స్టేట్స్‌కి ఇవ్వవలసినటువంటి షేర్ సక్రమంగా ఇవ్వడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావుగారు మా ప్రభుత్వం వస్తే మేము 10 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తాము అనేటువంటి విషయం తెలియజెప్పారు. వారు ఓడిపోయినప్పుడు ఈవేళ ఆ విషయములో ఖచ్చితముగా స్టేట్ గవర్నమెంటుకి లిబరల్‌గా సహకరించాలి మన నాగేశ్వరరావుగారు తెలియచెప్పినటువంటిది, అది అంతా మనము కాలిక్యులేట్ చేస్తే సుమారు రు. 120 కోట్ల వరకు వస్తుంది. అటువంటి పరిస్థితిలో గెలిచినా ఓడినా పేదల కోసమని చెప్పి ఒక కార్యక్రమం ఇస్తామనేటటువంటి విధానం ప్రధానమంత్రి లాంటి వారు చెప్పారు కాబట్టి ఖచ్చితముగా ఈ విషయములో చర్యలు తీసుకొని మన రాష్ట్రానికి రెండు రూపాయల బియ్యం కార్యక్రమం అమలుకోసమని చెప్పి మనకు సహకరించవలసిన అవసరం ఉంది. అన్నగారు కూడా, చాలా పక్కగా గెలిచిన తరువాత ప్రధానమంత్రిగారి దగ్గరకు వెళ్ళి ఈ పరిస్థితులు అన్నీ బ్రీఫ్ చేస్తూ ఈవేళ రాష్ట్రానికి వనరులు తక్కువగా ఉన్నాయి కాబట్టి ఖచ్చితముగా స్టేట్‌కి సెంటర్ సహకరించాలనేటటువంటి విషయం తెలియచెప్పడం జరిగింది. ఈవేళ సెంటర్ ఏమి చేస్తున్నది మీకు తెలుసు. సాధారణంగా ఈ రిసోర్సెస్ మొబిలైజేషన్‌లో సర్‌ఛార్జి అని చెప్పి ఈవేళ మనకు షేర్ ఇవ్వకుండా అన్నీ ఇన్‌కమ్టాక్సు వారే తీసుకుంటున్నారు. అటువంటి తరుణములో ఖచ్చితముగా ఈ సర్‌ఛార్జి విషయములో స్టేట్ ఎపోర్షన్‌మెంట్ ఖచ్చితముగా ఇవ్వవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా, ప్రైమరీ ఎడ్యుకేషన్ కోసమని ఇందులో తీసుకోవడం చాలా సంతోష దాయకమైన విషయం. ఎందుకంటే మొన్న యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ ఛైర్మన్‌గారు వైజాగ్ వచ్చినప్పుడు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. యూనివర్శిటీ ఎడ్యుకేషన్ కంటె ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి చాలా ఇంపార్టెన్స్ ఇవ్వవలసి ఉంటుంది, అవసరం అయితే మనము యూనివర్శిటీస్‌ని మూసి అయినా సరే ప్రైమరీ ఎడ్యుకేషన్ కోసం, లిటరేట్స్‌ని చేయడం కోసం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని ఒక యూనివర్శిటీ గ్రాంట్స్ ఛైర్మన్ లాంటి వారు తెలియచెప్పారు అంటే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి చాలా ఇంపార్టెన్స్ ఇవ్వాలి. అటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం – మన ప్రభుత్వం ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి ఇంపార్టెన్స్ ఇస్తూ, ముఖ్యంగా హయ్యర్ ఎడ్యుకేషన్ గూర్చి ఆలోచన చేసేటప్పుడు సెంటర్ ఏమి చేస్తున్నది అంటే గ్రాంట్స్ ఇస్తున్నది; ఏదో అయిదు సంవత్సరాలు ఇచ్చిన తరువాత ఆ బర్డెన్ అంతా కలిపి ఆ స్టేట్ టేకప్ చేస్తుంది అనే ఉద్దేశముతో వారు ఏమి చేస్తున్నారు అంటే అయిదు సంవత్సరాలు అయిపోతుంది కాబట్టి గ్రాంట్ ఇవ్వము మీరే ఆ బర్డన్ అంతా చూడమని చెప్పి ఈవేళ హయ్యర్ ఎడ్యుకేషన్ కోసమని అటువంటి అన్ని ఫండ్స్ కలిపి స్టేట్‌కి ఇవ్వడం జరుగుతూ ఉంది. ఖచ్చితంగా యీ హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం సెంట్రల్ గవర్నమెంటు కూడా కొన్ని ఫండ్సు యివ్వవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఎందుకంటె యీరోజు హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం అనేక పే స్కేల్సు ఇన్‌క్రీజ్ చేస్తున్నాము. అటువంటి సందర్భాలలో లెక్చరర్సుకు ఎక్కువ ఫండ్సు కావాలి. సెంట్రల్ గవర్నమెంటు కూడా ఫండ్సు యివ్వవలసిన అవసరం ఎంతైనా వున్నదని తెలియచేసుకుంటున్నాను. ఒకేషనల్ ట్రయినింగు కోసం అత్యంత ప్రాధాన్యత యిస్తున్నారు అని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు, సంతోషకరమైన విషయం. ఒకేషనల్ ఎడ్యుకేషన్ చాలా అవసరం. ఇండస్ట్రీస్ – అటువంటి వాటిలో ఐటిఐ విద్యార్థులు చాలామందికి అవకాశం కలుగుతుంది. అటువంటి స్థితిలో ప్రైమరీ ఏడ్యుకేషన్, ఒకేషనల్ ట్రయినింగుకు ఎక్కువ ఇంపార్టెన్సు యివ్వడం చాలా సంతోషదాయకము. ఈరోజు ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ చేయడం, పాలసీమాటర్ వ్రాయడం జరిగింది. లిబరలైజేషన్ అనేది కేవలం ఎవరికో లాభం కలగాలని, స్పెక్యులేషన్ కోసమని వాడుకోకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా యాక్సెప్టు చేయడం జరిగింది. అందుకు గవర్నరుగారి స్పీచ్‌లో సోషల్ కమిట్‌మెంట్ కోసం, సొసైటీ కోసమని చేయడం జరిగింది. కేవలం స్పెక్యులేషన్ కొరకు, ఎవరో ప్రాఫిట్ సంపాదించడానికి అని కాదు; ధనికులకు ప్రయోజనం వుండకూడదని ఈనాడు తెలుగుదేశం విధానమని చెప్పి యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ మీకు తెలుసు; గతంలో ఆర్‌టిసిలో చాలాసార్లు నష్టాలు వస్తేదాన్ని ఎంతో డెవలప్‌చేసి, అభివృద్ధిచేసి అన్నగారి స్కీమ్‌లో లాభాలు తీసుకురావడం జరిగింది. అటువంటి సందర్భంలో యీరోజు లిబరలైజేషన్‌గాని, అదేవిధంగా యీరోజు యిటువంటి పబ్లిక్ అండర్‌టేకింగ్స్ దెబ్బతినకుండా వుండాలనే ఉద్దేశ్యం అన్నగారికి కలదు అని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం, ప్రొహిబిషన్ యివన్ని అమలు జరుగుతున్నాయి. అందుకు చాలా సంతోషం. ఏది ఏమైనప్పటికి – అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్స్ వారు యీరోజు దేశంలో ఏ ప్రణాళికల వల్ల లాభం పొందారు? అన్‌ఆర్గనైజ్డ్ సెక్టారులో పనిచేస్తున్నవారు సుమారు 2500 కాలరీస్ పొందాలని పేద వర్గాలు ప్రయత్నం చేయకపోతే యీ దేశంలో

చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయని యీసందర్భంగా మనవిచేస్తున్నాను. కాన్ఫ్లిక్ట్సులో హావ్‌నాట్స్ ముందుకు రావాలి. స్పెసిఫిక్‌గా, సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీ, రాజ్యాంగం నిర్ణయించిన సూత్రాలను అమలు వేయడానికి ప్రయత్నాలు చేయాలని అందులో ఎన్.టి. రామారావుగారు ముందుకు వస్తారని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. యీ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సందర్భంలో ప్రసంగాన్ని చాలా జాగ్రత్తగా గమనించడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగం కొత్తగా వచ్చినటువంటి ప్రభుత్వ పరంగా తన ప్రభుత్వం ఏమీ చేయబోతుందో చాలా స్పష్టంగా చెప్పే ప్రయత్నం చేశారు. కానీ, అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాదాలు తేలియజేసే ప్రతిపాదన మీద జరుగుతున్న చర్చలలో మేము అందరం పాల్గొంటున్నాం కాని మనందరి కన్నా ఎక్కువ యిబ్బంది గవర్నరుగారికి ఏర్పడి వుంటుంది. గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు వారు ఎన్నో ప్రసంగాలు చేశారు. అప్పుడు కూడా నా ప్రభుత్వం యిది చేస్తుంది, అది చేస్తుంది అని చెప్పడం జరిగింది. మళ్లీ యిప్పుడు నా ప్రభుత్వం యిది చేస్తుందని చెప్పడం తోబాటు 1983–89 వరకు వున్న ఆ ప్రభుత్వమే మంచిది అనే పద్ధతిలో చాలా బాధాకరమైన ప్రకటన చేయించడం జరిగింది. నేను ఖచ్చితంగా అనుకుంటాను, గవర్నరుగారు యీ వ్యవస్థలో, రాజ్యాంగపరంగా వున్నప్పుడు ప్రసంగం చేయవలసివుంటుంది కాబట్టి చేశారు. కానీ అందరికన్నా, యీ శాసనసభ్యులందరికన్నా, మంత్రులందరికన్నా, అధికారులందరికన్నా యీనాడు రాష్ట్రంలో రాజ్యాంగానికి హెడ్ అయిన గవర్నరుగారికి ఖచ్చితంగా బాధ కలిగింది. కాబట్టి; దానికి బాధను వ్యక్తం చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం కూడా ఒక రాజకీయ ప్రసంగంగా వున్నది. ఎన్.టి. రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక పెద్ద విప్లవాత్మకమైన మార్పు యీ రాష్ట్రంలో వచ్చిందన్నారు. ఆ విప్లవాత్మకమైన మార్పు, ఆ విప్లవం గురించి మాకు గవర్నరుగారి ప్రసంగంలో మెన్షన్ చేయడం జరిగింది. అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో అది ఏదో చెబితే బాగుంటుంది; ఇది చెప్పకుంటే బాగుండదు అనేటటువంటిది తర్జనభర్జనలు జరిగినట్లువున్నది. అంతేకాకుండా, ఇంగ్లీషు, తెలుగు వర్షన్స్ కంపేర్‌చేస్తే, ఇంగ్లీషు నుంచి తెలుగు, తెలుగు నుంచి ఇంగ్లీషుకు ట్రాన్స్‌లేషన్ చేయడం జరిగింది. అలా 10–12 సార్లు ట్రాన్స్‌లేషన్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. పదజాలంగానె, సబ్‌స్టాన్స్‌గాని, సబ్జెక్టు గాని స్పష్టంగా లేదు. తెలుగుదేశంకు బ్రహ్మాండమైనదశవున్నది. బ్రహ్మాండమైన మెజారిటీ వచ్చింది. దిశ మాత్రం లేదు; ఆ దిశ గవర్నరుగారు చాలా స్పష్టంగా చెప్పుతారని ఆశిస్తే యిది దిశలేని ప్రభుత్వమని చెప్పారు. అధ్యక్షా, గవర్నరుగారు చేసినటువంటి ప్రసంగాన్ని తెలుగులో మాకు యిచ్చిన కాపీవున్నది. మొన్ననే ప్రసంగం తరువాత చెప్పడం జరిగింది. ఇందులో పేజీలు 1,2 తరువాత 5,6 పోయి 7వ పేజీ నాలుగవ పేజీ వచ్చింది. 5 వచ్చింది; దాని తరువాత 6,7,8,9,11 తరువాత 17 వచ్చింది. తరువాత లాస్టుకు 14వ పేజీ వచ్చింది. మీకు వచ్చిన పుస్తకాలు యీవిధంగా వుండవచ్చు అనే విషయం కూడా చెప్పవచ్చు అధ్యక్షా.

నాకే కాదు, నా ప్రక్కన కూర్చున్న సభ్యునికి, కూడా యిదే విధంగా వచ్చింది. యిది కావాలని నాకు పంపించారా అని వారిది కూడా చూడడం జరిగింది. నాదే, పేపర్సు యీ విధంగా స్విచ్ చేయడం జరిగిందా? అంటే, కొన్నిటిలో పేపర్లు ప్రింటు లేకుండా వున్నాయి. అందులో గవర్నరుగారి ప్రసంగంలో యీ విధంగా వున్నది. అధికారులను ప్రభుత్వం ఏమి చేయబోతున్నది స్పష్టంగా చెప్పాలి. అధికారులు బాధ్యతా రాహిత్యంగా యీ కాపీలను దూహింపించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ కాపీలు చూడాలి. బాధ్యులైన వారిపై ఖచ్చితంగా చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రసంగాన్ని సభ్యులకు యిచ్చినప్పుడు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన అధికారుల మీద ఖచ్చితంగా చర్య తీసుకోవాలని మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో జంటనగరాలకు మంచినీరు గురించి చెప్పలేదు. 10 సంవత్సరాల నుంచి ఎన్నో సందర్భాలలో రాష్ట్ర శాసనసభలో చర్చకు వచ్చింది. తెలుగుదేశం హయాంలో రాత్రి 12 గంటలకు సభలో చర్చ జరిగిన సందర్భంలో జంటనగరాలకు మంచినీరు గురించి వారు చెప్పలేదు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా టీచర్స్ సెలక్షన్స్ అయ్యాయి-డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీల ద్వారా వాటి గురించి ఒక్క విషయం కూడా వారు చెప్పలేదు. దాన్ని ఎందుకు మెన్షన్ చేయలేదు. ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల గురించి...

**Mr. Speaker:-** I am sending this book (the book containing the Governor's Address sent by Sri Ch. Vidyasagara Rao) to the Government to verify it and to take appropriate action.

**Sri P. Ashok Gajapathi Raju:-** If that is correct, we will definitely look into it. That is why I am verifying with the other Hon'ble Members' books.

**Mr. Speaker:-** Page numbers are bungled.

**Sri P. Ashok Gajapathi Raju:-** Some copies are exclusively bungling, Sir. We will take action.

**Mr. Speaker:-** And report to the House.

**Sri P. Ashok Gajapathi Raju:-** Yes Sir. We will look into it and come to you, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నిరుద్యోగ యువకుల గురించి గాని రాష్ట్రంలో ప్రొహిబిషన్ జయప్రదంగా అమలు జరపడానికి గాని అన్ని రాజకీయ పార్టీలు

సమర్థించాయి. కాని వేలాది, లక్షలాది కుటుంబాలు బజారున పడే ప్రమాదం వున్నది. ప్రత్యామ్నాయ చర్యగా వారియొక్క ఉపాధికల్పన కోసం – వారి జీవితాలు ఏవిధంగా వుంటాయి అనే విషయంలో వారికి నమ్మకం ప్రభుత్వం కలిగిస్తుందా అనేది చెప్పలేదు. అందుకు ప్రత్యేకమైన బిల్లుగాని, రాష్ట్ర శాసనసభలో ఏదైనా ఇంటర్డ్యూస్ చేస్తున్నారా అనే విషయం అందులో చెప్పలేదు. ప్రైవేటైజేషన్ గురించి ఎన్నో విషయాలు చెప్పారు. స్పెసిఫిక్‌గా విదేశీ సహాయం పొందుతారా – ఏ విషయమూ చెప్పలేదు. ఏ విధంగా డబ్బులు రియలైజ్ చేస్తారు? టోల్ టాక్సు ద్వారా కూడా రియలైజ్ చేస్తారని స్పష్టంగా చెప్పలేదు. ఆంధ్రరాష్ట్రంలో వున్న కోటి మంది రైతు కూలీలయొక్క ఉపాది కల్పన గురించి ఒక్క మాట చెప్పలేదు. మన ప్రక్కనే వున్న మహారాష్ట్రలో ఇందుకు సంబంధించి ఒక చట్టం వుంది. మన రాష్ట్రంలో వున్న కోటి మంది రైతు కూలీలకు ఉపాధికల్పన ఏ విధంగా చేస్తారో గవర్నర్ ప్రసంగంలో ఒక్క ముక్క చెప్పలేదు.

రాష్ట్రంలో ఉన్న సింగిల్ నంబర్ లాటరీలను గురించి, ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలను గురించి, ఛిట్ ఫండ్స్‌ను గురించి ఒక్క మాట కూడా ఈ ప్రసంగంలో లేదు.

అంతే కాకుండా పంచాయతీరాజ్ ఎన్నికలను, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గత సంవత్సరం అక్టోబర్ 20వ తేదీనాడు గానీ, అంతకు ముందే గానీ ఎన్నికలు పెట్టవలసిన అవసరం వుంది. లేనట్లయితే అది రాజ్యాంగ సంక్షోభం క్రిందకు వస్తుంది. నిజం చెప్పాలంటే రాష్ట్రంలో ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలం అయినాయి. రాజ్యాంగ సవరణకు అనుగుణంగా పంచాయతీరాజ్ ఎన్నికలను జరిపించడంలో ఘోరంగా విఫలం అయిన విషయం కూడా ప్రసంగంలో మెన్షన్ చేయలేదు.

ప్రాజెక్ట్ విషయం, సిఆర్ సిపి ఎమెండ్‌మెంట్, శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్, నిజాం ఆస్తులు, ల్యాండ్ రిఫార్మ్స్, ఛైల్డ్ లేబర్ గురించి ప్రస్తావించడం జరగలేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి మాత్రం ఎన్నోమార్లు చెబుతున్నారు. లక్షలాది మంది ఛైల్డ్ లేబర్ వున్నారు పారవేసిన విస్తరాకులు నాకి బ్రతికే ఛైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్, వారి రిహాబిలిటేషన్ గురించి ఈ ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో ఏమీ ప్రస్తావించ లేదు ఈ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ట్రైబల్స్ వున్నారు. వారికి సంబంధించి, అటవిక ఉత్పత్తులకు సంబంధించి, ఆ శాఖకు సంబంధించి ఒక్క ఎస్యూరెన్సు కూడా, ఒక్క మాట కూడా అందులో మెన్షన్ చేయలేదు. గ్రేటర్ సిటీ హైదరాబాదు గురించి, లేదా మెగాసిటీ గురించి గవర్నర్ ప్రసంగంలో మెన్షన్ చేయలేదు. ఇంకా కొన్ని ప్రధాన విషయాలు వున్నాయి. రాష్ట్రాన్ని స్వావలంబనంగా తీర్చిదిద్ది, రాష్ట్ర ప్రజల అవసరములను తీర్చడానికి, ఫలానా కార్యక్రమం చేబడతామనేది గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా చెప్పలేదు. నిస్సారంగా, పేలవంగా జరిగిన ఈ ప్రసంగం విషయంలో ఇంతకుముందు మాట్లాడిన తెలుగుదేశం సభ్యులు ప్రతిపక్షాల వారు ఎమెండ్‌మెంట్స్ కూడా పెట్టలేదని అనడం జరిగింది. ఏదైనా ఎమెండ్‌మెంట్ తెస్తే ఆ అంశం పరిపూర్ణంగా జరుగుతుందనే ఆలోచన వుంటే తప్పకుండా ఎమెండ్‌మెంట్ పెడతాము.

ఎమెండ్‌మెంట్ కూడా పెట్టడానికి అవసరం లేకుండా, ఒక పొలిటికల్ స్పీచ్ మాదిరిగా గవర్నర్‌గారి ప్రసంగం వుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, గవర్నర్‌గారి అడ్రస్‌లో 1983 ఎన్నికలకు సంబంధించి ఒక విషయం చెప్పారు. విధి వైపరీత్యం అనే పదం వారు వాడడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా నియామకం చేయబడిన తరువాత వారు చేసిన ప్రసంగాలు పరస్పర విరుద్ధంగా వుండే విధంగా చేయడం జరిగింది. 1983-89 సంవత్సరాలలో వున్న ప్రభుత్వ విధానాలను సమర్థించి, ఈ ఎన్నికలలో మరలా తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఓటు వేశారు అనే విషయం వారు చెప్పారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, రాయితీలు కల్పించినప్పుడు 1989లో తెలుగుదేశం పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారం యివ్వడం జరిగింది. ఒకసారి ప్రజలు యిచ్చిన తీర్పును మరలా కించపరుస్తూ - 1989 లో ప్రజలు యిచ్చిన తీర్పును కించ పరుస్తూ - ఇందులో రెండు, మూడు పదాలను వాడడం జరిగింది. అందుకు మా పార్టీ తరఫున నా బాధను వ్యక్తపరుస్తున్నాను. ఈ ప్రసంగంలో మెన్షన్ చేసిన విషయాలను గురించి ఒకసారి ఆలోచించినట్లయితే, తెలుగుదేశం పార్టీకి మరలా అధికారం రావాలని ప్రజలు పాజిటివ్‌గా ఓటు వేయలేదనేది తెలుస్తుంది. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో చావు దెబ్బ తీయడం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చడం, ఎన్నో విధానపరమైన నిర్ణయాలను పబ్లిక్ యాజిటేషన్ తరువాత ఉపసంహరించుకోవడం జరిగింది. ఎన్నో అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారు - రాష్ట్ర ప్రజలు ఈ విధమైన తీర్పు యిచ్చారు. ఏవిధంగా అయినా కాంగ్రెస్ పార్టీని చావుదెబ్బ తీయాలి. They wanted the Congress Government to hang till it dies. దీని ఫలితంగా ఈ ప్రభంజనం, తెలుగుదేశం పార్టీకి ఈ విధమైన ఓట్లు వచ్చాయి. 1983 నుండి 1989 దాకా చాలా బాగా చేసింది. రాష్ట్రాన్ని స్వావలంబనగల రాష్ట్రంగా తీర్చిదిద్దింది కాబట్టి, మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఏ ఒక్కరికీ లేదు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం ప్రజలకు వేరొకటి కనబడలేదు. బిజెపి కానివ్వండి, ఇతర పార్టీలు కానివ్వండి...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, బిజెపి ప్రత్యామ్నాయంగా కనబడలేదనేది నేను ఒప్పుకుంటున్నాను. ఎప్పుడూ కనబడదని గౌరవసభ్యులంటున్న విషయం భవిష్యత్తులో చూద్దాము. భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కూడా చూద్దాము. ఇప్పుడు కనబడలేదనేది వాస్తవం. మేము దీన్ని ఓటమిగా భావించడం లేదు. గతంలో అరుగురం వుండేవారం, యిప్పుడు ముగ్గురం అయినాము.

(శ్రీమతి ప్రతిభా భారతి నుండి ఇంటరప్షన్స్)

ఓటమికి బాధపడవలసిన అవసరం లేదు ప్రతిభా భారతిగారూ. బాధ అంతా కాంగ్రెస్ పార్టీ గురించే.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ప్రజల ఆలోచన కేవలం కాంగ్రెస్ పార్టీని ఓడించాలనేదే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పది సంవత్సరాల శిస్తు రైతుల నుండి వసూలు చేశారు. కరెంటు సరిగా యివ్వక పోయినప్పటికీ కరెంట్ బిల్లు బలవంతంగా వసూలు చేశారు. కోఆపరేటివ్ రుణాలను వసూలు చేశారు. పట్టేదారు పాస్‌బుక్ విధానాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడితే పట్టేదారు పాసుబుక్స్ ఇవ్వడంలో విఫలమైనారు. కోపరేటివ్ రుణాలను విపరీతంగా వసూలు చేసారు ఫెర్టిలైజర్స్ విషయంలో కృత్రిమంగా కరువును సృష్టించి, మార్కెట్లులో అమోనియా కావాలంటే, అమోనియాతోబాటు ఫాస్పేట్, క్రిమిసంహారక మందులను కొనాలని, అవి కొంటేనే యిస్తామనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. రైతుకు కావలసింది అమోనియా. పంట పచ్చగా వుండడానికి అమోనియా కావాలంటే, అమోనియా యిస్తాము, కానీ క్రిమిసంహారక మందు, ఫాస్పేట్ అవసరం లేదన్నా కొనవలసిందిగా బలవంతం చేశారు. హాస్పిటల్‌లో డాక్టరుగారి దగ్గరకు పోయి దగ్గుకు మందు కావాలంటే, దగ్గు సంగతి సరే గాని, టైఫాయిడ్‌కు, మలేరియాకు కూడా యింజక్షన్ చేయించుకుంటేనే యిస్తాము అనే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించింది. అందువల్ల ప్రజలు వ్యతిరేకంగా వున్నారు. ఐదు సంవత్సరాల కాలం ఆలోచించారు. కాంగ్రెస్ పార్టీని ఏవిధంగా కూడా అధికారంలోకి రానీయకూడదనే పట్టుదలతో ఓడించడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు చాలా సందర్భములలో వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ అంటూ చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పుడు మేము పుట్టలేదు. వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ అని ఇంతకుముందే సభ్యులు చెప్పారు. ఇంత త్వరగా కాంగ్రెస్ పార్టీకి నూరేళ్లు నిండుతాయని నేను ఊహించలేదు.

(అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మొత్తం భారతదేశంలోని ఒక విచిత్రమైన ఓటమిని కాంగ్రెస్ పార్టీ చవి చూసింది. ఓటమి, గెలుపు, ఈ రెండింటిని గురించి ఆలోచించినప్పుడు భవిష్యత్తులో ఈ ఐదు సంవత్సరాల పరిపాలన ఏ విధంగా వుంటుందనేది చూడవలసిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించారంటే, కాంగ్రెస్ పార్టీకి ఒకే శిక్షను విధించారు. రాష్ట్రంలో ఇతర ప్రత్యామ్నాయం లేదు కనుక తెలుగుదేశం పార్టీకి అవకాశం యిద్దామనుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కావాలని రెండు ఓటములను చవిచూసింది. అధ్యక్షా, ఒక రాజు కాలంలో ఎవరో పొరబాటుగా ఒక నేరం చేస్తే శిక్ష యిచ్చారు. రాజుగారు శిక్షను అమలు చేయాలి. అందువలన నిందితుడిని రాజు దగ్గర ప్రవేశపెట్టారు. రాజుగారు చాలా మంచివారు, మన బాపిరాజుగారి లాగ చాలా నిష్పక్షపాతమైన వ్యక్తి. నేరస్థుడు నేరం చేసినందుకు శిక్ష ఏది విధించాలో కోరుకోమని, రాజుగారి దగ్గర రెండు రకాల శిక్షలు వున్నాయనీ అన్నారు. ఆ రెండు శిక్షలు ఏమిటంటే, ఒక శిక్ష వంద ఉల్లిపాయలు తినడం, రెండవ శిక్ష వంద

కొరడా దెబ్బలు తినడం. నిందితుడు అన్నాడు – వంద కొరడా దెబ్బలు తినడం కష్టం. వంద ఉల్లిపాయలు తింటాను – అన్నాడు. అతనికి పది ఉల్లిపాయలు తినగానే బాధ అనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో పండిన ఉల్లిపాయలు, పది తినగానే బాధ అనిపించింది. కళ్ళలో నీరు వస్తున్నది. అందువల్ల కొరడా దెబ్బలే భరిస్తాను కొట్టండని నిందితుడు అన్నాడు. మహారాజుగారు మార్షల్ లాంటి వారిని పిలిపించి పది కొరడా దెబ్బలు కొట్టండని అన్నాడు. పది కొరడా దెబ్బలు తినగానే మరలా బాధను భరించలేక 'అయ్యా కొరడా దెబ్బలు భరించలేను ఉల్లిగడ్డలే తింటాను' అన్నాడు. మరలా పది ఉల్లిగడ్డలు తిన్న తరువాత భరించలేక మరలా పది కొరడా దెబ్బలు తింటానన్నాడు. ఈ విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక శిక్షకు బదులు రెండు శిక్షలు భరించింది. ఒకటి ఓడి పోయారు. రెండు ప్రధాన ప్రతిపక్షం హోదా కూడా లేకుండా పోయిన పరిస్థితి ఈనాడు ఏర్పడింది.

(మీపార్టీ వారు ఆరు నుండి మూడుకి వచ్చారు అంటూ కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యుల నుండి కామెంట్స్)

అందుకు బాధపడవలసిన అవసరం లేదు. నేను చెప్పేది వినండి. ఇది అంత ప్రమాదకరం కాదు. కాంగ్రెస్ వారు 26 కావడమే చెప్పుకోదగ్గ విషయం. ఇక గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రత్యేకంగా చెప్పకపోయినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో మార్పులు జరిగాయి. ఛీఫ్ సెక్రెటరీ మారిపోతారు. ఐ.జి.పి. మారిపోతారు; పోలీస్ కమీషనర్ మారిపోతారు; కార్పొరేషన్స్ ఛైర్మన్ మారిపోతారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు మారాలి అనే వాస్తవం గత 20 సంవత్సరాల నుంచే వస్తోంది. తెలుగుదేశం పార్టీ వచ్చిన దగ్గర నుంచే ఇది ఎక్కువయింది. గవర్నరుగారి ప్రసంగంలో విధానాలు ఏ విధంగా మారిపోతున్నాయంటే ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, విధానాలు మారుతున్నాయి. అట్లా మారడానికి వీలు లేదు. గవర్నరుగారి ప్రసంగంలో అప్పుడు కృష్ణ పట్నం ప్రాజెక్టుకు అనుమతి ఉన్నట్లుగా ఉంది. "My Government has decided to give this contract, again he said "My Government has decided to withhold" అన్నట్లుంది. అట్లాగే డంకెల్ అండ్ మెకన్లీ. మళ్ళీ వాటి గురించి పరిశీలన చేయడం జరిగింది. చీఫ్ సెక్రెటరీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పోయే అవసరం లేదు. పోలీస్ ఆఫీసర్స్, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు మారిపోయే అవసరం లేదు. తెలుగుదేశం పార్టీ రాగానే అప్పారావు వస్తారని ఎక్స్‌పెక్ట్ చేశాము. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు రాజకీయ పార్టీలకు వంతపాడే పరిస్థితి వస్తే, రాజకీయ, పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంది. క్రొత్త పార్టీ అధికారంలోకి రాదలచుకుంటే కొందరు అధికారులను సెలెక్ట్ చేసుకున్న తరువాత రావలసిన పరిస్థితి ఉంది. పార్టీల వారీగా డివైడ్ అయినారు. కులాల వారీగా డివైడ్ అయినారు. రాష్ట్రంలో పరిపాలనా వ్యవస్థను స్ట్రెంగ్తెన్ చేసే అవసరం ఉంది. కానీ దురదృష్టవశాత్తు తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఇదే విధానాన్ని కొనసాగించడం వల్ల భవిష్యత్తులో ఈ పరిపాలన కొనసాగుతుందా, రాష్ట్రవ్యాప్తంగా పరిపాలనా వ్యవహారాలు

స్తంభించిపోయే ప్రమాదం ఉందా అనే అనుమానం కలుగుతోంది. ఛైర్మన్లను తీసి వేయాలన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్లు నైతికంగా పోతే ఫరవాలేదు. వారేమో పోవడానికి వీలు లేదంటున్నారు. టి.టి.డి ఛైర్మన్ ఉన్నారు. ఆయన భగవంతుని సాక్షిగా ప్రమాణం చేశాను, ఆయన ఏమీ అనకుండా ఎస్యూరెన్స్ ఇస్తే, దిగుతాను' అన్నారు. తెలుగుదేశం పార్టీ రాగానే ఇటువంటి పరిస్థితి వచ్చినందువల్ల నమ్మకం పోయే పరిస్థితి కలిగింది. 1989లో టి.డి.పి. ని ఏ విధంగా ఓడించారో తెలిసిందే. గవర్నరుగారి ప్రసంగంలో 1983 నుంచి 89 వరకూ తెలుగు దేశం చేపట్టిన విధానాలు సరైనవని ప్రజలు అనుకున్నారు అనే స్టేజికి పోయారు. ఒకసారి చూస్తే, దీలో పావర్టీ లైన్ క్రింద ఉన్న జనాభా సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లో 1971 నుంచీ 1977 వరకూ 40 శాతం ఉంటే, ఆల్ ఇండియా లెక్కల ప్రకారం 52 శాతం జానాభా సంఖ్య దీలో పావర్టీ క్రింద ఉంది. 1983లో ఆంధ్రప్రదేశ్‌లో 30 శాతం ఉంటే ఆల్ ఇండియాలో 40 శాతం ఉంది. 1988-89లో ఆంధ్రప్రదేశ్‌లో 27 శాతం ఉంటే ఆల్ ఇండియాలో 39 శాతం ఉంది. 1983 నుంచీ 89 వరకూ ప్రజా జీవనం బాధగా ఉంది. చాలా మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. వారి శాతం ఎక్కువయింది. కారణం రు. 2 కి కిలో బియ్యం ఇచ్చినప్పటికీ సారా విజృంభించింది. సాచెట్స్, బాటిల్స్ ప్రవేశపెట్టి ప్రజలతో తాగించి, వారి కుటుంబాలలో గల డబ్బు ఖర్చు చేయించారు కనుక పేదరికం ఎక్కువయిందని తెలుస్తోంది. 1985 నుంచీ 1989 వరకు ప్రజా జీవనం మెరుగు చేశారనే, దారిద్ర్య రేఖకు క్రింద గల వారి ఆర్థిక పరిస్థితి మెరుగు చేశారనే ఆలోచన ప్రజలకు లేదు. ఇది వాస్తవం. ఆలోచించారని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం సత్య దూరం. అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు చాలా పర్యటనలు చేశారు. మన ఆర్థిక పరిస్థితి తెలిసిందే. మన రాష్ట్రంలో తెచ్చుకున్న రుణాలకి 81 శాతం డబ్బు అసలుకి వడ్డీ కట్టడానికే చెల్లించే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో నిర్మాణాత్మక కార్యక్రమాలకి డబ్బు ఖర్చు చేసే పరిస్థితి లేదు. దివాలా పరిస్థితిలో ఉండడానికి కాంగ్రెస్ పార్టీనే కాదు కారణం, 1989 వరకూ ఉన్న ఈ ప్రభుత్వం కూడా బాధ్యులే. ఎక్కడ నుంచి ఎన్ని అప్పులు చేసినా 81 శాతం డబ్బు అసలుకి వడ్డీ కట్టడానికే పోతుంది. అంటే 19 శాతం మిగులుతుంది. 1994-95 బడ్జెటు చూస్తే, మీకు గల రుణ భారం రు.11,286.69 కోట్లు. అయితే, రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారు – వాటి విలువ రు. 3 వేల కోట్లు అన్నారు. రు. 3 వేల కోట్లకు సంబంధించిన పథకాలను వారు ప్రకటించారు. 10వ శాసన సభలోకి అడుగు పెట్టకముందే రాష్ట్రవ్యాప్తంగా వారు పర్యటించి, రు. 3 వేల కోట్లకు విధాన ప్రకటనలు చేశారు. అధికార యంత్రాంగం, ఫైనాన్స్ సెక్రెటరీలు ఏమనుకుంటున్నారో కానీ, ఈ రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకువెడతారో కానీ రు. 3 వేల కోట్ల విధాన ప్రకటనలను సి.ఎం.గారు చేశారు. గవర్నరు గారి ప్రసంగంలో భయంకరమైన ఆర్థిక పరిస్థితి అని చెబుతున్నారు. భయంకరమైన ఆర్థిక పరిస్థితి ఉండగా My Government and even my Chief Minister even before entering this Assembly – రు. 3 వేల కోట్లకు సంబంధించిన ఆలోచన చేశారు. రాష్ట్ర ఆదాయం వార్షిక ప్రణాళిక రు. 4,600 కోట్లు అయితే అందులో అందులో రు. 4,500 కోట్లు మిగిలింది జీతాలకు

పోతుంది. రు. 4,600 కోట్లలో రు. 4,500 కోట్లు పోతే ఇక మిగిలేది రు. 100 కోట్లు మాత్రమే. టి.డి.పి. అధికారంలోకి రాగానే వారి ముందున్నది రు. 100 కోట్లు మాత్రమే, కేంద్రం నిధులు, పన్నుల ద్వారా వసూలు చేసేది, చిన్న మొత్తాల పొదుపు పథకాల ద్వారా వచ్చే ఆదాయం అన్నీ కలిపితే రు. 3,600 కోట్లు మన ముందు ఉంది. రు. 3,600 కోట్లు, ఇంతకు ముందున్న రు. 100 కోట్లు కలిపితే రు. 3,700 కోట్లు ఉంటుంది. ఇంతకుముందు గవర్నరుగారి ప్రసంగంలో ప్రొహిబిషన్ వల్ల రు. 1200 కోట్ల భారం పడుతుందన్నారు. కోట్లు అంటే తొడుక్కునే కోట్లు కాదు, రూపాయలు. ఈ మొత్తం ప్రతీసారి మారుతోంది. రు. 500 కోట్లు అంటున్నారు. గవర్నరుగారి ప్రసంగంలో రు. 1200 కోట్లు అన్నారు. సైంటిఫిక్ అప్రోచ్ ఏమిటి? దీనిని రామారావుగారు కానీ, వారి మంత్రులు కానీ, ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ కానీ స్పష్టం చెయ్యలేదు. ఎవైలబుల్ డేటా తీసుకుంటే రు. 7,500 కోట్లు ఉంది. రు. 1000 కోట్లు నిషేధానికి సంబంధించి తీసివేస్తే, రు. 1200 కోట్లు రు. 2 కిలో బియ్యం పథకానికి తీసుకుంటే – రు. 3,700 కోట్లలో రు. 2,200 కోట్లు పోతే మిగిలేది కేవలం రు. 1500 కోట్లు మాత్రమే. గవర్నరుగారి ప్రసంగానికి ముందు అందుబాటులో గల మొత్తం రు. 1500 కోట్లు. రామారావుగారు రు. 3 వేల కోట్ల విలువ గల పథకాలు ప్రకటన చేశారు. ఏ విధంగా రాష్ట్రం పోతుంది? ఆ మొత్తాన్ని ఎట్లా సమకూర్చుస్తారో గవర్నరు గారి ప్రసంగంలో చెప్పలేదు.

కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని తీసుకుంటే రాష్ట్రంలో క్రొత్త కార్డులు వస్తున్నాయి. జనాభా ఇప్పుడు 6 కోట్లు కాదు ఇంకా ఎక్కువే ఉంటుంది. "మన ముందు కూడు, గుడ్డ, లేక అలమటిస్తున్నారు కనుక సహాయ కార్యక్రమాలు చెయ్యడానికి వచ్చాము, రు. 2 కిలో బియ్యం ఇస్తాము, సెలవు తీసుకుంటున్నాము" అనే పద్ధతిలో ప్రకటనలు చేశారు. సైంటిఫిక్ ఎప్రోచ్ లేదు. పదే పదే రెండు రూపాయల కిలో బియ్యం పథకం గురించి చెప్పేటప్పుడు ఎక్స్‌చెకర్ మీద ఎంతో భారం పడుతుంది, అభివృద్ధి కార్యక్రమాలు చేసే పరిస్థితి లేదు అన్నప్పుడు కేవలం తప్పించుకునే ప్రయత్నంలో, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చెయ్యాలి అనే పద్ధతిలో, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతే తప్ప గవర్నరుగారి ప్రసంగంలో సైంటిఫిక్ ఎప్రోచ్ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అర్ధాకలితో ఉంచమంటారా?.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– అర్ధాకలి అనేది కాదు. 7 కోట్ల మంది జనాభా ఉన్నారు. అర్ధాకలి కాదు సంపూర్ణంగానే అన్నం పెట్టాలి. నేను కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని వ్యతిరేకించడం లేదు. ఇవ్వమనే అన్నాము. మంత్రిగారు చెప్పాలి. 1 కోటి వైట్ కార్డ్స్ ఉన్నాయి అన్నారు. కుటుంబ నియంత్రణ అందరూ చేసుకోలేదు. 1 కోటి వైట్ కార్డ్స్ ఉంటే ఏ గ్రామంలోనైనా సరే కుటుంబానికి ఆరుగురు సభ్యులు ఉంటారు.

అరుగురు సభ్యుల కుటుంబానికి మనం లెక్క కట్టుకున్నా ఒక కోటి వైట్ కార్డులు। అంటే మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో మన అందరికీ వైట్ కార్డులున్నట్లే. నాకు కానీ, మీకు కానీ, ఎన్.టి. రామరావు గారికి కానీ, అశోక్‌గజపతి రాజు గారికి కాని మనం అందరమూ వైట్ కార్డు ఉపయోగించి కిలో రెండు రూపాయల బియ్యం తింటున్నట్లు కాదా? ఒక కోటి వైట్ కార్డులు అంటే డివైడెడ్ బై 6 అంటే రాష్ట్రం మొత్తం రెండు రూపాయల బియ్యమే తింటున్న పద్ధతిలో అధికారుల లెక్క చెబుతున్నారు. మీరు డబ్బు కేటాయిస్తున్నారు. ఇంత డబ్బు ఖర్చు అవుతుందని చెబుతున్నారు. రు. 2 కిలో బియ్యం అశోక్‌గజపతి రాజు తింటున్నారో లేదో అది వేరే విషయం కాని మన పేరిట ఖచ్చితంగా ఖర్చు అయ్యే పరిస్థితి ఉంటే ఇందులో ఉన్న లూప్‌హోల్స్ పట్టడం కానీ పందికొక్కులను బంధించడం కానీ, చంపడం కానీ కనీసం తెలుసుకునే ప్రయత్నం చేయడం కాని చేయకుండా గవర్నరుగారి ప్రసంగంలో కానీ, మన స్పీచ్‌లో కాని ఆర్థిక మంత్రిగారు కాని ఐ.ఎ.ఎస్ అధికారులు కాని స్టేట్‌మెంట్ ఇవ్వడం దీనికి ఎన్ని కోట్లు అయినా 1000, 2000, 3000 కోట్ల రూపాయలయినా మేము రు. 2 లకే బియ్యం ఇచ్చి తీరుతామన్నారు. ఇందాక సత్యనారాయణగారు అన్నట్లు అర్థాంకలితో ఉంచే పరిస్థితి లేదు. అయ్యా, మంచిదే అందరికీ కూడా రు. 2 లకు బియ్యం కావాలి. స్వావలంబన రాష్ట్రంగా తీర్చి దిద్దడం మంచిదే కాని దీని లాజిక్ ఏమిటో స్పష్టం చేయలేదు కాబట్టి స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఒక కుటుంబానికి అందులో యాన్యువల్ ఇన్‌కమ్ రు. 6,000 లోపు ఉన్నవాళ్లకు మనం కార్డులు ఇస్తున్నామన్నారు. ఈనాడు లేబర్ చట్టాలున్నాయి. చట్టప్రకారంగా మినిమమ్ వేజెస్ ఉన్నాయి. గ్రామాలలో ఎంత వేజెస్ ఇస్తున్నామో అన్నీ ఆలోచించాలి. ఒక కుటుంబానికి కేవలం నెలకు రు. 500 లు వస్తే ఈరోజు బ్రతికే పరిస్థితి లేదు. న్యాయానికి 6 వేల రూపాయలు సాలీనా ఒక సంవత్సరానికి ఇన్‌కమ్ వచ్చే కుటుంబం సర్‌వైవ్ అయ్యే పరిస్థితి లేదు. భార్యా భర్తలు పదిహేను రోజులు పని చేసినా కనీసం నెలకు రు. 900 లు వస్తాయి. ఈనాడు మొత్తం మన ఆంధ్ర రాష్ట్రంలో బిలో పావర్టీలో ఉన్న కిలో రు. 2 లు బియ్యం పొందే అర్హులు ఎంతమంది ఉన్నారంటే మీకు సెక్రటేరియట్‌లో కానీ మాకు శాసన సభ ద్వారా కాని వచ్చే సమాచారాన్ని బట్టి కాని లెక్క వేస్తే కేవలం 33 లక్షల కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. 33 లక్షల కుటుంబాల వారు మాత్రమే ఈ వైట్ కార్డులకు అర్హులు. మిగతా వారు అర్హులు కాదన్న విషయం చాలా స్పష్టంగా వస్తున్నది. ఈ సత్యాన్ని ఏ విధంగా స్వీకరిస్తాము, ఏ విధంగా ప్రజలను మెప్పిస్తాము, ఏ విధంగా వాళ్లను కన్విన్స్ చేస్తాము అన్న ఆలోచన లేకుండా కేవలం రొటీన్‌గా చెప్పడం జరుగుతోంది. 33 లక్షల కుటుంబాలకు కిలో రెండు రూపాయల బియ్యం గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినట్లు ఇస్తే అయ్యే ఖర్చు రు. 396 కోట్లు మాత్రమే అవుతుంది. రు. 396 కోట్లు అయ్యే ఖర్చుకు వెయ్యి, రెండు వేలు, మూడు వేల కోట్లు అవుతుంది, అయినా ఇస్తాము అంటున్నారు. ఇది ఏమి లెక్క? ప్రభుత్వం మీ చేతిలో ఉంది. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు డబ్బు లేకున్నా మాట్లాడే పద్ధతిని ఏమీ అర్థం కాని విషయాన్ని గవర్నరు ప్రసంగంలో చెప్పడం జరిగింది. దీనికి ఒక స్పష్టమైన ఆలోచన లేదని చెప్పడానికే నేను ఇవన్నీ ఇస్తున్నాను. ఈ 33 లక్షల కుటుంబాలకు రెండు

రూపాయల కిలో బియ్యం 25 కె.జీ లు ఇవ్వాలంటే రు. 396 కోట్లు అవుతుంది. లేకపోతే 400, 500 కోట్లు పెట్టి సీలింగు పెట్టండి. ఇందులో మీరు లోయస్ట్, పూరెస్ట్ పర్సన్ గుర్తించి ఇవ్వాలి. మీరు చెప్పిన విధంగా ఇవ్వాలంటే ఇందులో ముఖ్య మంత్రి, మంత్రులకు, ఎం.ఎల్.ఎ లకు మొత్తం అందరూ రెండు రూపాయల కిలో బియ్యం తింటున్నట్లు భావించుకుంటూ మనం దానికి సంబంధించిన కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వినుచల చేస్తే ట్రాన్స్‌పోర్టేషన్, గోదాములు వీటి వల్ల ఖర్చు అవుతుందన్న విషయం ఎప్పుడో ఒక సందర్భంలో చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మీరు ఈనాడు అధికారంలోకి వచ్చిన తరువాత కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

అధ్యక్షా, మంత్రి పదవులు ఎట్లా వచ్చాయో అది అంతర్గతమయిన విషయం. It is the prerogative of the Governor to allocate portfolios to Ministers on the recommendations made by the Chief Minister. Chief Minister discharged his constitutional obligations maintaining secrecy of his oath. It is not only NTR who is allocating portfolios, but includes few others. What is the sanctity of Government then? ఇది పొరపాటని ముద్దుకృష్ణమ నాయుడుగారు చెప్పినా క్లారిఫికేషన్ ఇచ్చినా బాగుండేది. ఇది రాలేదు. అధ్యక్షా, రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ, ప్రభుత్వాన్ని నడపడం లేదని మనవి చేస్తున్నాను.

It is only functioning as Private Limited Company, but ప్రభుత్వం మాదిరిగా ఫంక్షన్ చేయడం లేదు. ఇది కేవలం 4 స్తంభాలాట మాత్రమే అని మనవి చేస్తున్నాను. It is a game of four pillars. చాలా బాగుంటుంది ఈ ఆట. మీకు తెలుసో లేదో తెలియదు కాని ఇటీజ్ ఎ గేమ్ ఆఫ్ 4 పిల్లర్స్ - ఇందులో ముఖ్యమంత్రిగారు వారి సతీమణి, మినిస్టర్ ఫర్ ఫైనాన్స్, అదేవిధంగా వెంకటేశ్వర రావుగారు. నాలుగు స్తంభాల ఆట అని ఎందుకు చెబుతున్నానంటే తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తరువాత బ్రహ్మాండమైన వేదిక ప్రమాణ స్వీకారోత్సవానికి పెట్టారు.

(Interruptions)

Mr. Speaker:- Please do not go out of the subject.

Sri Ch. Vidyasagara Rao:- Posters have been pasted - you are answerable. ప్రజలు అధికారం ఇచ్చారు. 5 సంవత్సరాలు బ్రహ్మాండమైన పరిపాలన చేయండి. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చి దిద్దండి. స్వావలంబన రాష్ట్రంగా తీర్చి దిద్దండి. How you have been functioning, everybody knows. ప్రతి రోజు అడుగడునా యు ఆర్ ఆన్సరబుల్.

ఒక గౌరవ సభ్యుడు: నాలుగు స్థంభాలాట అని అనడం బాగోలేదు. రికార్డుల నుంచి తొలగించండి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ప్రజలు గెలిపించారు. కాబట్టి ఎవేరి డే యు ఆర్ అన్సరబుల్. అధికారం మీ దగ్గర ఉంది. మా దగ్గర లేదు. ముద్దు కృష్ణమ నాయుడు ఫోటో చూసిన సంతోషపడేవాడిని. ఇంకొకరి ఫోటో చూసినా సంతోషపడేవాడిన్. మొత్తం హైదరాబాదులో బొమ్మలున్నాయి. బ్రహ్మాండంగా పోస్టర్సున్నాయి. మై సిస్టర్ ప్రతిభా భారతి ఫోటో ఉన్నా చాలా సంతోషం అయ్యేది.

There was no photograph of her.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు):- ఆ ఫోటోలు అభిమానులు పెట్టినవి. వారు పెట్టించుకున్నవి కాదు.

Mr. Speaker:- Please complete. It is already one hour. There is already a Ruling.

Sri Ch. Vidyasagara Rao:- Sir, that Ruling is on Privilege Motion, not on Governor's Address. దానికి సందేహం లేదు. ఐ యామ్ రిఫరింగ్ టు ది ఫ్యాక్ట్స్. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మీరు ఏవిధంగా ఫంక్షన్ చేస్తున్నారు? They have to rule the State for five years. 5 సంవత్సరాలు మీకు అధికారం ఉంది. బ్రహ్మాండంగా పరిపాలించండి. అందులో అభ్యంతరం లేదు. పరిపాలించే పద్ధతిలో ప్రజల గౌరవాన్ని కాపాడండి. ప్రజలు కేవలం ఆ నలుగురికే వోట్లు వేయలేదు. ప్రత్యామ్నాయ శక్తిగా ఈనాడు రాష్ట్రంలో మీకు వోటు వేసి అధికారం ఇచ్చారు. యు హేవ్ రెడ్యూస్డ్ ఇట్ ఇన్ టు ఫోర్ పిల్లర్స్ హీ. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోలున్నాయి. ఈ నాలుగు స్థంభాలాటలో ఒక్క స్థంభానికి నమ్మకం ఉండదు. దీనిలో ఒకదానికి ఒక దానికి నమ్మకం లేని పరిస్థితిలో ఈనాడు ప్రజలకు నమ్మకం లేని పరిస్థితి మనం కల్పించాము. పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. దే హేవ్ గాన్ ఆన్ రికార్డ్. ముద్దు కృష్ణమ నాయుడుగారు కృష్ణపట్నం కాన్సిల్ అవుతుందన్నారు. హైకోర్టుకు రిట్‌పిటిషన్‌కు వెళ్లారు. అయిందా, కాలేదు. సరే వారికి అధికారం ఉంది. They have gone on record. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుంటున్నారు. మంత్రిగారు ఒక నిర్ణయం తీసుకుంటున్నారు. కృష్ణపట్నం కాన్సిల్ చేస్తుంది ప్రభుత్వం అని అన్నారు. It has appeared in papers - you can't deny. మీరు అనుకున్నారు కాని కాన్సిల్ కాలేదు.

ఎన్.టి. రామారావుగారు కాన్సిల్ చేయలేదు. దానిని ఆ విధంగానే కొనసాగించారు. డంకన్ అండ్ మెకనీల్‌కు సంబంధించింది. మెకనీల్ కంపెనీకి సంబంధించి మేము చాలా స్పష్టంగా చెప్పాము ఎవరితో చర్చించలేదు. కోట్లాది రూపాయలు రాష్ట్రానికి సంబంధించి విశాఖపట్నం లోకాని, మాదాపూర్‌లో కాని హైదరాబాదులో బిర్లా పూర్ణిమ భూమిని కాని కోట్లాది రూపాయల విలువ గల భూమిని ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన దానికి ధారా దత్తం చేసే పరిస్థితి జరిగింది. కేవలం ఒక్కరే మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో లా అండ్ ఆర్డర్ గురించి హోం మినిష్టర్‌గారి స్టేట్‌మెంట్ కానివ్వండి, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ కానివ్వండి లేదు. There is controversy. వారు అధికారంలోకి వచ్చాక జీవో తెచ్చారు. జీవో ఎవరు తెస్తారో, ఎవరు చేస్తారో అర్థం కాదు. డి.ఎ., టి.ఎ., విషయంలో జీవో వచ్చాక, ఆ ఉత్తర్వులు పొరబాటని మరలా ఎమెండ్‌మెంట్ యిచ్చారు. జీవో తేవడం ఏమిటి? తెల్లారి ఆ ఎమెండ్‌మెంట్ ఏమిటి? జీవో అన్నా తప్పు కావాలి, ఎమెండ్‌మెంట్ అన్నా తప్పు కావాలి. రెండూ కరెక్టు కావడానికి వీలులేదు. ఇది పొరబాటని మనవి చేస్తున్నాను. రాష్ట్ర శాసనసభ సమావేశపు తేదీ నిర్ణయం అయిన తరువాత చాలా ఆర్డినెన్సులు చేశారు. మరో, ఐదు పది రోజుల్లో శాసనసభ సమావేశం కానున్నప్పుడు, అంతలోపల కొంప మునిగేది ఏమీ లేదు. అయినప్పటికీ చాలాఆర్డినెన్సులు చేశారు. ఆర్డినెన్స్ కాపీలు రాష్ట్ర శాసనసభ సెక్రటరీ దగ్గర, గవర్నమెంట్ ప్రెస్ లో కూడా దొరకని పరిస్థితి శాసనసభ్యులకు ఏర్పడింది. ఛీఫ్ సెక్రటరీ దగ్గర, ప్రిన్సిపల్ సెక్రటరీ దగ్గర కూడా ఒకటి, రెండు కాపీల కంటే ఎక్కువ దొరకడం లేదు. వీటిని ఛాలెంజ్ చేస్తూ కోర్టుకు పోయే వారి దగ్గర మాత్రం కాపీ దొరుకుతుంది. ప్రజాస్వామ్యంలో శాసన సభ్యులకు సరిపడే విధంగా కాపీలు వేయించే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. ఆర్డినెన్స్ కాపీలను యిచ్చే ఆర్థిక స్తోమత, పరిపాలనా నైపుణ్యం లేని ప్రభుత్వం యిది. ఆర్డినెన్సుల మీద ఆర్డినెన్సులు వచ్చిపడుతున్నాయి. ఏ డిపార్టుమెంట్‌లో ఏ జీవో యిస్యూ అవుతుందో సంబంధిత అధికారులకు తెలియని పరిస్థితి, ప్రతి రోజూ జీవోలు వచ్చే పరిస్థితి వుంది. అధికారం వచ్చాక యిచ్చిన్న పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షంలోని సిపిఐ, సిపిఐ(యం) వారు యింతకుముందు మిత్ర లాభం గురించి, మిత్ర బేధం గురించి నైతిక సూత్రాలు చెబుతూ Friend is a friend in need అని అన్నారు. వారు చాలా విషయాలు చెప్పినందుకు సంతోషం. రాష్ట్ర శాసనసభలో ఒకసారి అధికారం వచ్చిన తరువాత అన్ని రాజకీయ పార్టీలు ఖచ్చితంగా ప్రభుత్వానికి మద్దతు యివ్వవలసిన అవసరం వుంటుంది. మిగతా ప్రతిపక్ష పార్టీల నమ్మకం, సలహాలను కూడా తీసుకొని పరిపాలన కొనసాగించవలసిన పరిస్థితి వుంది. అది చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదు. మరల గతంలో మాదిరిగా డిక్టేటర్‌షిప్‌కు ఈనాడు రాష్ట్రంలో పోయే పరిస్థితి వుంది. ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి కాదు. దీని ప్రతిబింబమే గవర్నర్‌గారి ప్రసంగం అనే విషయం మనవి చేస్తున్నాను. గవర్నర్‌గారు మరొక మాట కూడా అన్నారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పొలిటిక్స్ అనే మాట వారన్నారు. అధ్యక్షా, రాజకీయంలో నేర ప్రవృత్తిగల వ్యక్తులను తీసుకోవడం సరి అయిన పద్ధతి కాదు. ఒకవేళ నేర ప్రవృత్తిగల వ్యక్తికి పార్టీలో సభ్యత్వం యిచ్చినా, ఆ పార్టీలో ఉన్నత స్థాయికి రాకుండా చూడాలి. ఒకవేళ

ఎమ్.ఎల్.ఏ.గా ఎలెక్ట్ అయినా మంత్రిగా కాకుండా చూడాలి. అందువలన క్రిమినలై జేషన్ ఆఫ్ పొలిటిక్స్‌ను అరికట్టే అవకాశం వుంటుంది. గవర్నర్‌గారు తమ ప్రసంగంలో చాలా గట్టిగా చెప్పారు. ఎంతోమంది మీద కేసులు వున్నాయి. మంత్రులమీద కూడా కేసులు వున్నాయి. అధ్యక్షా, They all have been charged for a number of offences. It is not ordinary hurt or theft or cheating. Most of the Ministers - they are facing murder charges - 302 murder charges. Murder charges trials are going on in all courts. What is the moral stand of this Government? రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ చేస్తామనిగాని, శాంతిభద్రతల గురించి కాని, క్రిమినలైజేషన్ ఆఫ్ పొలిటిక్స్ గురించి కాని మాట్లాడే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి వుందా? How many Ministers are there? You publish a white-paper. అటువంటి మంత్రులు ఎంతమంది వున్నారు? ప్రజలు వాచ్ చేస్తున్నారు. ఏయే మంత్రులు ఏయే క్రిమినల్ కేసులలో వున్నారనేది చెప్పమనండి. ఇది ఆరోగ్యకరమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. కొండపల్లి సీతారామయ్యగారు జైల్లో వుండి, బయటి మంత్రులను గురించి చెబుతున్నారు. ఫలానా వారు మంచి వ్యక్తికాదని, నేరారోపణలున్నాయని, నేరస్థులని, జైలులో వుండి, బయట రాజ్యం చేస్తున్న మంత్రులను గురించి చేస్తున్న కామెంట్స్‌ను ఖండించడంగాని, మరేమీ చేయడంగాని లేదు. జైల్లో వున్న కొండపల్లి సీతారామయ్యకు భయపడడం ఏమిటి? ఖండించడంలేదు ఎందుకు? Mr. Indra Reddy is my friend. But Mr. Indra Reddy has not contradicted anything. He has attributed so many things. ఒక విచిత్రమైన పరిస్థితి ఈ రాష్ట్ర శాసనసభలో వుంది. కాంగ్రెసు పార్టీకి చెందిన శ్రీమతి రత్నకుమారి భర్తను కోల్పోయింది. He was brutally murdered. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. కాంగ్రెస్ పార్టీకి కానీ, తెలుగుదేశం పార్టీకి కాని చెందిన వారు జైళ్లకు పోవడం, అందుకు ఎంతవరకు బాధ్యులనేది, ఆ విషయాలు ఏవీ నేను క్రిటిసైజ్ చేయడంలేదు. భర్తను పోగొట్టుకొని, ఎం.ఎల్.ఏ.గా అసెంబ్లీలో వుంటే, రాష్ట్ర శాసనసభలో ట్రెజరీ బెంచెస్ వైపు చూస్తే, ఆమె భర్తను చంపిన అభియోగంపై అక్యూజ్డ్ అయిన వ్యక్తి He has become a Minister. Is it not a provocating thing? ప్రపంచంలోని ఏ ప్రజాస్వామిక దేశంలో అయినా యిటువంటి సాంప్రదాయం వుందా అనేది ఆలోచించవలసిందిగా సభాపతిగారికి మనవి చేస్తున్నాను. నిష్పక్షపాతంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. Both brothers - the Minister and his brother - they are accused in the murder case. They are charged with criminal offences.. అధ్యక్షా, ప్రతిరోజూ She has to see them as Ministers. Is it not a provocative thing? Who will control it? I do not have any personal grudge against Nehru or his brothers. They are my friends but fortunately or unfortunately a case has been booked against them - mentioning - that they are accused - you are accused No: 21 -

మిష్టర్ స్పీకర్:- విద్యాసాగర్ రావుగారూ, విద్యాసాగర్‌రావుగారూ,

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్ర శాసనసభలో What are we going to say to the people?

You withdraw the cases. You have already withdrawn somebody else... ప్రజలలో నమ్మకం ఏ విధంగా కలిగించగలము?

Mr. Speaker:- The cases are pending in the Court of Law. So, referring to the cases which are not finalised, is not good. As they are pending in the Court of Law it is not good on the part of the Members to discuss about them.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి తీవ్ర అభ్యంతరం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ మంత్రులమీద క్రిమినల్ కేసులు వున్నాయని అన్నారు. కాంగ్రెస్ వారే కక్ష పెట్టుకొని, పని కట్టుకొని పెట్టించిన కేసులు తప్ప వేరే కేసులు ఏవీలేవు. ఆయన "నాలుగు స్థంభాలాట" అనే పదం అన్నారు. అందులో ముఖ్యమంత్రిగారు, చంద్రబాబునాయుడు గారు, ముఖ్య మంత్రిగా, ఆర్థిక మంత్రిగా వున్న వారు కాబట్టి అంతవరకు ఎలా వేయవచ్చు; మిగతా యిద్దరూ సభ్యులుకారు. ముఖ్యమంత్రిగారి సతీమణి, డాక్టర్ వెంకటేశ్వరరావు గారు, వీరిద్దరూ సభ్యులుకారు. సభలో సభ్యులు కానివారిని ఉద్దేశించి మాట్లాడకూడదని తమరు రూలింగ్ యిచ్చి వున్నారు. ఈ విషయంలో చర్చ జరిగినప్పుడు క్లారిఫికేషన్ కూడా యిచ్చాము. మీరు రూలింగ్ యిచ్చారు; రూలింగ్ యిచ్చిన తరువాత తిరిగి అదే ప్రస్తావనను తీసుకురావడం సబబుకాదు. ఇదే సభ్యుడు, ఒకసారి అద్వానీ గారిని గురించి, వాజిపాయి గారిని గురించి మాట్లాడినప్పుడు, వారు సభ్యులు కాదు కనుక ప్రస్తావించకూడదని అబ్జెక్ట్ చేశారు. ప్రతిపక్షంలో వున్న మేము సపోర్టు చేశాము. తెలిసి కూడా, సభలోలేని వ్యక్తులను గురించి ప్రస్తావించడం దురదృష్టకరం. అందరికీ ప్రిన్సిపుల్ ఒకటిగా వుండాలి. ఇది మంచి పద్ధతి కాదని, ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Sri Ch. Vidyasagar Rao:- I am not attributing anything.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి అభ్యంతరం)

మిష్టర్ స్పీకర్:- మీరు చెప్పిన కేసులు కోర్టులో వున్నాయి. ఇంకా జడ్జిమెంట్స్ రాలేదు. మీకు ఒక వ్యూ వుండవచ్చు. ప్రభుత్వానికి మరొక వ్యూ వుండవచ్చు. As they are in the Court of Law, it is not good on the part of the Members to discuss about them in the House. Let us come to the subject.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కోర్టుల్లో కేసులు వున్నాయి. నేను మంత్రులమీద కేసులు కొట్టివేసి వారు నిష్కళంకులుగా వుండాలనే ఆశిస్తున్నాను.

మిష్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ 50 నిముషాలు తీసుకున్నారు, త్వరగా ముగించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేనింకా మొదలే పెట్టలేదు. ఇప్పుడు చట్టంలో, ఒక సామాన్య ఉద్యోగి అయినప్పటికీ If he is charged for an offence what is the immediate action? He will be suspended. బతుకలేనివాడు బడిపంతులు అవుతాడని అంటారు. ఏదైనా కేసు అతనిపై వున్నా, వెంటనే అతడిని సస్పెండ్ చేస్తారు. మంత్రులపైన కేసులు వున్నప్పుడు, కేసులు వున్న వారిని మంత్రులుగా చేయనవసరం లేదు. మన సీతాదేవిగారు వున్నారు, ఆమెను మంత్రిగా చేయవచ్చు కదా.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- సబ్జెక్టుకు రండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది సంబంధిత విషయమే అధ్యక్షా. గవర్నర్‌గారు తమ స్పీచ్‌లోనే చెప్పారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పొలిటిక్స్ గురించి చెప్పిన తరువాత, క్రిమినలైజేషన్ అంటే ఏమిటి? క్రిమినలైజేషన్ ఆఫ్ పొలిటిక్స్ గురించి మాట్లాడుతున్నారు. ఏ క్రిమినలైజేషన్? స్టేట్ గురించా లేకపోతే మొత్తం భారతదేశం గురించా?

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అన్ని చోట్లా ఉంది. ఇట్ ఈజ్ నాట్ కరెక్టు వాట్ హి సెడ్. He should not mention. You must remove those things from records.

Sri Ch. Vidyasagara Rao:- What is this Sir? You may remove from the Assembly records but not from the hearts of people of Andhra Pradesh... కోట్లాది మంది ఆంధ్ర ప్రజల హృదయాలనుండి మీరు తొలగించలేరు.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి పదే పదే అంతరాయం)

Mr. Speaker:- Please sit down. Please take your seat. I am not allowing.

శ్రీమతి వై. సీతాదేవి:- *** ***

---

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- No, I am not allowing it. It will not go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు కేసులు ఎత్తి వేస్తామంటే ఎత్తివేయండి. వద్దనడం లేదు...

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు ఒక నిమిషం... హోమ్ మినిస్టర్‌గారు మాట్లాడుతారు.

